05 . 08. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

మంగళవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 69 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper





# షూటింగ్‌లకు కొత్త వారికి కూడా అవకాశం




జన్మదిన సందర్భంగా ఏడుకొండల వారిని దర్శించుకున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మరియు కుటుంబ సభ్యులు

**ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 04:**

## తెలుగు ఫిలిం ఛాంబర్ షాకింగ్ నిర్ణయం

**హైదరాబాద్,ఆగస్ట్4( వెలుతురు):**
తెలుగు ఫిలిం ఛాంబర్ షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి షూటింగ్ లకు కొత్త వారికి కూడా అవకాశం కల్పించాలని నిర్ణయించింది. సభ్యత్వం లేనివారిని కూడా షూటింగ్ లకు తీసుకోవాలని ఫలిం ఛాంబర్ భేటీలో నిర్ణయించారు. కార్మికుల జీతాల పెంపును వ్యతిరేకిస్తున్నట్లు– సోమవారం ప్రకటన విడుదల చేసింది. వేతనాలు పెంచాలని గత కొంత కాలంగా కార్మికులు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. వేతనాల పెంపుపై ఫిలిం ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నాకు దిగారు. షూటింగ్ లను నిలిపివేసి ఆందోళన చేపట్టారు. జీతాలు పెంచే వరకు విధులకు హాజరయ్యేది లేదని తేల్చిచెప్పారు. కార్మికుల డిమాండ్లపై ఫిలిం ఛాంబర్ సభ్యులు భేటీ అయ్యారు. కార్మిక సంఘాలు కోరుతున్నట్లు– 30 శాతం జీతాల పెంపు సాధ్యం కాదని ప్రకటన విడుదల చేసింది. తెలుగు సినీ పరిశ్రమ ఇబ్బందుల్లో




ఉందని.. ఈ పరిస్థితుల్లో జీతాలు పెంచాలనడం సరికాదని ప్రకటనలో పేర్కొంది. సామరస్య పూర్వకంగా చర్చలు జరుపుతున్న సమయంలో ఆందోళనలు నిర్వహించడం సమంజసం కాదని తెలిపింది. కార్మికుల వేతనాల పెంపుతో చిన్న నిర్మాతలు ఇబ్బందులకు గురవుతారని.. వారు ఆర్థిక భారాన్ని భరించలేరని.. వేతనాల పెంపును నిర్మాతలందరూ ఏకగ్రీవంగా వ్యతిరేకించినట్లు– ప్రకటనలో పేర్కొంది. కనీస వేతన చట్టం ప్రకారం ఏ కార్మికుడినైనా నియమించుకునే హక్కు నిర్మాతలకు ఉందని తెలిపింది. హైదరాబాద్ లో లివింగ్ కాస్ట్ ఇతర నగరాలతో పోల్చితే తక్కువే ఉందని.. ఇతర సినీ పరిశ్రమలు ఇస్తున్నదాని కంటే ఇక్కడ ఎక్కువ వేతనాలు ఇస్తున్నట్లు– ఫిలిం ఛాంబర్ తెలిపింది. ఈ క్రమంలో ఫిలిం ఛాంబర్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు– ప్రకటించింది. ఇక నుంచి యూనియన్ లో సభ్యత్వం లేని కార్మికులకు సైతం అవకాశం కల్పించాలని సభ్యులు నిర్ణయించారు. సినీ పరిశ్రమలో పనిచేసేందుకు ఎంతో మంది కార్మికులు సిద్ధంగా ఉన్నప్పటికీ.. యూనియన్ లలో సభ్యత్వం కోసం లక్షల్లో డిమాండ్ చేస్తూ కొత్త వాళ్లను రానివ్వటం లేదని.. ఇది ఎంతో మంది కార్మికుల పొట్టకొట్టడమే అవుతుందని టీ–ఎఫ్ సీసీ పేర్కొంది. అందుకోసం ఇక నుంచి కొత్త వారికి కూడా అవకాశాలు కల్పించాలని నిర్ణయించుకున్నట్లు– ప్రకటనలో పేర్కొంది.

## మహిళా వ్యాపారవృద్ధికి WE-HUB దోహదం

- మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 04:**
మహిళా వ్యాపారవృద్ధికి WE-HUB దోహదపడుతుందని తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. మంత్రి కొండా సురేఖతో సోమవారం తెలంగాణ సెక్రటేరియట్‌లో WE-HUB సీఈఓ సీత పల్లచొల్ల భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో స్వయం సహాయ సంఘాల మహిళలకు శిక్షణ, మార్కెట్ సాయం, జీవనోపాధి అవకాశాలు, సహకార కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ.. స్వయం సహాయ సంఘాల మహిళల సాధికారత అనేది కేవలం ఉపాధి విషయంలోనే కాకుండా నాయకత్వం, సృజనాత్మకత, సమగ్ర అభివృద్ధికి మార్గం అని తెలిపారు. అందుకోసం ప్రభుత్వంలోని వివిధ శాఖల సమన్వయం కూడా అవసరమని చెప్పారు. మహిళా వ్యాపారవృద్ధికి WE-HUB దోహదపడుతుందని చెప్పుకొచ్చారు. ఈ భాగస్వామ్యం వలన కొత్త ఉపాధి అవకాశాలు, మార్కెట్ పోటీ సామర్థ్యం, వరంగల్ తూర్పు అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. రాబోయే మౌలిక సదుపాయాల పనులకూ మానవ వనరుల ప్రణాళికలో మెరుగుదల రావచ్చని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాల ద్వారా గ్రామీణ మహిళలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు WE-HUB కృషి చేస్తోందని మంత్రి ప్రశంసించారు. అలాగే వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఐదు SHGల కోసం WE-HUB సహకారం అందించాలని మంత్రి సురేఖ సూచించారు. ప్రధానంగా నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలకు అనుగుణమైన శిక్షణ, ఉత్పత్తుల నాణ్యత మెరుగుదల, మార్కెటింగ్, బ్రాండ్ ప్రమోషన్, డిజిటల్, ఆర్థిక విజ్ఞానం, వరంగల్ విమానాశ్రయానికి అవసరమైన సిబ్బందికి శిక్షణ వంటి కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని మంత్రి సురేఖ చెప్పారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి, మంత్రి ఓఎస్డీ సుమంత్, పి.ఎస్ సోమరాజు, ప్రత్యేక అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నా ప్రాణ సమానమైనటువంటి బిజెపి కార్యకర్తలకు, ప్రజలకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు అందరికి కూడా పేరుపేరునా ప్రత్యేకంగా ధన్యవాదాలు

- ఆదిలాబాద్ ఏమ్మెల్యే పాయల శంకర్



**తిరుపతి వెలుతురు ఆగస్టు 04:**
నా జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం రోజున నాకు శుభాకాంక్షలు తెలియజేసినటువంటి నా ప్రాణ సమానమైనటువంటి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ,ప్రజలకు శ్రేయోభిలాషులకు అధికారులకు అందరు కూడా పేరుపేరునా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు . సోమవారం తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి నాయకుల కోసం కార్యకర్తల కోసం వీడియో ద్వారా ధన్యవాదాలు తెలిపారు.. నా జన్మదిన పురస్కరించుకొని సంవత్సరాల తరబడి రక్తదానం చేస్తూ వస్తున్నటువంటి కార్యకర్తలు ఆదిలాబాద్ లో నేను లేనప్పటికీ జన్మదిన పురస్కరించుకొని ఆపదలో ఉన్నటువంటి ఆదుకునే విధంగా వందలాది మంది రక్తదానం చేసినందుకు మీ అందరికీ కూడా పేరుపేరునా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. మొక్కు చెల్లింపు కారణంగా శ్రీ వారి తిరుమల కి రావడం జరిగింది . ఎవరికి ఎక్కడ ఎటువంటి ఏ కష్టాలు రాకుండా ఆ భగవంతుని చల్లగా దీవించాలని మీ తరఫున నా తరఫున మన అందరి తరఫున వెంకటేశ్వర స్వామిని వేడుకోవడం జరిగిందన్నారు. మరోసారి నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి .. రక్తదాన శిబిరంలో పాల్గొన్న నా నాయకులు అభిమానులకు నా ప్రత్యేక ధన్యవాదాలు మీ పాయల్ శంకర్.

## కౌశిక్ రెడ్డిపై కేసుల్లో స్టే



**హైదరాబాద్,ఆగస్ట్4( వెలుతురు):**
తనపై పలు పోలీసు స్టేషన్లలో నమోదైన కేసులను కొట్టివేయాలని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని పలు పోలీసుస్టేషన్‌లలో కౌశిక్ రెడ్డిపై కేసులు నమోదయ్యాయి. కాంగ్రెస్ నేతలు ఇచ్చిన ఫిర్యాదుతో.. ఒకే ఘటనపై వేర్వేరు పోలీసు స్టేషన్‌లలో కేసులు పెట్టారని కౌశిక్ రెడ్డి న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. కేసులపై స్టే విధించి, అరెస్టు చేయకుండా ఆదేశాలివ్వాలని మధ్యంతర పిటిషన్ వేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. అన్ని పోలీసు స్టేషన్లలో నమోదైన కేసులపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

## జర్నలిజంలో నైపుణ్యాలకే ప్రాధాన్యం

- మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్,ఆగస్ట్4( వెలుతురు):**
నైపుణ్యంతో కూడిన జర్నలిజాన్ని సమాజానికి అందించాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ భవనంలో గిరిజన జర్నలిస్టులకు రెండు రోజులపాటు– శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టులు వృత్తితోపాటు– తమని తాము తీర్చిదిద్దుకుంటూ జర్నలిజంపట్ల ఆసక్తి కనబరిచేలా వార్తలు రాయాలన్నారు. అందులోభాగంగానే గిరిజన జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణా తరగతులు ఏర్పాటు– చేశామన్నారు. అదే విధంగా విడతల వారీగా ఈ జర్నలిస్టుల శిక్షణా తరగతులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. సమాచార శాఖ అదనపు సంచాలకులు డి.ఎస్. జగన్ మాట్లాడుతూ, గిరిజన జర్నలిస్టులకు మీడియా అకాడమి శిక్షణా తరగతులు నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. నేను కూడా గిరిజన బిడ్డనే కాబట్టి ఈ విధంగా మిమ్మలను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా శిక్షణలో పాల్గొంటున్న గిరిజన విలేకరులు మన గిరిజన జాతి ఔన్నత్యాన్ని చాటేలా కృషి చేయాలని కోరారు. శిక్షణా తరగతులలో ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు – మీడియా ధోరణులు, ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తల గురించి వివరించారు. దిశ ఎడిటర్ మార్కండేయ వార్తా కథనాలు – ప్రత్యేక కథనాలు ఎలా రాయాలో తెలియజేశారు. గిరిజన జర్నలిస్టులు అడవి బిడ్డలు కాబట్టి వారు ప్రత్యేక వ్యాసాలు రాయాలన్నారు. సీనియర్ జర్నలిస్ట్ గోవింద్ రెడ్డి నేర వార్తల సేకరణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చట్టాలపై అవగాహన ఉండాలని, వార్తలు సేకరించే ముందు నిజనిర్ధారణ చేసుకొని చేసుకుని వ్రాయాలని ఆయన సూచించారు, అలాగే నేర వార్తలు లలో చేయాల్సినవి చేయకూడనివి అంశాలపై క్లుప్తంగా వివరించారు. సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి సమాచార హక్కు చట్టం– 2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు, గిరిజన జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దుల్లో చైనా ఆక్రమణలు

- రాహుల్ వ్యాఖ్యలపై సుప్రీం ఘాటు హెచ్చరిక
- ఆధారాలు ఉన్నాయా అంటూ ప్రశ్నలు

**న్యూఢిల్లీ,ఆగస్ట్4( వెలుతురు):**
సుప్రీంకోర్టు సోమవారం రాహుల్ గాంధీకి గట్టి హెచ్చరికలు జారీ చేసింది. 2020 గల్వాన్ వ్యాలీలో జరిగిన ఘర్షణల గురించి ఆయన చేసిన కామెంట్స్ కారణంగా ఈ హెచ్చరిక చేసింది. రాహుల్, తన భారత్ జోడో యాత్రలో చైనా 2,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించిందని, ప్రధాని నరేంద్ర మోదీ దాన్ని సరెండర్ చేశారని పేర్కొన్నారు. ఆ మాటలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మసీహ్‌ల బెంచ్ రాహుల్‌ని సీరియస్‌గా ప్రశ్నించింది. 2,000 చదరపు కిలోమీటర్ల భూమిని చైనా తీసుకుందని మీరు ఎలా తెలుసుకున్నారని ప్రశ్నించింది? మీరు నిజమైన భారతీయులైతే అలా మాట్లాడరు కాదా అని జస్టిస్ దత్తా అడిగారు. మీరు అక్కడ ఉన్నారని, మీ దగ్గర ఏమైనా నమ్మదగిన ఆధారాలు ఉన్నాయా అని అడిగింది. రాహుల్ తరఫున సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ వాదించారు. రాహుల్ అలాంటి మాటలు చెప్పకపోతే, ఆయన ప్రతిపక్ష నాయకుడిగా ఎలా ఉంటారని సింఘ్వీ అన్నారు. దీనికి జస్టిస్ దత్తా మరి ఇలాంటివి పార్లమెంట్‌లో ఎందుకు మాట్లాడటం లేదన్నారు. అయినా, ఈ కేసును కొట్టివేయాలన్న రాహుల్ విజ్ఞప్తిపై కోర్టు నోటీసు జారీ చేసింది. ఈ కేసు కొనసాగనుందని చెప్పింది. సింఘ్వీ, ఈ కేసులో కొన్ని తప్పులు జరిగాయని చెప్పారు. పోలీసులు రాహుల్‌కి ముందస్తు విచారణ అవకాశం ఇవ్వకుండానే కేసు నమోదు చేశారని వాదించారు. గతంలో, మే నెలలో అలహాబాద్ హైకోర్టు కూడా రాహుల్ పిటిషన్‌ను తిరస్కరించింది. లక్నోలో ప్రత్యేక కోర్టు రాహుల్‌కు ఫిబ్రవరిలో సమన్స్ జారీ చేసి, ఆయనపై విచారణకు ఆదేశించింది. హైకోర్టు జడ్జి సుభాష్.. స్వేచ్ఛగా మాట్లాడే హక్కు అంటే సైన్యాన్ని అవమానించేలా మాట్లాడే హక్కు కాదని పేర్కొన్నారు. ఈ కేసు మొదట 2022 డిసెంబర్‌లో ఉదయ్ శంకర్ శ్రీవాస్తవ అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో




బయటకొచ్చింది. రాహుల్ గాంధీ సైన్యం గురించి అవమానకరమైన వ్యాఖ్యలు చేశారని ఆయన ఆరోపించారు. రాహుల్ మాత్రం ఈ ఆరోపణలు రాజకీయంగా ప్రేరేపితమని చెప్పారు. రాహుల్ ఈ విషయాన్ని పలుమార్లు పునరావృతం చేశారు. 2023 జనవరిలో జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో కూడా, చైనా మన భూమిని ఆక్రమించిందన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని ఖండించింది.

## సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం

- పోలీసులకు వరుస ఫిర్యాదులు రాక
- మరో నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు

**హైదరాబాద్,ఆగస్ట్4( వెలుతురు):**
సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ సంస్థ నిర్వాహకులు ఐవీఎఫ్ చికిత్సకు వచ్చిన వారిని సరోగసి పేరిట మోసం చేసి డబ్బులు తీసుకున్నారని ఫిర్యాదులు అందాయి. పలువురు ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో ఈ మేరకు గోపాలపురం పోలీసులు మరో 4 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. తమకు అందించిన మెడికల్ రిపోర్టులు తీసుకొచ్చి బాధితులు ఫిర్యాదు చేస్తున్నారు. నల్గొండకు చెందిన దంపతుల నుంచి ఫెర్టిలిటీ నిర్వాహకురాలు నమ్రత రూ.44 లక్షలు కాజేసింది. బాధితుల ఫిర్యాదు మేరకు నమ్రత, సదానందం, చెన్నారావు, అర్చన, సురేఖపై కేసు నమోదైంది. హైదరాబాద్‌కు చెందిన బాధితురాలి ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదైంది. సరోగసి చేస్తామని బాధితురాలికి నమ్రత హార్మోన్ ఇంజక్షన్‌లు ఇచ్చింది. కొన్ని




రోజుల తర్వాత కల్యాణి గ్యాంగ్ విశాఖకు పిలిచి స్పెర్మ్ తీసుకొని పంపింది. ఈ వ్యవహారంలో సరోగసి పేరుతో రూ.18 లక్షలు కాజేశారు. ఈ ఘటనకు సంబంధించి నమ్రత, డా.విద్యులత, కల్యాణి, శేషగిరి, శ్రీనివాసరెడ్డిపై కేసు నమోదైంది. ఎన్నారైలను కూడా నమ్రత గ్యాంగ్ మోసం చేసినట్లు– ఫిర్యాదు అందింది. బాధితుల నుంచి రూ.25 లక్షలు కాజేశారు. దీంతో నమ్రతపై పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్‌కు చెందిన బాధితుల నుంచి ఈ గ్యాంగ్ రూ.50 లక్షలు కాజేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు నమ్రత, చెన్నారావు, సురేఖపై కేసు నమోదు చేశారు.

## ములుగు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

- అటవీ అధికారులు ఆమోదించేలా కేబినెట్ నిర్ణయం
- సీతక్క పట్టుదలతో పలు పనులకు అటవీశాఖ ఆమోదం



**హైదరాబాద్,ఆగస్ట్4( వెలుతురు):**
తెలంగాణ కేబినెట్ సమావేశాల్లో మంత్రి సీతక్క సుదీర్ఘ పోరాటానికి ఫలితం దక్కింది. ములుగు అభివృద్ధికి అటవీశాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కేబినెట్ సమావేశంలో మంత్రి సీతక్క తన ప్రతిపాదనలను వినిపించారు. సీతక్క ప్రతిపాదనలను అటవీశాఖ పచ్చజెండా ఊపింది. దీంతో ములుగు జిల్లా అభివృద్ధికి సీతక్క ఆధ్వర్యంలో బీజం పడింది. జిల్లా పరిధిలోని కంతనపల్లి, కొండపర్తి, కొడిశెల, ఐలాపురం, పాకాల.. దుబ్బగూడెం వరకు రోడ్ల నిర్మాణానికి అనుమతులు లభించినట్లు– మంత్రి సీతక్క తెలిపారు. పాకాల కొత్తగూడెంలో 30 పడకల ఆస్పత్రి నిర్మాణానికి క్లియరెన్స్ వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. 30 పడకల ఆసుపత్రి నిర్మాణంతో ఎంతోమంది గిరిజన ప్రజలకు వైద్యం దొరుకుతుందని ఆమె సభకు వివరించారు. తాడ్వాయి, ఏటూరు నాగరం ప్రాంతాల్లో ఎకో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక సఫారీ వాహనాలు కూడా మంజూరు చేసినట్లు– చెప్పుకొచ్చారు. తెలంగాణ వైల్డ్ లైఫ్ బోర్డు నిర్ణయంతో మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. తనకు మద్దుతు తెలిపిన అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖకు, వైల్డ్ లైఫ్ బోర్డు సభ్యులకు మంత్రి సీతక్క కృతజ్ఞతలు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిగా తన బాధ్యతలు నిర్వర్తిస్తూనే.. నియోజకవర్గం అభివృద్ధికి పాటు– పడుతానని తెలిపారు. బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని జనాల మనసుల్లో నుంచి తుడిచిపెట్టాలేరని సీతక్క ప్రతిఘటించారు.

## సోషల్ మీడియా జర్నలిస్టులపై సిఎం అసహనం

- సిఎం వ్యాఖ్యలను తప్పపట్టిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి



**హైదరాబాద్,ఆగస్ట్4( వెలుతురు):**
సోషల్ మీడియా జర్నలిస్టుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి తప్పుపట్టారు. సోషల్ మీడియాపై సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలకు రాజగోపాల్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. సామజిక బాధ్యతతో పనిచేసే వారిని గౌరవించాలని పేర్కొన్నారు. సోషల్ మీడియా జర్నలిస్టులను అనవానించడం సబబు కాదని సూచించారు. ఇలాంటి కుటిల పన్నాగాలను తెలంగాణ సమాజం సహించదని హెచ్చరించారు. నిబద్ధతతో పనిచేసే సోషల్ మీడియా జర్నలిస్టులకు తన మద్దతు ఎప్పుడూ ఉంటు–ందని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ట్విట్టర్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు. 'ప్రజల కోసం సామాజిక బాధ్యతతో పనిచేస్తున్న సోషల్ మీడియాను పాలకులు గౌరవించాలే తప్ప.. అవమానించడం సబబు కాదు. తెలంగాణ సమాజ ఆకాంక్షల మేరకు సోషల్ మీడియా మొదటినుంచి తన శక్తి కొద్దీ పనిచేస్తూనే ఉంది. నిబద్ధతతో పనిచేసే సోషల్ మీడియా జర్నలిస్టులకు నా మద్దతు ఎప్పుడూ ఉంటుంది. సోషల్ మీడియా జర్నలిస్టులను దూరం పెట్టాలంటూ ప్రధాన మీడియా వారిని ఎగదోయడం ముమ్మాటికీ విభజించి పాలించడమే. ఇలాంటి కుటిల పన్నాగాలను తెలంగాణ సమాజం సహించదు' అని రాజగోపాల్ రెడ్డి ట్వీట్ చేశారు.

05 . 08. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

మంగళవారం | రంగారెడ్డి , నల్లగొండ


సంపుటి :07 సంచిక : 69 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper




## ఎమ్మెల్యే పాయల్ శంకర్ కు పీఎం మోడీ, సీఎం రేవంత్ శుభాకాంక్షలు

**ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 04:**
అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ జన్మదిన వేడుకలు సోమవారం అంబరాన్ని తాకాయి. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సోషల్ మీడియా ద్వారా హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంతోపాటు పలు గ్రామాల ప్రజలు, బిజెపి, కార్యకర్తలు అభిమానులు, యువత స్వచ్ఛందంగా కదిలి వచ్చి జన్మదిన వేడుకల్లో పాలుపంచుకున్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం అభిమానులతో పండగ వాతావరణం నెలకొంది. టపాసులు పేలుస్తూ స్వీట్లు తినిపిస్తూ కేకులు కట్ చేస్తూ ఎక్కడికక్కడ జన్మదిన వేడుకల్లో యువకులు పాలుపంచుకున్నారు.

### మెగా మెడికల్ క్యాంపు సక్సెస్

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే పాయల శంకర్ క్యాంప్ కార్యాలయం జన్మదిన వేడుకలతో సందడిగా మారింది. బిజెపి బీజేవైఎం కార్యకర్తలు పాయల శంకర్ అభిమానులు 720 మంది మెగా మెడికల్ క్యాంపులో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం అందించారు.

## జార్ఖండ్ మాజీ సిఎం శిబూ సోరేన్ కన్నుమూత

- ఎక్స్ వేదికగా వెల్లడించిన జార్ఖండ్ సిఎం హేమంత్
- సంతాపం ప్రకటించిన రాష్ట్రపతి ముర్ము,ప్రధాని మోడీ



**రాంచి,ఆగస్ట్4( వెలుతురు):**
ఝూర్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూసోరెన్ (81) కన్నుమూశారు. మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ దిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు, ఝూర్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్

## మధ్యాహ్న భోజన వంట కార్మికుల వేతనాలను పెంచండి

- పీఎం పోషణ్ అభియాన్ మార్గదర్శకాలను అమలు చేయండి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లేఖ

**న్యూఢిల్లీ వెలుతురు ఆగస్టు 04:**
తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వంట కార్మికుల వేతనాల పెంపు అంశాన్ని పరిశీలించాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డిని



# లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

### హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు
### 2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ
### లిల్లీ ఫార్మా కంపెనీ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

**హైదరాబాద్ ,ఆగస్ట్4( వెలుతురు):**
లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్ కు గుర్తింపు లభించిందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లో ఫార్మా కంపెనీలకు జినోమ్ వ్యాలీ ప్రత్యేకమైనది



అన్నారు. అమెరికాకు చెందిన ఫార్మా కంపెనీని, గచ్చిబౌలిలో ప్రముఖ లిల్లీ ఫార్మా కంపెనీని సిఎం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ మీడియాతో మాట్లాడుతూ..2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ ఉంటుందని తెలియజేశారు. దేశ ఆర్థిక వ్యవస్థలో 10 శాతం తెలంగాణ నుంచే అందిస్తామని, హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు, అత్యధిక వ్యాక్సిన్లు తయారవుతున్నాయని అన్నారు. పరిశ్రమలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, అభివృద్ధి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తామని చెప్పారు.

హైదరాబాద్‌ను భవిష్యత్ గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా మారుస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈరోజు చరిత్రక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. 2000లకు పైగా లైఫ్ సెన్సెస్ కంపెనీలు హైదరాబాద్ లో ఉన్నాయని చెప్పారు. 200కి పైగా

## వన్యపానుల సంరక్షణ , మౌలిక సదుపాయాల ప్రాధాన్యతలపై దృష్టి.

- రాష్ట్ర వన్యప్రాణి సంరక్షణ బోర్డు సమావేశంలో కీలక నిర్ణయాలు
- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కోండా సురేఖ



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 04:**
తెలంగాణలో వన్యప్రాణుల సంరక్షణ, మౌలిక సదుపాయాలను ప్రాధాన్యతలపై రాష్ట్ర వణ్యప్రాణి సంరక్షణ బోర్డు సమావేశం సోమవారం రోజున రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కోండా సురేఖ అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్

## రాష్ట్రపతితో ప్రధాని , అమిత్‌షాలు వేర్వేరుగా భేటీ

- కాశ్మీర్‌కు రాష్ట్రపతి హోదాపై ఊహాగానాలు



**న్యూఢిల్లీ,ఆగస్ట్4( వెలుతురు):**
జమ్మూకశ్మీర్ కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించనున్నారనే ప్రచారం ఒక్కసారిగా ఊపందుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆదివారంనాడు ఒకరి తరువాత మరొకరు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తో సమావేశమయ్యారు. రాష్ట్రపతి భవన్ ఈ విషయాన్ని సోషల్ మీడియాలో ధ్రువీకరించింది. అయితే ఈ సమావేశాల వెనుక కారణం ఏమిటనేది మాత్రం స్పష్టం చేయలేదు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం



- ఇందిరాపార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష
- కోర్టు అనుమతి నిరాకరణతో విరమణ

**హైదరాబాద్,ఆగస్ట్4( వెలుతురు):**
ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా చేపట్టిన 72 గంటల నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. ఈ నిరాహార దీక్షకు కోర్టు అనుమతి నిరాకరించిందని చెప్పారు. దీంతో తాను చేపట్టిన ఈ దీక్షను విరమిస్తున్నట్లు- తెలిపారు. కోర్టులను

## తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

- హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన
- నాలాలు పొంగి పొర్లడంతో ట్రాఫిక్ జామ్
- అవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరిక

**హైదరాబాద్ ,ఆగస్ట్4( వెలుతురు):**
కొన్నిరోజులుగా వర్షాలు లేక పంటలు ఎండుతున్న రైతులకు వాతావరణం చల్లటి



జల్లులకబురు చెప్పింది. సోమవారం తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్‌లో కుండపోత వాన కురవటంతో రాష్ట్రం అంతటా విస్తరించే అవకాశం ఉందని ముందుగా వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అనుకున్నట్లుగానే వర్షాలు

## మెడిగడ్డ పాపం కేసీఆర్, హరీష్ రావులదే

- ఎస్.కే. జోషి,స్మితా సబర్వాల్ నిర్లక్ష్యంతోటే
- పూర్తిగా తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించారు
- క్యాబినెట్ ఆమోదం లేకుండానే పరిపాలనా అనుమతులు
- రాష్ట్ర ప్రభుత్వం పై వడ్డీల భారం మోపారు
- రాష్ట్రాన్ని అప్పుల అభిలోకి నెట్టారు
- నిబంధనల ఉల్లంఘన నిజమే
- నిపుణుల సూచనలను తుంగలో తొక్కారు
- హెచ్చరికలను ఖాతరు చెయ్యలేదు
- సాంకేతిక లోపం స్పష్టమైంది
- పరిపాలనా వైఫల్యం ప్రణాళికా లోపాలు బట్టబయలు
- జస్టిస్ పినాకి చంద్రబోస్ నివేదికలో వెల్లడి
- రాజకీయ దురుద్దేశాలు మాకు లేవు
- దర్యాప్తు పారదర్శకంగా జరిగింది
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి




**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 04:**
మెడిగడ్డ బ్యారేజ్ కూలిన పాపం ముమ్మాటికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు లదే నని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తేల్చిచెప్పారు. బి.ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో కూలిపోయిన మెడిగడ్డ ఉదంతం పై అధికారంలోకి వస్తే న్యాయవిచారణ జరిపిస్తామని ఎన్నికల ప్రచారంలో తమ పార్టీ అధినేత రాహుల్ గాంధీ,మాటి పిసిసి అధ్యక్షుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సమగ్ర న్యాయవిచారణ జరిపించాయమన్నారు. అందుకు అనుగుణంగా అధికారంలోకి వచ్చిందే తడవుగా జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిషన్ ను నియమించినట్లు ఆయన గుర్తుచేశారు. నిబంధనలను ఉల్లంఘించి నిపుణుల సూచనలను ఖాతరు చేయకుండా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలతో రాష్ట్ర ప్రభుత్వం అప్పుల ఉబిలో కూరుకు పోయిందని ఆయన వివరించారు. జస్టీస్ పినాకి చంద్రఘోష్ ఇచ్చిన 660 పేజీల నివేదిక పై

# కాళేశ్వరం కాంగ్రెస్ కమిషన్



- కొందరిని అరెస్ట్ చేసిన భయపడేది లేదు
- కాంగ్రెస్ దుష్ప్రాచార్ని ఎండగట్టాలి
- పార్టీ శ్రేణులకు కెసిఆర్ పిలుపు

**గజ్వేల్,ఆగస్ట్4( వెలుతురు):**
కొంత మంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. భయపడ వద్దని వారికి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదన్నవాడు అజ్ఞాని అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన

## మద్యం ఆదాయమే కాదు... ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యం

- గత ప్రభుత్వంలో నాణ్యతలేని మద్యంతో ప్రజల ప్రాణాలు హరించారు.
- మద్యం పాలసీపై అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష



## కేవలం బిసిలకే 42శాతం రిజర్వేషన్లు

- 10శాతం ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం
- తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు

**హైదరాబాద్,ఆగస్ట్4( వెలుతురు):**
కేవలం బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే భాజపా పూర్తి మద్దతిస్తుందని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ఇందులో ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించబోమని అన్నారు. సోమవారం మీడియాతో ఆయన



# సంపాదకీయం..

# చట్టాలు కాలరాచి.. నీతివాక్యాలు మాట్లాడడమా..?

బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ మారడంపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పెద్దగా సంచలనం కలిగించ లేదు. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీం ధర్మాసనం తీర్పు ఇచ్చినా పెద్దగా చర్చ సాగలేదు. ఎమ్మెల్యేలపై అనర్హతవేటు పడుతుందని బిఆర్ఎస్ ఆశపడింది. కానీ అలా జరగలేదు. అయితే ఈ విషయంలో ఎవరికి వారు తీర్పుపై తమకు అనుకూలంగా భాష్యాలు చెప్పుకున్నారు. నిజానికి చట్టాలను ఉల్లంఘిస్తున్న వారు చట్టాలను అమలు చేయాలని కోరడమే పెద్ద తప్పు. ఎన్నో చట్టాలను చట్టుబండలు చేసిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యేల విషయంలో మాత్రమే వారిని అనర్హులను చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చింది. ఎందుకంటే వారు అధికారంలో ఉండగా గంపగుత్తగా టిడిపి, సిపిఐ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్న విషయం ప్రజలు మరచిపోలేదు. వారిని ఎలా చేర్చుకున్నా తప్పే. ఎందుకంటే రాజకీయంగా నిజాయితీగా లేరని ఈ విషయం స్పష్టం చేసింది. దీనికి వక్రభాష్యాలు చెప్పడం బిఆర్ఎస్ నేతలు మానుకోవాలి. గొర్రెల స్కామ్‌లో వేయికోట్లు, కాళేశ్వరంలో లక్షకోట్లు, రైతుబంధులో వేలకోట్లు, ఈ ఫార్ములా రేసులో కొన్నికోట్లు ఇలా దోచుకుని చట్టాలను చట్టుబండలు చేసి, ప్రజాధనాన్ని దోచుకున్న వారికి ఫలాన చట్టం అమలు చేయాలని కోరడం లేదా డిమాండ్ చేయడం సరికాదు. అలాంటి అర్హత వారికి ఎప్పటికీ లేదు. అందుకే సుప్రీం తీర్పు వచ్చినా ప్రజల్లో ఎక్కడా పెద్దగా స్పందన కానరావడం లేదు. ఇక సుప్రీం తీర్పు అమలు చేయాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం గురించి ఓ విషయం చెప్పుకోవాలి. హైదరాబాద్‌లో ఉమ్మడి ఎపిలో వైఎస్ సిఎంగా ఉన్న సమయంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చారు. దీనిపై కోర్టులో నలిగి చివరకు సుప్రీం కోర్టు జర్నలిస్టులకు స్థలం అప్పగించాలని ఆదేశించింది. సుప్రీం చీఫ్ జస్టిస్ ఇచ్చిన ఆదేశాన్ని కూడా ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఆనాడు సుప్రీం తీర్పును పట్టించుకోని, అమలు చేయని పాలకులు బిఆర్ఎస్ నేతలు. తీర్పులను పట్టించుకోని వీరు పాలనకు అనర్హులు.



చట్టాలను ఉల్లంఘించడం, వాటిని అమలు చేయకపోవడం, పూర్తిగా అవినీతిలో కూరుకు పోవడం,కుటంబ సభ్యులకే పదవులు కట్టబెట్టుకోవడం వంటి అనేక అరచకాలకు పాల్పడ్డవారు పాలకులుగా అనర్హులు. అలాంటి వారు సుప్రీం తీర్పు అమలుచేయాలని కోరడంలో అర్హత లేదు. ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా ఉందని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. ఈ పరిస్థితుల్లో ఉప ఎన్నికలు వస్తే గెలుపు తమదే అన్న ధీమాతో బిఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించి ఉంటుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సహజంగానే ఉప ఎన్నికలు వస్తే ఇబ్బంది ఉంటుంది. అందుకే ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేసుకుంటున్నారు. నిజానికి పార్టీ ఫిరాయిస్తే అనర్హత వేటు పడుతుందన్న భయం లేకపోతే ఎమ్మెల్యేలు గెలిచిన పార్టీలో కాకుండా అధికారంలో ఉన్న పార్టీలో ఉంటారు.బిఆర్ఎస్ నుంచి ఏడాది క్రితమే మరో పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టేవారు. ఇప్పటకే ఓ 20 మంది గోడదూకేవారు.ఈ నేపథ్యంలో ఎన్నికైన సభ్యులు చేజారి పోకుండా కాపాడు కోవడంతో పాటు, పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉందని పార్టీ శ్రేణుల్లో నమ్మకం కల్పించేం దుకు బీఆర్ఎస్ నానా తంటాలు పడుతోంది. అందుకే ఉప ఎన్నికలు రావాలని కోరుకుంటోంది. ఈ కారణంగానే మూడు నెలల తర్వాత ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఆ పార్టీ ప్రచారం చేసుకుంటోంది. నిజానికి ఒకప్పుడు చట్ట సభల స్పీకర్లు పార్టీలకు అతీతంగా, న్యాయబద్ధంగా నడుచుకొనేవారు. వారి నిర్ణయాలు పార్టీలకు అతీతంగా చట్టబద్దంగా ఉండేవి. కాలక్రమంలో స్పీకర్లు చట్టసభల్లో తాము ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీల ప్రయోజనాలకు అనుగుణంగా స్పీకర్లు నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెట్టారు. గత బిఆర్ఎప్ ప్రభుత్వ హయాంలో నాటి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఇలాగే వ్యవహరించారు. పార్టీ ఆదేశాల మేరకు నడుచుకున్నారు. ఆనాడు లేని నిబంధనల గురించి ఇవాల బిఆర్ఎస్ వాదిస్తోంది. నిజానికి సభలో అసలు చర్చకే ప్రాధాన్యం లేకుండా పోయింది. కేవలం ఇప్పుడే మళ్లీ అసెంబ్లీలో చర్చలు సాగుతున్నాయి. స్పీకర్లు సరైన నిర్ణయం తీసుకోక పోవడం వల్లనే స్పీకర్ల అధికారాల్లో జోక్యం చేసుకొవాలని సుప్రీం గడప తొక్కుతున్నారు. సర్వోన్నత న్యాయస్థానానికి సైతం పరిమితులు ఉన్నందున వివాదాలు సత్వరం పరిస్కారం కావడం లేదు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు అనర్హత వేటు వేస్తుందని బీఆర్ఎస్ ఆశించింది. అప్పటికే పార్టీ ఫిరాయించిన వారిపై సుప్రీంకోర్టు చర్యలు తీసుకుంటుందని బలంగా చెప్పడం ద్వారా మరికొందరు పార్టీ ఫిరాయించకుండా బీఆర్ఎస్ అడ్డుకోగలిగింది. అయితే సుప్రీంకోర్టు తీర్పు ఆ పార్టీకి ఆశాభంగం కలిగించింది. ఫిరాయింపుల విషయంలో నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్‌కు మూడు నెలల గడువు విధించింది. ఈ గడువుకు లోబడి స్పీకర్ నిర్ణయం తీసుకోని పక్షంలో పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుంది. ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండాలన్నా, చట్టసభలు-న్యాయ వ్యవస్థ మధ్య ఘర్షణ తలెత్తరాదన్నా నిర్ణయాలు తీసుకోవడంలో స్పీకర్‌కు పార్లమెంటు గడువు విధించాలని సుప్రీంకోర్టు తన తాజా తీర్పులో పేర్కొంది. స్పీకర్ వద్ద వివాదాలు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండడం సరికాదు. ఫిరాయింపుల నిరోధక చట్టం అపహాస్యం కాకుండా సత్వర చర్యలు తీసుకోవాలి. పాలకులుగా ఏ పార్టీ వారు ఉన్నా చట్టాలు సక్రమంగా అమలు కావాలి. అధికార పార్టీ ప్రయోజనాలు కాపాడటానికి స్పీకర్లు ప్రాధాన్యం ఇస్తున్నందున సమస్యలు వస్తున్నాయి. సకాలంలో నిర్ణయాలు వెలువడటం లేదు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన కొంత మంది ఎమ్మెల్యేలను నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. ఇలా చేయడం అనైతికం, అక్రమం అని టీఆర్ఎస్ అధినేతగా ఉన్న కేసీఆర్ ఆక్రోశించారు. ఒక పార్టీ తరపున గెలిచిన వారిని మరో పార్టీలో ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక,ముఖ్యమంత్రి అయిన కెసిఆర్ కూడా కాంగ్రెస్-తెలుగుదేశం -కమ్యూనిస్టు పార్టీలకు చెందిన సభ్యులను తమ పార్టీలో కలుపుకొన్నారు. అప్పట్లో శాసనసభలో కేసీఆర్‌కు బొటాబొటి మెజారిటీ మాత్రమే ఉన్నందున భయంతో వీరిని చేర్చుకున్నారు. అయినా ఆనాడు తప్పని వాదించిన కెసిఆర్ తరవాత అదే పద్దతిలో వెళ్లడం ముమ్మాటికీ తప్పుగానే భావించాలి. రెండోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా సభలో సొంతంగా కావల్సినంత మెజారిటీ ఉన్నా కాంగ్రెస్, తెలుగుదేశం సభ్యులను చేర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా లభించకుండా చేశారు. నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చిన కేసీఆర్ చర్యను అంతా ఆక్షేపించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమైంది. అప్పట్లో తన చర్యను సమర్థించుకున్న బిఆర్ఎస్‌కు ఇవాళ కాంగ్రెస్ చర్యలు వ్యతిరేకించడం సరికాదు. అందువల్ల స్పీకర్లు చట్టబద్దంగా వ్యవహరించాలి. పాలకులు చట్టబద్దంగా నడుచుకోవాలి. అప్పుడే ప్రజాస్వామ్యం బలపడు తుంది.

## ప్రాంతీయ అస్తిత్వ రాజకీయాలకు, ఫెడరల్ స్ఫూర్తికి లోటు

**- తెలంగాణ ఏర్పాటులో ఆయన తోడ్పాటు మరువలేనిది**

**- శిబూసోరేన్ మృతికి కెసిఆర్ సంతాపం**



**హైదరాబాద్,ఆగస్ట్4( వెలుతురు):**
జార్ఖండ్ ముక్తి మోర్చా అధినేత, జార్ఖండ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ మృతి పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం వ్యక్తంచేశారు. ఆయన మరణం జార్ఖండ్, తెలంగాణ వంటి దేశ ప్రాంతీయ అస్తిత్వ రాజకీయాలకు, జాతీయ ఫెడరల్ స్ఫూర్తికి, ఆదివాసీ సమాజానికి తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా శిబూ సోరెన్‌తో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి వారందించిన సహకారాన్ని స్మరించుకున్నారు. దేశ ఫెడరల్ స్ఫూర్తిని ప్రతిఫలించే దిశగా, శిబూ సోరెన్ చేపట్టిన జార్ఖండ్ స్వరాష్ట్ర ఏర్పాటు ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి స్ఫూర్తి నింపిందన్నారు. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి స్థాపన సమయంలో శిబూ సోరెన్‌ని హైదరాబాద్‌లో జరిగిన తొలి సభకు మొదటి అతిథిగా ఆహ్వానించుకున్నామని గుర్తు చేశారు. నాటి తెలంగాణ ఉద్యమానికి ఆయన తెలిపిన సంపూర్ణ సంఘీభావం మర్చిపోలేనిదని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించిన శిబూ సోరెన్, తాను ప్రారంభించిన తెలంగాణ మలిదశ ఉద్యమానికి అండగా నిలిచారని కేసీఆర్ తన కృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేశారు. 2014లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- సమయంలో కూడా శిబూ సోరెన్ మద్దతుగా నిలిచారని, జార్ఖండ్, తెలంగాణ ప్రజల ఉద్యమ విజయాలు దేశ ఫెడరల్ స్ఫూర్తికి, ప్రాంతీయ, సామాజిక న్యాయానికి దిక్సూచిగా నిలిచాయని కేసీఆర్ తెలిపారు. శిబూ సోరెన్ నేతృత్వంలోని జేఎంఎం పార్టీ తెలంగాణ ఉద్యమ సమయంలో కేంద్రంలో ఉన్న యూపీఏ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండడంతో రాష్ట్ర ఏర్పాటు- కోసం ఒత్తిడి తేవడంలో కీలక పాత్ర పోషించిందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- అనంతర కాలంలో 2022లో జార్ఖండ్‌లో శిబూ సోరెన్‌ని కలిసి వారి ఆశీస్సులు తీసుకున్న విషయాన్ని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తండ్రిని కోల్పోయి దుఃఖ సంద్రంలో మునిగిన వారి కుమారుడు జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌కు, వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కన్నెపల్లి లక్ష్మీ పంప్ హౌజ్ ను సందర్శించిన బీఆర్ఎస్ బృందం

**జయశంకర్ భూపాలపల్లి, ఆగస్ట్4( వెలుతురు):**
కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కన్నెపల్లి లక్ష్మీ పంప్ హౌజ్ ఆవరణలోకి బీఆర్ఎస్ బృందం చేరుకుంది. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు పంపుహౌస్ సందర్శించారు. కన్నెపల్లి లక్ష్మీ పంపుహౌస్ మోటార్లను వెంటనే ఆన్ చేయాలని,సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. కన్నెపల్లి పంప్ హౌస్ గేటు వద్ద పోలీసులకు డిఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. అక్కడ ఉద్రిక్తత నెలకొంది. పంపుహౌస్ అప్రోచ్ చానల్ వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి గోదావరి ప్రవాహాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,ఎమ్మెల్సీ ఎల్ రమణ,మాజి ఎంపి బోయినపల్లి వినోద్, మాజీ ఎమ్మెల్యేలు దివాకర్ రావు,విద్యాసాగర్ రావు,కోరుకంటి చందర్,రసమయి బాలకిషన్,రవిశంకర్,దాసరి మనోహర్ రెడ్డి తదితరులు పరిశీలించారు.

## గిరిజన హక్కుల కోసం పోరాడిననేత

**- జార్ఖండం ఉద్యమంతో స్వరాష్ట్రం సాధించుకున్ననేత**

**- ప్రజల్లో చిరస్థాయిగా నిలిచి పోయిన గిరిజన నాయకుడు**

**రాంచి, ఆగస్ట్4( వెలుతురు):**
శిబూ సోరెన్ ఆదివాసీ నాయకుడిగా, జార్ఖండ్ ముక్తి మోర్చా (ఓ::) స్థాపకుడిగా చేసిన కృషి రాష్ట్ర రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది. సామాన్యుల హక్కులు, ఆదివాసీ సమాజ ఉద్ధరణ కోసం అలుపెరగని పోరాటం చేశారు. రాజకీయ నాయకుడిగానే కాక, సామాజిక సంస్కర్తగా ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తుంది.శిబూ సోరెన్ 1944 జనవరి 11న జన్మించారు. జార్ఖండ్ రాష్ట్ర ఏర్పాటు- కోసం నడిపిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. మూడుసార్లు జార్ఖండ్ ముఖ్యమంత్రిగా (2005లో 10 రోజులు, 2008-2009, 2009-2010) పనిచేశారు. ఆయన దుమ్కా లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఏకంగా ఎనిమిది సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. 2004, 2004-2005, 2006లో కేంద్ర బొగ్గు శాఖ మంత్రిగా పనిచేశారు. జెఎంఎ పార్టీ వ్యవస్థాపక సభ్యులలో ఒకరైన శిబు సోరెన్ జనవరి 11, 1944లో జన్మించారు. నెమ్రా గ్రామంలో ఉమ్మడి బీహార్‌లో భాగమైన..ప్రస్తుతం జార్ఖండ్‌లో న్మించారు. ఆయన తండ్రి షోబరన్ సోరెన్. శిబు సోరెన్‌కు 15 ఏళ్ల వయసున్నప్పుడు వడ్డీవ్యాపారులు చేసిన దాడిలో తన తండ్రి షోబరన్ మృతి చెందాడు. ఈ ఘటన శిబు సోరెన్‌పై తీవ్ర ప్రభావం పడింది. హజారిబాగ్‌లోని గోలా హైస్కూల్‌లో శిబు సోరెన్ మెట్రిక్యులేషన్ పూర్తిచేశారు. రూపి సోరెన్‌ను జనవరి 1, 1962లో వివాహమాడారు. వీరికి నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె. పెద్ద కుమారుడు దుర్గా సోరెన్ 2009లో మృతి చెందారు. కుమార్తె అంజని జెఎంఎం ఓడిశా యూనిట్‌కు నాయకత్వం వహిస్తుంది. ఆయన చిన్న కుమారుడు బసంత్ సోరెన్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇక మరో కుమారుడు హేమంత్ సోరెన్ జార్ఖండ్ రాష్ట్రానికి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్నారు. శిబు సోరెన్ మృతితో గిరిజనుల గొంతు వినిపించే జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు దారితీసిన ఓ రాజకీయ శకం ముగిసింది. శిబు 'డిషోమ్ గురు' (దేశ నాయకుడు) గా విస్తృతంగా ప్రసిద్ధి చెందారు. గిరిజనుల హక్కుల కోసం నిరంతరాయంగా పోరాడిన నేతగా ఆయన గుర్తింపు పొందారు. అలాగే ప్రాంతీయ, జాతీయ రాజకీయాల్లో కూడా కీలక పాత్ర పోషించారు. 1973లో ట్రేడ్ యూనియన్ నాయకుడు ఎ కె రారు, బిహారీ మహతోలతో కలిసి శిబుసోరెన్ జార్ఖండ్ ముక్తి మోర్చా జెంఎంఎంను స్థాపించారు. ఆయన నాయకత్వంలో గిరిజన రాష్ట్రం జార్ఖండ్ కోసం జెఎంఎం పార్టీ ప్రధాన శక్తిగా ఎదిగింది. ప్రత్యేక రాష్ట్రం కోసం చోటానాగ్‌పూర్, సంతల్ పరగణ ప్రాంతాలలో ఈ పార్టీ బలమైన మద్దతును కూడగట్టుకుంది. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి..వారి కలను సాకారం చేసుకున్నారు. వీరి ఆధ్వర్యంలో దశాబ్దాల తరబడి సాగించిన ఆందోళనల తర్వాత నవంబర్ 15, 2000 సంవత్సరంలో జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. శిబు రాజకీయ జీవితం 1980లోనే మొదలైంది.



1980లో ఏడవ లోక్‌సభ ఎన్నికల్లో దుమ్కా స్థానం నుంచి ఆయన పోటీ- చేసి గెలిచారు. ఈ స్థానం నుంచే ఆయన పలుమార్లు గెలిచారు. ఆయన 2020లో రాజ్యసభకు ఎంపీగా కూడా పనిచేశారు. అక్టోబర్ 2024లో గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖకు సంబంధించిన కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. శిబుసోరెన్ మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే ఎప్పుడూ పూర్తికాలం ఆ బాధ్యతల్లో లేరు. కేవలం కొన్నిరోజులు లేక..కొన్ని నెలలే ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యల్లో ఉన్నారు. మార్చి 2-11 2005, ఆగస్టు 27 (2008) - జనవరి 12 (2009) వరకు, డిసెంబర్ 30 (2009) - మే 31 (2010) వరకు ఆయన సిఎంగా ఉన్నారు. యుపిఎ-1 హయాంలో 2004-2006 మధ్య మూడుసార్లు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖామంత్రిగా పనిచేశారు. ఆయన కేంద్ర మంత్రితవర్గంలో ఉన్న సమయంలో.. చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారు. 1975 చిరుదిహ్ ఊచకోత కేసుకు సంబంధించి సోరెన్‌పై 2004లో అరెస్టు వారెంట్ జారీ చేయబడింది. దీంతో అతను కొంతకాలం అజ్ఞాతంలోకి వెళ్లారు. అయితే ఆయన అరెస్టు అయిన తర్వాత కొంతకాలం కస్టడీలో ఉన్నారు. ఆ తర్వాత బెయిల్ పొందిన తర్వాత తిగిరి మంత్రివర్గంలోకి తీసుకున్నారు. మార్చి 2008లో ఆయన ఈ కేసులో నిర్దోషిగా విడుదలయ్యారు. 994లో తన మాజీ కార్యదర్శి శశినాథ్ ఝా కిడ్నాప్ మరియు హత్య కేసులో సోరెన్ నవంబర్ 2006లో దోషిగా నిర్ధారించబడ్డారు. 1993లో పి.వి నరసింహారావు ప్రభుత్వంపై జరిగిన అవిశ్వాస తీర్మానం సందర్భంగా రాజకీయ పలుకుబడి కలిగిన ఝా నోరు మూయించేందుకు అతనిని శిబు సోరెన్ హత్య చేశారని సిబిఐ ఆరోపించింది. అయితే సోరెన్ ఈ కేసులో నిర్దోషిగా విడుదలయ్యాడు. ఏప్రిల్ 2018లో సుప్రీంకోర్టు శిబుసోరెన్‌ను నిర్దోషిగా తేల్చింది. జూన్ 2007లో సోరెన్‌ను జైలుకు తీసుకెళుతున్నప్పుడు దేవఘర్ సమీపంలో ఆయన కాన్వాయ్‌పై పేలుడు పదార్థాలు విసిరి హత్యాయత్నం జరిగింది. అయితే ఈ దాడిలో ఆయన తప్పించుకున్నారు. ఆయన రాజకీయ జీవితంలో అస్థిరతలు ఉన్నప్పటకీ జార్ఖండ్‌లో ఆయన ప్రభావం చెక్కుచెదరకుండా ఉంది. ఆయన ఏప్రిల్ 2025వరకు 38 సంవత్సరాలు జెఎంఎం అధ్యక్షుడిగా నాయకత్వం వహించారు. ఆయన కుమారుడు హేమంత్‌సోరెన్ మాజీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఉన్న ఆయన ఏప్రిల్‌లో అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. శిబుసోరెన్ దశాబ్దాల రాజకీయ జీవితం.. జార్ఖండ్ రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలుపుతుంది. గిరిజనుల గుర్తింపు, గౌరవం, స్వయంపాలన కోసం చేసిన ఆయన పోరాటం.. ముందు తరాలకు శాశ్వత వారసత్వంగా నిలిచిపోతుంది.

## గిరిజన హక్కుల కోసం పోరాడిన యోధుడు

**- శిబూసోరేన్ మృతికి కెటిఆర్ సంతాపం**

**హైదరాబాద్, ఆగస్ట్4( వెలుతురు):**
జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం తనకు తీవ్ర బాధను కలిగించింద న్నారు. శిబు సోరెన్ మరణం కేవలం వ్యక్తిగతంగానే కాకుండా.. న్యాయం, గుర్తింపు, అచంచలమైన నిబద్ధత కలిగిన శకానికి ముగింపు. గిరిజన హక్కులు, ప్రాంతీయ స్వయం నిర్ణయాధికారానికి పోరాడిన యోధుడు సోరెన్ అని చెప్పారు. తెలంగాణ ఉద్యమ గందరగోళ పరిస్థితుల్లో సోరెన్ తమకు అండగా నిలిచారని చెప్పారు. కీలకమైన దశలో తమ ఆందోళనలకు సంఘీభావం తెలపడం మాకు అదనపు బలాన్ని ఇచ్చిందన్నారు. సోరెన్ దార్శనికత, విలువలు ఎప్పటికీ నిలిచి ఉంటాయని, ఆయన కుటుంబ సభ్యులకు



ఎక్స్ వేదికగా ప్రగాఢ సంతాపం తెలియజేశారు. 'భారత రాజకీయాల్లో ఒక మహోన్నత వ్యక్తి, గిరిజన హక్కులు, ప్రాంతీయ స్వయం నిర్ణయాధికారం కోసం అవిశ్రాంత పోరాట యోధుడు, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ మరణం నాకు తీవ్ర బాధను కలిగించింది. ఆయన మరణం కేవలం వ్యక్తిగత నష్టం కాదు. ఇది న్యాయం, గుర్తింపు, గౌరవం పట్ల అచంచలమైన నిబద్ధతతో ఏర్పడిన ఒక శకానికి ముగింపును సూచిస్తుంది. తెలంగాణ ఉద్యమ గందోరగోళ పరిస్థితుల్లో అరుదైన దృఢ నిశ్చయంతో మాకు తోడుగా నిలిచారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌తో ఆయన సంఘీభావం, తెలంగాణ ఆందోళనకు నైతిక ప్రోత్సాహం కీలకమైన సమయంలో మాకు బలాన్ని ఇచ్చాయి. జార్ఖండ్ కోసం ఇదే మార్గంలో నడిచినందున ఆయన తెలంగాణ ఆత్మను అర్థం చేసుకున్నారు. తెలంగాణ ప్రజలు, బీఆర్ఎస్ కుటుంబం తరపున హేమంత్ సోరెన్, వారి కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నాను. శిబు దార్శనికత, విలువలు మన సమిష్టి మనస్సాక్షిలో ఎప్పటికీ నిలిచి ఉంటాయి' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

(మొదటి పేజీ తరువాయి..)

## జార్ఖండ్ మాజీ సిఎం శిబూ సోరేన్ కన్నుమూత

సోరెన్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. మన ప్రియనేత దిషోమ్ గురూజీ మనల్ని విడిచివెళ్లిపోయారు. నాకు సర్వం కోల్పోయినట్టుగా ఉంది' అని ఉద్వేగపూరితంగా రాసుకొచ్చారు. ప్రస్తుతం బిహార్‌లో భాగమైన రామ్‌గఢ్ జిల్లాలో శిబూసోరెన్ జన్మించారు. ఆయన సతీమణి పేరు రూపీ సోరెన్. ఆయనకు నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు హేమంత్, బసంత్, దుర్గా సోరెన్. కుమార్తె పేరు అంజలి. 2009లో దుర్గా సోరెన్ మృతి చెందారు. బసంత్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. సంతాల్ కమ్యూనిటీ–కి చెందిన శిబు సోరెన్... వామపక్ష నేత ఏకే రాయ్, కుర్మి మహతో బినోద్ బిహారీ మహతోతో కలిసి 1972లో ఝార్ఖండ్ ముక్తి మోర్చాను ఏర్పాటు– చేశారు. తర్వాత ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన పోరాటంలో కీలక నేతగా ఎదిగారు. ఆ పోరాట ఫలితంగా 2000లో ఝార్ఖండ్ రాష్ట్రంగా ఏర్పడింది. 2005లో ఆయన తొలిసారి సీఎం అయ్యారు. ఆయన మూడు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటికీ.. ఒక్కసారి కూడా పూర్తికాలం పదవిని నిర్వహించలేక పోయారు. 2004లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ క్యాబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించినా.. అక్కడా అదే పరిస్థితి. 1974 నాటి కేసు కారణంగా రాజీనామా చేయాల్సి వచ్చింది. తన మాజీ కార్యదర్శి హత్య కేసులో దోషిగా తేలడంతో మరోసారి కేంద్రమంత్రి పదవిని కోల్పోయారు. ఒక హత్యకేసులో కేంద్రమంత్రి దోషిగా తేలడం అదే తొలిసారి. అయితే దిల్లీ హైకోర్టు తర్వాత ఆయన్ను నిర్దోషిగా తేల్చింది. శిబూ సోరెన్‌కు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది. ఆయన ఎనిమిది సార్లు లోక్‌సభ, రెండు సార్లు రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలియజేశారు. శిబూసోరెన్‌జీ అట్టడుగు స్థాయి నుంచి ప్రజాజీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగారు. ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. గిరిజనులు, పేదలు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం కోసం కృషి చేశారు. ఆయన మరణం బాధాకరం. ఇప్పుడు ఆయన కుటు–ంబం, అభిమానుల గురించే నా ఆలోచనంతా. ఇప్పటికే హేమంత్ సోరెన్‌జీతో మాట్లాడాను. ఓం శాంతి అని మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు.. శిబూ సోరెన్ ఈరోజు ఉదయం 8:56 గంటలకు మరణించినట్లు– ప్రకటించారు. మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్న సోరెన్‌కు నెలన్నర క్రితం స్ట్రోక్ వచ్చింది. ఆయన దాదాపు నెల రోజులుగా లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌లో ఉన్నారు. వైద్యుల బృందం ఐసీయూలో నిరంతరం ఆయన్ని పర్యవేక్షించింది. కానీ చివరికి ఆయన్ని కాపాడలేకపోయారు.

## రాష్ట్రపతితో ప్రధాని , అమిత్‌షాలు వేర్వేరుగా భేటీ

అమిత్‌షా తన కసరత్తులో భాగంగా పలువురు బీజేపీ నేతలు, అప్పటి జమ్మూకశ్మీర్ రాష్ట్ర బీజేపీ చీఫ్‌లతో సమావేశమైనట్టు– కూడా చెబుతున్నారు. ప్రధానమంత్రి మోదీ సైతం మంగళవారంనాడు ఎన్డీయే ఎంపీలతో కీలక సమావేశం జరుపనున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆగస్టు 5న 370వ అధికరణ రద్దు యానివర్సిరీ కావడంతో ఆరోజు కీలక ప్రకటన ఏదో ఉండవచ్చని, ముందస్తు కసరత్తులో భాగంగానే కీలక సమావేశాలు జరుగుతున్నాయని ఊహాగానాలు వెలువడుతున్నాయి. కాగా, ఈనెల మొదటి రెండు రోజుల్లో జమ్మూకశ్మీర్ బీజేపీ మాజీ చీఫ్ సత్ పాల్ శర్మ, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్తాలతో అమిత్‌షా సమావేశమయ్యారు. ఆల్ జమ్మూ అండ్ కశ్మీర్ షియా అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్రాన్ రజా అన్సారి సైతం సోమవారంనాడు అమిత్‌షాతో సమావేశమయ్యారు. ఢిల్లీలో వరుస సమావేశాల నేపథ్యంలో ఆగస్టు 5న కీలక ప్రకటన వెలువడే అవకాశాలపై సోషల్ మీడియాలోనూ చర్చ జరుగుతోంది. దీనిపై రిటైర్డ్ ఆర్మీ అధికారి, రచయిత కన్వల్ జీత్ సింగ్ ధిల్లాన్ మాట్లాడుతూ, కశ్మీర్‌లో శాంతి కోసం ఎన్నో విలువైన ప్రాణాలను కోల్పోయామని, ఆ కారణంగా ఎలాంటి తొందరపాటు– నిర్ణయాలు తీసుకోరాదని అన్నారు. శాంతి పునరుద్ధరణ ప్రక్రియ కొనసాగుతున్నందున్న పరిస్థితి మొత్తం సానుకూలమయ్యేంత వరకూ వేచిచూడాలని, హడావిడి నిర్ణయం మంచిది కాదని చెప్పారు. రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తారనే బలమైన ఊహాగానాలు వస్తున్న విషయం నిజమేనని విశ్లేషకులు అన్నారు. అయితే మరో విచిత్రమైన వాదన కూడా వినిపిస్తోందని, కశ్మీర్, జమ్మూను వేరు చేసి రెండు వేర్వేరు రాష్ట్రాలుగా గుర్తిస్తారనే ప్రచారం ఒకటి ఉందని, అదే జరిగితే ఇంతకంటే వినాశకర పరిణామం మరొకటి ఉండదని వ్యాఖ్యానించారు.

## మధ్యాహ్న భోజన వంట కార్మికుల వేతనాలను పెంచండి

కోరారు. ఈ మేరకు సోమవారం రోజున సీఎంకు లేఖ రాశారు. దీంతోపాటు ప్రధానమంత్రి పోషణ్ అభియాన్ పథకం మార్గదర్శకాలను అమలు చేయాలని అందులో పేర్కొన్నారు. కొద్దిరోజుల క్రిత్రం తెలంగాణలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వంట కార్మిక సంఘం నాయకులు న్యూఢిల్లీలో ధర్మేంద్ర ప్రధాన్ తోపాటు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ లను కలిసి మధ్యాహ్న భోజన వంట కార్మికుల గౌరవ వేతనాన్ని పెంచాలని కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పెండింగ్ నిధుల అంశాన్ని సంఘం నాయకులు ప్రస్తావించగా ధర్మాన్ ప్రదాన్ బదులిస్తూ నిధులన్నీ క్లియర్ చేశామని, కేంద్రం వద్ద పెండింగ్ లేదని తేల్చి చెప్పారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి పెండింగ్ బిల్లులు మంజూరయ్యేలా క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతోపాటు మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవ వేతనం రూ.17 వేలకు పెంచాలని, కార్మిక చట్టం కింద సామాజిక భద్రత, %జూ×, ్రాఖీ% వసతులు కల్పించాలని కోరగా ఈ అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. అందులో భాగంగానే మధ్యాహ్న భోజన వంట కార్మికుల వేతనాలను పెంచాలని కోరుతూ సోమవారం రోజున ముఖ్యమంత్రికి లేఖ రాయడం గమనార్హం.

# వన్యప్రాణుల సంరక్షణ , మౌలిక సదుపాయాల ప్రాధాన్యతలపై దృష్టి.

బోర్డు 9వ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బోర్డు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అటవీ – జీవవైవిధ్య నిర్వహణను పెంచేందుకు నిపుణులు చేసిన సిఫారసులను బోర్డు ఆమోదించింది. ఈ సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, మురళీ నాయక్, రామ్ దాస్ నాయక్, వెడ్మా బొజ్జు హాజరు కాగా, అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్(హెచ్ ఓ ఎఫ్ ఎఫ్) డాక్టర్ సువర్ణ, పీసీసీఎఫ్ వైల్డ్ లైఫ్ ఈలు సింగ్ మేరు, ఇతర అటవీ శాఖ పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం

ధిక్కరించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. కోర్టుల పట్ల తనకు గౌరవం ఉందన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పులు ఎత్తి చూపుతూ.. బీసీల తరపున పోరాటం చేస్తున్నామని చెప్పారు. మేము ఒక్క అడుగు వెనక్కి వేస్తే.. 10 అడుగులు ముందుకు వేస్తామని కవిత చెప్పారు. కోర్టు తీర్పును గౌరవించి ఈ దీక్షను ఇంతటితో ముగిస్తున్నామన్నారు. ఈ పోరాటం ఆగదని.. అనేక రూపాల్లో చేస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ధర్నాలతో సాధించేది ఏం లేదన్నారు. మీరు రాష్ట్రపతి వద్దకు వెళ్లండంటూ తెలంగాణ ప్రభుత్వంలోని పెద్దలకు ఆమె సూచించారు. అంతకుముందు ఆమె ఇందిరాపార్క్ వద్ద దీక్షకు దిగారు. తెలంగాణ జాగృతి ఈరోజు చేసే పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. బీఆర్ అంబేద్కర్, పులే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు ఆమె నివాళి అర్పించారు. కార్యక్రమానికి పెద్దఎత్తున కార్యకర్తలు, తెలంగాణ జాగృతి శ్రేణులు తరలివచ్చి ఆమెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ రాజ్యాధికారంలో వాటా కావాలి, ఆర్థిక అవకాశాలు రావాలి. సమాజంలో సగ భాగం బీసీలు ఉన్నారు. వాళ్లకు రాజకీయంగా సమ ప్రాధాన్యం దక్కాలనే ఉక్కు సంకల్పంతో ఈ దీక్ష చేపట్టాం. కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్లు బీసీలకు న్యాయం చేయాలని గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వెంట పడుతున్నాం. అందరి ఆకాంక్ష ఒకటే.. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం భాజపా మీద నెపం పెట్టి తప్పించు కోవాలని చూస్తోంది. బీసీ బిల్లుపై భాజపా లేవనెత్తిన అనుమానాలను సీఎం నివృత్తి చేయాలి. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వాలి. ముస్లింలను మినహాయించి బీసీలకే 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పాలి. అప్పుడు భాజపా ఎందుకు ఒప్పుకోదో మేమూ చూస్తాం. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్‌కు ప్రత్యేకంగా పార్లమెంటులో బిల్లు పెట్టాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇందుకు కృషి చేయాలని కవిత అన్నారు.

## లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరం నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ ఆఫ్ ఇండియాగా మారుతోందన్నారు. 2047 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఎలీ లిల్లీ సంస్థ లీడర్ షిప్ ను, ఉద్యోగులను హైదరాబాద్ నగరానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాను. ఈ రోజు ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రం... ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుంది. ఈ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎలీ లిల్లీ సంస్థను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు– చేయడమంటే ఈ నగరం ఘనతను మీరు ప్రపంచానికి చాటి చెప్పినట్లే. హైదరాబాద్ నగరంలో టాలెంట్ ఉంది, లీడర్‌షిప్ ఉంది, విజన్ ఉంది, మంచి పాలసీ ఉంది, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అందుకే ఎలీ లిల్లీ లాంటి గ్లోబల్ లీడర్‌కు ఇది అనుకూలమైన కేంద్రంగా మారింది. భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందిందని అన్నారు. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి 3 టీ–కాలలో ఒకటి హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం లేదా తయారవుతుండటం మాకు గర్వకారణం. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, భారత దేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన– అభివృద్ధి సముదాయంగా నిలిచింది. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయో–టె–క్నాలజీ సంస్థల కోసం హైదరాబాద్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా మారింది. ఈరోజు, ఎలీ లిల్లీ సంస్థ రాకతో, లైఫ్ సైన్సెస్ రంగంలో మేము మరో మెట్టు–కు చేరుకున్నాం. మధుమేహం, ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ రంగాలలో ఎలీ లిల్లీ సంస్థ కృషి ఒక గేమ్‌ఛేంజర్ గా నిలిచిపోతుందని అన్నారు.

# తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

రాష్ట్రం అంతటా విస్తరించాయి. పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తుంటే.. మరికొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటం రైతులకు కాస్త ఊరటనిచ్చు అశంమని చెప్పవచ్చు. రంగారెడ్డి, వికారదాబాద్, నల్గొండ జిల్లాల్లో కొన్ని ఏరియాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్, మంచిర్యాలు, మెదక్, నాగర్ కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో తేలికపాటి వర్షం కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. గాలి వేగం గరిష్టంగా గంటకు 40 కి.మీ కంటే తక్కువ (గాలులలో) ఉండగా.. తేలికపాటి ఉరుములతో కూడిన వర్షాలు వచ్చే అవకాశం వుందని తెలిపారు.మరోవైపు హైదరాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో మోస్తరు వర్షం వచ్చే అవకాశం వుంది. హైదరాబాద్ లో వాన బీభత్సం సృష్టించింది. సోమవారం మధ్యాహ్నం మొదలైన వాన నాన్ స్టాప్ గా కురుస్తూ నగరాన్ని ముంచేసింది. కుండపోత అనే పదం కూడా తక్కువే అన్నట్లుగా కురిసిన వానకు నగరంలో ఎక్కడ చూసినా నీళ్లతో వాగులు, చెరువులను తలపించాయి. రోడ్లన్నీ నదులను గుర్తు చేశాయి. సుమారు గంటకు పైగా వర్షం కురుస్తూనే ఉంది. పలు ప్రాంతాల్లోమోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఇవాళ కురిసిన వర్షంలో సిటీలోనే సంపన్న ఏరియాగా పేరున్న జూబ్లీహిల్స్ లో అత్యధిక వర్షపాతం నమోదైంది. జడివాన కురిసినట్లుగా వర్షం దంచికొట్టడంతో జూబ్లీహిల్స్ లో 7.4 -ప వర్షపాతం నమోదైనట్లు– వాతావరణ కేంద్రం వెల్లడించింది. గంటలోగా ఇంత వర్షపాతం నమోదవ్వడం చాలా కాలం తర్వాత నగర వాసులు చూస్తున్నారు. జూబ్లీహిల్స్ తర్వాత మెహిదీపట్నంలో 5.3 -ప వర్షం కురిసింది. ఆ తర్వాత శ్రీనగర్ కాలనీ లో 5 సెంటీ–మీటర్ల వాన నమోదైంది. ఆ తర్వాత వర్షపాతం వరుసగా బంజారాహిల్స్ 4.6, యూసఫ్ గూడా 3.9 , ఖైరతాబాద్ 3.6 , మైత్రివనం 3.4, కూకట్ పల్లి3, మెహిదీపట్నం 3 సెంటీ–మీటర్ల వర్షపాతం నమోందైంది. మరోవైపు రాజేంద్రనగర్, కాప్రా, చర్లపల్లి, గాంధీభవన్, అత్తాపూర్, ఫలక్నామా, మల్కాజిగిరి, మూసాపేట్, ఏఎస్ రావు నగర్, మాదాపూర్, మల్లపల్లి, గోషామహల్, ఆనంద్ బాగ్ ఏరియాల్లో 2 -ప వర్షం కురిసినట్లు– వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇక భారీ వర్షం కారణంగా నగరవాసులు బయటికి రావద్దని సిటీ– ట్రాఫిక్ పోలీసులు, హైడ్రా అధికారులు సూచించారు. నాలాలు పొంగుతుండటంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జాం అవుతున్న కారణంగా.. రోడ్లపైకి వస్తే ట్రాఫిక్ లో ఇరుక్కుంటారని హెచ్చరించారు. వాన నిలిచే వరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో ఎన్నడూ లేనంత వాన కురుస్తోంది. దీంతో నగరంలో వీధులన్నీ జలమయం అయ్యాయి. భారీ వరద కారణంగారోడ్లు వాగులు, నదులను తలపిస్తున్నాయి. నాలాలు పొంగుతున్నాయి. పట్టగలే సాయంత్రం అయినట్లుగా మారిపోయింది పరిస్థితి. దీంతో పోలీసులు వాహనదారులకు, హైదరాబాదీలకు సూచనలు చేశారు. అదే విధంగా ఆఫీసుల్లో ఉన్న వాళ్లు వర్షం నిలిచే వరకు బయల్దేరవద్దని హెచ్చరించారు. భారీగా వరద పారుతుండటంతో రోడ్లపైన వాహనాలు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భారీగా ట్రాఫిక్ జాం అయ్యే అవకాశం ఉండటంతో వర్షం కాస్త రిలీఫ్ ఇచ్చిన తర్వాతే బయలు దేరాలని సూచించారు పోలీసులు. సిటీ– మొత్తానికి ఉరుములు, మెరుపులు, పిడుగులు పడే చాన్స్ ఉందని.. ఎక్కడ ఉన్నవాళ్లు అక్కడే ఉండాలని సూచించారు. నగరవాసులు ఏదైనా ప్రమాదానికి గురైతే 100 కు డయల్ చేయాలని సూచించారు.

# మెడిగడ్డ పాపం కేసీఆర్, హరీష్ రావులదే

సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కల ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నిపుణుల హెచ్చరికలను ఖాతరు చేయకపోవడమే ఇంతటి విపత్తుకు కారణమైందని ఘోష్ నివేదికలో తెలిపోయిందని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం 2015 లో విడుదల చేసిన జి. ఓ నెం 28 ద్వారా ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ వేమనపల్లిలో నిర్మించాలి అని చేసిన సూచనలు పట్టించుకోకుండా మెడిగడ్డ వద్ద సచేపట్టిన నిర్మాణం పూర్తిగా వ్యర్థం అని నివేదిక స్పష్టం చేసిందన్నారు. ఉద్దేశపూర్వకంగా ఆ నివేదికను దాచి పెట్టి నాటి ముఖ్యమంత్రి,నీటిపారుదల మంత్రికి అనుకూలంగా ఈ ప్రాజెక్టు నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారని కమిషన్ వెల్లడించందని ఆయన తెలిపారు 2016 లో ప్రాజెక్టు నిర్మాణానికి ఒప్పందాలు కుదుర్చుకుని 2019 లో ప్రారంభించిన కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగం అయిన మెడిగడ్డ బ్లాక్–7లోని 20 వ పిల్లర్ 2023 అక్టోబర్ 21 న అదీ బి.ఆర్.ఎస్ పాలనలోనే కూలిపోయిందన్నారు 37,000 కాంక్రీట్ నమూనాలను,7,498 మాత్రమే పరిశీలించారని %చీణూూ% నివేదిక పేర్కొందని, అనకులంగా ఉన్న చోట నిర్మాణం చేపట్టడంతోటే ఈ దుస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు మూడు బ్యారేజ్ లకు జి.ఓ.నెంబర్లు 231,232 లకు క్యాబినెట్ ఆమోదం లేదని కమిషన్ స్పష్టం చేసిందన్నారు.ఆ సమయంలో నీటిపారుదల శాఖా మంత్రి ఆమోదం చట్టబద్దంగ చెల్లదని నివేదికలో తేట తెల్లం అయ్యిందన్నారు పైగా 2019,2021 లలో మెడిగడ్డ కు ఇచ్చిన అనుమతులు కుడా పూర్తిగా తప్పుడవని కమిషన్ తేల్చిచెప్పిందని బ్యాంక్ గ్యారెంటీ లలో కుడా అవకతవకలు చోటు చేసుకున్నాయని కమిషన్ గుర్తించిందని ఆయన చెప్పారు. వరద రక్షణ చర్యలు ఇతరత్రా పేరుతో టెండర్లు లేకుండానే కాంట్రాక్టర్లకు పనులు అప్పనంగా అప్పగించారన్నారు. దురుద్దేశపురకంగా ఎటువంటి ప్రాజెక్టు నివేదిక లేకుండానే 369 కోట్ల విలువైన పనులు ఏజెన్సీలకు లబ్ది చేకూర్చే విదంగా రూపొందించారన్నారు. బయటి రుణాల పేరుతో కే. ఐ. పి.సి.ఎల్ సంస్థ వద్ద ప్రభుత్వ హామీతో చేసిన 87,449 కోట్లకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 29,737 కోట్లు చెల్లించగా ఇంకా చెల్లించాల్సిన మూల ధనం 64,212 కోట్లు కాగా ఇంకా 41,638 కోట్లు వడ్డీ రూపంలో చెల్లించాల్సి ఉందన్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తి అయిన అనంతరం పెరిగిన ధరల ప్రకారం అదనంగా 1342 కోట్లు చెల్లించడం తో పాటు అక్రమంగా మరో 612 కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించరన్నారు. వీటన్నింటికి నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, నీటిపారుదల శాఖామంత్రి హరీశ్ రావు,ఆర్థిక శాఖామంత్రి ఈటెల రాజేందర్ లతో పాటు ఎస్.కే. జోషి ,స్మితా సబర్వాల్ లు ఇందుకు బాధ్యత వహించాలని కమిషన్ పేర్కొన్నట్లుగా మంత్రి ఉత్తమ్ తెలిపారు. ప్రమాణాలకు విరుద్ధంగా సి.డి.ఓ తో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీర్లు తప్పుడు డిజైన్ లతో %ాడు, ాాఖీజూచీూ, చీూావాా్ఖ+ూా% వంటి సంస్థలకు అక్రమ పద్ధతుల్లో లబ్ది చేకూర్చారన్నారు. తెలంగాణా కు జీవనాడి గా రూపాంతరం చెందాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రణాళికలలో లోపం పరిపాలనా వైఫల్యం, సాంకేతిక నిర్లక్ష్యంతో ప్రజాధనం భారీగా దుర్వినియోగం అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

## కాళేశ్వరం కాంగ్రెస్ కమిషన్

పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాళేశ్వరంపై కేబినెట్‌లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దామని పార్టీ నేతలతో మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కేబినెట్ సమావేశంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నివేదికను పవర్ పాయింట్ ద్వారా ప్రజెంటేషన్ చేశారు. అదే సమయంలో ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఊహించినదేనని స్పష్టం చేశారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలను నిర్మించారు. అయితే 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం ఈ ప్రాజెక్ట్‌లో చోటు– చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దాదాపు 15 నెలలపాటు ఈ కమిషన్ విచారణ జరిపింది. చివరకు జులై 31వ తేదీన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. తన నివేదికను నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసింది. ఆగస్టు 1వ తేదీన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ నివేదికపై ముగ్గురు అధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు– చేసింది. ఈ కమిటీ– ఆదివారం సమావేశమై.. చర్చింది. ఈ కమిటీ– అందించిన నివేదికపై తెలంగాణ సచివాలయంలో సోమవారం జరిగిన కేబినెట్ భేటీ–లో ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అదీకాక లక్షల కోట్ల రూపాయిలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసింది. ఇంకా చెప్పాలంటే.. ఈ ప్రాజెక్ట్‌కు కర్మ, కర్త, క్రియ అంతా కేసీఆర్ అని చెప్పకనే చెప్పింది. ఇదిఆవుంటే కేసీఆర్ యాగం చేయనున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

## మద్యం ఆదాయమే కాదు... ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యం

**అమరావతి,ఆగస్ట్4( వెలుతురు):**

మద్యం పాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని... కానీ మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదని.. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉన్న మద్యం ద్వారా మద్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని చాలా వరకు కాపాడవచ్చని సీఎం అన్నారు. మద్యం పాలసీ అంటే ఆదాయం మాత్రమే అని భావించొద్దని...ప్రజల ఆరోగ్యాలు ప్రధానమైన అంశమనే విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు నష్టపోయాయన్న విషయాన్ని సీఎం గుర్తుచేశారు. పేదల ఇల్లు, ఒల్లు గుల్ల కాకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. సోమవారం సీఎం చంద్రబాబు సచివాలయంలో ఆబ్కారీ శాఖపై రివ్యూ చేశారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రస్తుతం ఉన్న బార్ పాలసీ గడువు తీరడంతో.... సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ రావాల్సి ఉంది. అధికారులు సీఎంకు కొత్త పాలసీపై ప్రతిపాదనలు వివరించారు. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక, ప్రతిపాదనల ఆధారంగా కొత్త పాలసీకి రూపకల్పన చేసినట్లు– సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 840 బార్లు ఉన్నాయి. కొత్త పాలసీలో లాటరీ పద్దతి ద్వారా బార్లకు అనుమతులు ఇస్తారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ.55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ.75 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఏడాదికి పెట్టాలనే సూచన మంత్రివర్గ ఉప సంఘం నుంచి వచ్చింది. కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజ్, లైసెన్స్ ఫీజు ద్వారా రూ.700 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి బార్ కు కనీసం 4 అప్లికేషన్లు రావాలనే నిబంధనను పెట్టనున్నారు. బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10 శాతం బార్లు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10 శాతం వారికి ఇచ్చారో...అదే విధంగా బార్లలో కూడా ఆ వర్గాలకు బార్లు కేటాయించనున్నారు. పొరుగు రాష్ట్రాల పరిధిలో సరిహద్దుల్లో లిక్కర్ సేల్స్ పెరగడానికి గల కారణాలు కూడా అధికారులు సీఎంకు వివరించారు. ఏపీలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం దొరకడంతో మన రాష్ట్రానికి చెందిన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో మన దగ్గర సరిహద్దు ప్రాంతాల్లోని లిక్కర్ షాపుల్లో సేల్స్ పెరగగా.... పొరుగు రాష్ట్రాల్లో సేల్స్ తగ్గాయని అధికారులు తెలిపారు. గతంలో మన రాష్ట్రంలో నాణ్యమైన మద్యం లేకపోవడం, అధిక ధరలు, మంచి బ్రాండ్లు దొరక్క పోవడం వల్ల పొరుగు రాష్ట్రాలకు వెళ్లి మద్యం తాగేవాళ్లని గుర్తు చేశారు. మరోవైపు దీన్ని సొమ్ము చేసుకోవడానికి అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చే వాళ్లని... ఇప్పుడు ఆ సమస్య లేకుండా పోయిందని అధికారులు చెప్పారు. అయితే ఇప్పుడు 12 జిల్లాల్లో పూర్తి స్థాయిలో ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటించామని... ఈ నెలలో మరో 8 జిల్లాలను ఇల్లిసిట్లీ– డిస్టిల్డ్ లిక్కర్ ( ఐడి లిక్కర్) ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని చెప్పారు. సెప్టెంబర్ నాటికి మిగిలిన 6 జిల్లాలను కూడా ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని అధికారులు సీఎంకు తెలిపారు.

## కేవలం బిసిలకే 42శాతం రిజర్వేషన్లు

మాట్లాడుతూ.. దిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చేసినట్లే దిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10శాతం ఇస్తామని చెప్పలేదు. బీసీలకే 42 శాతం అమలు చేస్తామంటే పూర్తి మద్దతిస్తాం. ముస్లింలకు 10 శాతం ఇస్తే.. 10 శాతం బీసీలకు అన్యాయం జరుగుతుంది. రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్‌ను బీసీలు నమ్మరని అన్నారు. బిసిల పేరు చెప్పి ముస్లింలకు ఇచ్చే కుట్రలను అడ్డుకుంటామని అన్నారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ఉద్దేశం లేదని రామచందర్‌రావు అన్నారు. ముస్లింలకు 10 శాతం ఇస్తే, పదిశాతం బిసిలకు అన్యాయం జరుగుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే పాత రిజర్వేషన్లే కొనసాగించాలనేది ఉద్దేశం అని రామచందర్ రావు పేర్కొన్నారు.


## బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచి, చట్టసభలలో బీసీలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రిజర్వేషన్లు కల్పిస్తే చరిత్రలో డా.బి.ఆర్ అంబేద్కర్ లాగ నిలిచిపోతాడు

- జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 04:**
బీసీల న్యాయమైన డిమాండ్ల కోసం దేశవ్యాప్తంగా బీసీలు ఉద్యమిస్తున్న తరుణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కలుగజేసుకొని బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచి చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తే చరిత్రలో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాగా నిలిచిపోతాడని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్న బీసీలు రాజకీయంగా వెనుకబడి ఉన్నారని, చట్టసభలలో రిజర్వేషన్లు లేక జనరల్ స్థానాల్లో డబ్బున్న వారితో పోటీ పడలేక రాజకీయంగా రాణించలేకపోతున్నారని అన్నారు. చట్టసభలలో బీసీల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉందని నరేంద్ర మోడీ ఒక అడుగు ముందుకేసి జన గణనలో కులగణన చేస్తామని ప్రకటించారని అదే తరహాలో బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పిస్తే బీసీల ఆపద్బాంధవుడుగా చరిత్రలో నిలిచితారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు వీరిగా శ్రీనివాస్ తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు

## ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి, జేఎంఎం వ్యవస్థాపకుడు శిభు సోరెన్ గారి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 04:**
ఆదివాసీ ప్రజల హక్కులు, సంక్షేమం కోసం మరియు జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్రం కోసం ఝార్ఖండ్ రాష్ట్రంలో ఆదివాసీలను ఆత్మగౌరవంతో అధికారంలో తీసుకురావడం కోసం అహర్నిశలు శిబూ సోరెన్ పోరాడిన త్యాగాన్ని దేశం ఎప్పటికీ మరిచిపోదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కూడా తన సంపూర్ణ మద్దతు ప్రకటించారని పేర్కొన్నారు.ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ కి వారి కుటుంబ సభ్యులకు,వారి అభిమానులకు ప్రగాఢ సానుభూతిని బీసీ సంక్షేమ సంఘం తరపున తెలియజేస్తున్నాం.

## మ్యాన్ హెూల్స్ కి అడ్డంగా ఉన్న చెత్తను తొలగిస్తూ వర్షం నీరు ప్రవాహానికి ఆటంకం లేకుండా ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తూ జిహెచ్ఎంసి టీం తో కలిసి పాల్గొన్న కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 04:**
సోమవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్లో చాలా ప్రాంతాలలో అనుకోకుండా కురిసిన భారీ వర్షం కారణంగా హిమాయత్ నగర్ నందు ఉన్న హైదర్గూడా పెట్రోల్ బంక్ సమీపంలో హెూండా యాక్టివా షోరూం ఎదురుగుండా మదీనా స్కూల్ లైన్ పలు ప్రాంతాలలో భారీగా వర్షం నీరు చేరడంతో స్థానికులతో కలిసి మ్యాన్ హెూల్స్ కి అడ్డంగా ఉన్న చెత్తను తొలగిస్తూ వర్షం నీరు ప్రవాహానికి ఆటంకం లేకుండా ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తూ జిహెచ్ఎంసి టీం తో కలిసి కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, హిమాయత్ నగర్ లోని పలు ప్రాంతాలలో ట్రాఫిక్ మరియు నీటి ప్రవాహం సంబంధించిన సమస్యల గురించి తినడం జరిగింది

## ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో సంతోషం...

- కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..



**కూకట్ పల్లి ఆగస్ట్ 4 వెలుతురు:**
కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ప్రజలంతా సంతోషంగా ఉన్నారని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని మొగులమ్మ కాలనీ లో 36లక్షల యాభై వేల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఆయన సోమవారం పరిశీలించారు. అదేవిధంగా కాలనీ లో పర్యటించి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రభుత్వ పనితీరు గురించి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు తో ప్రజలు సంతోషంగా ఉన్నారని మహిళలకు ఉచిత బస్, ఉచిత కరెంట్, గ్యాస్, సన్న బియ్యం వంటి తదితర పథకాలతో ప్రజలు ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. అనంతరం నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డుకు ఇరువైపులా అంచుల వద్ద మట్టి వేయాలని, మంచిగా క్యూరింగ్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటి కాలనీని పచ్చని వనంలా సుందరంగా మార్చుకోవాలని కాలనీ వాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, భాస్కర్, జాన్, శ్యాముల్, మహేష్, బషీర్, విక్రమ్, ఆయుబ్, నరేష్, రఫీ, పాషా, మియా, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు అండగా వాసవి విద్యా ట్రస్ట్...

- 37 మంది విద్యార్థులకు రూ. 8.5 లక్షల స్కాలర్షిప్ పంపిణీ:



**కూకట్ పల్లి ఆగస్టు 3 వెలుతురు:**
నిరుపేద విద్యార్థులకు వాసవి విద్యా ట్రస్ట్ అండగా ఉంటూ ప్రతియేటా చేపడుతున్న విద్యా ప్రోత్సాహ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది 37 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు మొత్తం రూ. 8.5 లక్షల స్కాలర్ షిప్ లను ఆదివారం పంపిణీ చేశారు. విద్యా రంగం అభివృద్ధికి, విభిన్న నేపథ్యాల నుండి వచ్చిన విద్యార్థులను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు ట్రస్ట్ కట్టుబడి ఉందని నిర్వాహకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపక ట్రస్టీ దుబ్బా అనిల్, చైర్మన్ కోతమాను మురళీధర్, అధ్యక్షుడు తాడేపల్లి వెంకటేశం, ఖజాంచి, మాచికాంతి, వెంకట్రమణ, తదితరులు పాల్గొన్నారు.

# కవితది ముమ్మాటికీ దొంగ దీక్షే..

- అధికారంలో ఉన్నప్పుడు బీసీల ఆత్మగౌరవం గుర్తుకు రాలేదా.?
- కపట ప్రేమతో బీసీలను నయవంచనకు గురిచేస్తోంది
- కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 04:**
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసేది ముమ్మాటికీ దొంగ దీక్షేనని ఆరోపించారు కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్. నిరాహారదీక్ష పేరుతో బీసీలను నయవంచనకు గురిచేస్తుందని మండిపడ్డారు. మీ ప్రభుత్వం అధికారంలో ఉన్న తొమ్మిదిన్నర ఏళ్లలో.. ఏ ఒక్కరోజు కూడా కవితకు బీసీల ఆత్మగౌరవం గుర్తుకు రాలేదా అని ఆమె ప్రశ్నించారు. గొర్లు, బర్లు, చేపల పేరుతో బీసీ ఆత్మగౌరవాన్ని మీ నాయన కేసీఆర్.. దొరల గడీ వద్ద తాకట్టు పెట్టినప్పుడు మీరు, మీ జాగృతి ఎక్కడి పోయారో తెలంగాణ బహుజన సమాజానికి సమాధానం చెప్పాలన్నారు ఇందిరాశోభన్ డిమాండ్ చేశారు. గతంలో ఎంపీగా పనిచేసిన కవితకు అసలు దీక్ష ఎక్కడ చేయాలి, ఎవర్ని ప్రశ్నించాలో కూడా తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఢిల్లీలో చేయాల్సిన దీక్షను ఇక్కడ గల్లీలో చేయడం వల్ల ఒరిగేదేమీ లేదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నదని మా నాయకుడు రాహుల్గాంధీ ఆకాంక్ష అని.. ఆ మేరకు కామారెడ్డి డిక్లరేషన్కు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ సర్కార్ కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే బీసీ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి ఇటు గవర్నర్కు, అటు కేంద్రానికి పంపామని ఇందిరాశోభన్ గుర్తుచేశారు. బీసీ బిల్లుపై మోదీ సర్కార్ తాత్సారం చేస్తుండటం వల్లే తాము రేపట్నుంచి మూడ్రోజుల పాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలో పోరుబాట నిర్వహిస్తున్నామన్నారు. దీనిపై తెలంగాణ కాంగ్రెస్ అధినాయకత్వం ప్రకటన చేసిన మరుసటి రోజే.. కవిత కూడా ఒకరోజు ముందే దీక్ష చేస్తానని చేసిన ప్రకటన బీసీలపై కపట ప్రేమ ఒలకపోయడమేనన్నారు. అసలు ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని ఇందిరాశోభన్ గుర్తుచేశారు. కొత్తగా ముస్లిం జాతులను బీసీ కుల జాబితాలో చేర్చనప్పుడు వారి లెక్క చెప్పాల్సిన అవసరమేముందని.. ఆ మాత్రం ఇంగితజ్ఞానం కూడా కవితకు లేకపోవడం హాస్యాస్పదన్నారు. అటు బీజేపీ, ఇటు బీఆర్ఎస్ ఎన్ని దొంగ దీక్షలు చేసినా ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. ఏదేమైనా బీసీలకు 42 శాతం కల్పించడమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయమని ఇందిరాశోభన్ తెలిపారు.

## వివేకానంద నగర్ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన...



**కూకట్ పల్లి ఆగస్ట్ 4 వెలుతురు:**
వివేకానంద నగర్ డివిజన్ లో అవసరమైన అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. సోమవారం శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని వివేకానంద నగర్ కాలనీలో సిమెంటు రోడ్లు, కాలనీలోని వినాయక పార్కు లో ఓపెన్ జిమ్, కమల ప్రసన్న నగర్ కాలనీ, ఆల్విన్ కాలనీ 1వ ఫేస్ లలో సిమెంటు రోడ్డు, పైప్ లైన్ రోడ్ హెచ్పి పెట్రోల్ బంక్ నుండి ఆల్విన్ కాలనీ రోడ్లో బీటి రోడ్ మరమ్మత్తు పనులకు, ఏ ఎస్ రాజు నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు ఓపెన్ జిమ్ పనులకు జిహెచ్ఎంసి ద్వారా మంజూరైన 1 కోటి 49 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు స్థానిక శాసన సభ్యులు అరికెపూడి గాంధీ తో కలసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులు వీలైనంత త్వరగా నాణ్యతతో పూర్తిచేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వాటిని అందుబాటులోకి తేవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమములో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గొట్టి ముక్కుల పెద్ద భాస్కర్ రావు, ఎర్రబెల్లి సతీష్ రావు, వివేకానంద నగర్ కాలనీ అధ్యక్షులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, సొసైటీ మెంబర్లు ,ఎస్ రాజు నగర్ అధ్యక్షులు నర్సింహారావు ,సొసైటీ మెంబర్లు,కమల ప్రస్సన్ననగర్ అధ్యక్షులు శేఖర్ ,సొసైటీ మెంబర్స్ ,అల్విన్ కాలనీ 1వ ఫేస్ అధ్యక్షులు వెంకటేశగౌడ్, సొసైటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా, ఇంటింటికి బిజెపి, ప్రతి ఇంటికి కార్యక్రమం

- బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్





**యాచారం వెలుతురు ఆగస్టు 04:**
బిజెపి మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా, ఇంటింటికి బిజెపి, ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు కార్యక్రమం సోమవారం రోజున మొండి గౌరెల్లి గ్రామం లో ప్రారంభించడం జరిగింది, 49,50 బూత్ అధ్యక్షులు కర్నాటి నరేష్, యెడల్లి సత్తయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా వచ్చిన బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మండల ఎన్నికల ప్రభారీ బోసుపల్లి ప్రతాప్, బిజెపి సీనియర్ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు మండల ఎన్నికల కన్వీనర్ మేకల యాదగిరి రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ బిజెపి సీనియర్ నాయకులు కోలన్ మల్ల రెడ్డి, బిజెపి మాజి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ తో కలిసి ఇల్లు ఇల్లు తిరిగి నరేంద్ర గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు సంబందించిన కరపత్రాలు ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు గోగికర్ రమేష్,ఆంబోజి జగదీశ్ యాదవ్, కొండా మధుకర్ రెడ్డి, రాయకంటి విజయ్ కుమార్,నాయిని పాండు రంగా రెడ్డి, పుప్పాల శాంతి కుమార్ బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి,ఎలిమినేటి శ్రీనివాస్ రెడ్డి, మాధం జంగయ్య, దేవరకొండ ఈశ్వర్,కుంచారం సందీప్ రెడ్డి, గుడాల వెంకటేష్, కుంటి మల్లేష్ కొండాపురం నాగరాజు, రమేష్ ముదిరాజ్, లింగం, మండల లక్ష్మయ్య, కమ్మరి దర్శన్ తదితరులు పాల్గొన్నారు

## బీసీ కులాలు అన్ని ఏకంమై రాజ్యాధికారం సాధించుకుందాం

- మన ఆలోచన సాధన సమితి మాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగ్ రావు



**మంచాల వెలుతురు ఆగష్టు 4:**
మంచాల మండలం బీసీ కులాలు అన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి చైతన్యవంతం చేయాలని ఆలోచనతో మన ఆలోచన సాధన సమితిమాస్ రాష్ట్రకార్యవర్గ సభ్యులు మరోజు రాజు చారి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి బీసీ సంఘాల నాయకులతో కలిసి చిత్తాపూర్ తిప్పయిగూడ గ్రామాల్లో పర్యటించి గ్రామంలో బీసీసంఘాల



నాయకులతో ర్యాలీ నిర్వహించిమన ఆలోచన సాధన సమితి జెండాలు ఆవిష్కరణచేశరు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయిన మన ఆలోచన సాధన సమితి మాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగ్ రావు మాట్లాడుతూ బీసీ కూలలను అన్ని ఏకతాటిపైకితీసుకు వచ్చి చైతన్యం చేయాలి రాబోయే రోజుల్లో బీసీలకు రాజ్యాధికారంరావాలి మనం అందరం ఏకంఅయి పోరాటం చేసి రాజ్యాధికారం దక్కించుకోవాలని ఆలోచనతో ముందుకు సాగుతూ బీసీ కుల సంఘాల నాయకులను చైతన్య పరుస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పట్టికీ ముప్పై ఏడు నియోజకవర్గాల్లో నాలుగ వందల గ్రామాల్లో జెండాలు ఎగురవేశం అన్నారు ఇప్పటికైనా బీసీలం అంత ఏకంమై రాజ్యాధికారం సాధించుకోవడానికి సిద్ధం కావాలి ప్రతి గ్రామంలో మన ఆలోచన సాధన సమితి కమిటీలు ఏర్పాటు చేసుకొని బలోపేతం కావాలి రాబోయే ఎన్నికల్లో బీసీల సత్తాఏమిట చూపించాలి అన్నారు ఈకార్యక్రమంలో చిత్తాపూర్ గ్రామ బీసీనాయకులు జిలామోని మల్లేష ముదిరాజ్ సత్తయ్య రావుల లింగం పిట్టలరాజు ముదిరాజ్ చెరుకు యాదయ్య బొడ్డురాజు గౌడ్ మల్ల భాషయ్య తిప్పయిగూడ గ్రామ నాయకులు చిల్లపురం స్వామి గోర వీరేశం గౌడ్ జెనిగే కొమురయ్య జంగయ్య యాదవ్, గోరెంకల రాజు చంద్రయ్య సురిగల జంగయ్య ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు ఓరుగంటి శ్రీనివాస్ గౌడ్ అశ్వలబాలరాజు మెరుగు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు

## జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మాత్రల పంపిణీ పకడ్బందీగా చేపట్టాలి...

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి..



**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఆగస్టు 04:**
ఈనెల 11వ తేదీన జాతీయ నులిపురుగుల దినోత్సవం లో భాగంగా మాత్రల పంపిణీ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సూచించారు. కలెక్టర్ ఆధ్వర్యంలో సోమవారం రోజున నలిపురుగుల దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన ప్రోగ్రాం కు సంబంధించి సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈనెల ఆగస్టు 11వ తేదీన రంగారెడ్డి జిల్లాలో ఒక సంవత్సరం గల పిల్లల నుండి 19 సంవత్సరాల పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఆల్బెండజోల్ మాత్రలు ప్రతి గ్రామంలో అందుబాటులో ఉండేటట్లు చూసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు నులిపురుగుల వల్ల పిల్లలలో ఎదుగుదల లోపించడం మందబుద్ధి రక్తహీనత మొదలగు వ్యాధులు సంభవించే అవకాశం ఉంటుంది కావున ప్రతి ఒక్క ప్రతి యొక్క పిల్లలకు ఈ మాత్రలు వేయాలని దీని నివారణకు ప్రభుత్వము ప్రతి ఏటా రెండు పర్యాయాలు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుంది. జిల్లాలో ఉన్న అన్ని పాఠశాలలు వసతి గృహాలు మరియు అంగన్వాడీ కేంద్రాల్లో ఈ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుంది. జిల్లాలో ఉన్న 157 అంగన్వాడి కేంద్రాలలో 1242 ప్రభుత్వ పాఠశాలలో 249 ఎయిడెడ్ పాఠశాలలో 80 జూనియర్ కళాశాలలో 1379 ప్రైవేట్ పాఠశాలల్లో 263 ప్రైవేట్ జూనియర్ కళాశాలలో వారికి మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుంది. జిల్లా వ్యాప్తంగా సుమారుగా ఆడపిల్లలు మరియు మగ పిల్లలు 86,696 మందికి ఈ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో 1386 మంది ఆశా కార్యకర్తలు 1587 మంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని ఇలా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య విద్య ఐసిడిఎస్ మొదలగు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## స్కూటర్ ఢిక్కీ నుంచి 5లక్షలు చోరీ

- సిసి కెమెరాల్లో చోరీ దృశ్యాలు నమోదు

**నిర్మల్,ఆగస్ట్4( వెలుతురు):**
నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో సోమవారం జరిగిన చోరీ దృశ్యాలు అక్కడే ఏర్పాటు- చేసిన సీసీ కెమెరాలో నమోదయ్యాయి. ముథోల్ మండలం ఎండ్ బిడ్ గ్రామానికి చెందిన బొంబోతుల ఆనంద్ అనే వ్యక్తి తన బ్యాంకు ఖాతా నుంచి రూ.5 లక్షల నగదు విత్ డ్రా చేశారు. అనంతరం ఆ నగదును తీసుకుని తన స్కూటీ డిక్కీలో పెట్టారు. ఇంటికి వెళు తూ మార్గమధ్యంలో కుబీర్ చౌరస్తాలోని ఓ రెస్టరంట్ ఎదుట స్కూటీని ఆపి భోజనం చేసేందుకు లోపలికి వెళ్లాడు. కొంత సేపటి తర్వాత వచ్చి చూడగా స్కూటీ- డిక్కీ తెరిచి ఉంది. అందులోని నగదు మాయమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సీసీ కెమెరాలను పరిశీలించారు. ఓ వ్యక్తి స్కూటీ- డిక్కీ పగులగొట్టి నగదు అపహరిస్తున్న దృశ్యాలు ఆ కెమెరాలో నమోదయ్యాయి.

## మద్యం మత్తులో ఆర్మీ అధికారి డ్రైవింగ్

- ర్యాష్ డ్రైవింగ్తో 30మందికి గాయాలు

**నాగ్పూర్,ఆగస్ట్4( వెలుతురు):**
మహారాష్ట్రలోని నాగ్పూర్లో దారుణం చోటు చేసుకుంది. ఓ ఆర్మీ అధికారి మద్యం మత్తులో కారు నడిపి 30 మందిని ఢీకొట్టాడు. హర్ష్పాల్ మహదేవ్ అనే ఆర్మీ అధికారి ఆదివారం రాత్రి 8.30 గంటలకు నాగర్ధాన్లోని దుర్గా చౌక్ నుంచి హమ్లాపురికి కారు బయలుదేరాడు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న అతని డ్రైవింగ్లో కారు నియంత్రణ కోల్పోయి 30 మంది పాదచారులను ఢీకొట్టింది. అనంతరం బోల్తాపడి.. పక్కనే ఉన్న కాలువలో పడిపోయింది. స్థానికులు హర్ష్పాల్ను కారులో నుంచి బయటకు తీసి నిర్లక్ష్యంగా కారు నడిపినందుకు బాధితుల బంధువులతో కలిసి చితకబాదారు. తీవ్రంగా దాడి చేయడంతో ఆర్మీ అధికారి ముఖంపై తీవ్ర గాయలయ్యాయి. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్మీడియాలో వైరల్గా మారాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని.. హర్ష్పాల్ను అదుపులోకి తీసుకున్నారు. అతడికి స్థానిక ప్రభుత్వాస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఘటనలో గాయపడిన వారికి కూడా వైద్యం అందిస్తున్నట్లు- పోలీసులు తెలిపారు. అస్సాంలోని సైన్యంలో సదరు వ్యక్తి పని చేస్తున్నట్లు- నాలుగు రోజుల సెలవుల్లో భాగంగా మహారాష్ట్రలోని స్వగ్రామం వచ్చినట్లు- పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు..



**నెల్లికుదురు వెలుతురు ఆగస్టు 4:**
మండలంలోని మునిగలవీడు అంగన్వాడి సెంటర్లో సోమవారం అంగన్వాడీ టీచర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో వేసిన చిత్రాలు ఆకర్షించాయి.తల్లిపాలపై బాలింతలకు అవగాహన కల్పించారు.చిన్నారులకు అన్నప్రాసన చేశారు.కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బొల్లెపల్లి వీరలక్ష్మి.బండ వెంకటమ్మ.ఎస్ కే జమాల్బి,కొమ్మనబొయిన మహతి,భూక్య సరోజిని ఈ అయాలు బాలింతలు పాల్గొన్నారు.

## నైనాలలో టీచర్స్ కొరత తీర్చాలి..

**- డిఇఓ ను కలిసిన జర్నలిస్ట్ అశోక్ వినతి**



**నెల్లికుదురు వెలుతురు ఆగస్టు 4:**
మండలంలోని నైనాల యుపిఎస్ లో టీచర్స్ కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ఉపాధ్యాయులను నియమించాలని సీనియర్ జర్నలిస్ట్ బొడ్డు అశోక్ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డీఈఓ రవీందర్ రెడ్డిని కలసి నైనాల ప్రభుత్వ పాఠశాల స్థితిగతులను వివరించారు. ఈసందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. పాఠశాలలో 109 మంది విద్యార్థులకు 5 గురు టీచర్లతో విద్యాబోధన కష్టంగా మారిందన్నారు.మరో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించి పాఠశాల విద్యాభివృద్ధిలో తమ వంతు సహకారం అందించాలని కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన డీఈవో త్వరలోనే ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## సొంతింటి కల సాకారం చేసిన ప్రజా ప్రభుత్వం..





**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 04**
మండలం ఉత్తటూర్ గ్రామానికి చెందిన ఆదిమల్ల ప్రతాప్ - సుజాత ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశం.ముఖ్య అతిథిగా హజరై ఇంటిని ప్రారంభించిన నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు.నకిరేకల్ నియోజకవర్గంలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం.ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులకు నూతన వస్త్రాలు సమర్పించి, కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం.

## కేంద్ర ప్రభుత్వం రామ్ రావ్ మహారాజ్ కు భారతరత్న ఇవ్వాలి

**- మహా రాష్ట్ర ఎమ్మెల్సీ ధర్మ గురు బాబు సింగ్ మహారాజ్ కు వినతిపత్రం అందజేసిన జైపాల్ నాయక్**

**మెదక్ వెలుతురు న్యూస్ ఆగస్టు 04 :**



బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం బాల బ్రహ్మచారి బంజారా లంబాడ శక్తిపీట్ జాతీయ అధ్యక్షులు శ్రీశ్రీశ్రీ సంత్ తపస్వి రామ్ రావ్ మహారాజ్ కు భారతదేశం తరపున వారికి భారతరత్న ఇవ్వాలని సోమవారం నాడు మహారాష్ట్ర ఎమ్మెల్సీ ధర్మ గురు బాబు సింగ్ మహారాజ్ గారికి గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జైపాల్ నాయక్ మాట్లాడుతూ.. భారతదేశంలోని 15 కోట్ల జనాభా గల బంజారాల ఆధ్యాత్మిక గురువు బంజారాలను సన్మార్గంలో నడిపించడానికి కృషి చేసిన గురువు బంజారాల జీవితాల్లో మార్పు కోసం ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టారని భారత దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని అన్ని గిరిజన తండాల్లో పర్యటిస్తూ దేవాలయాల నిర్మాణలకు కృషి చేస్తూ చెడు మార్గాల నుండి ఆధ్యాత్మిక భక్తి భావం వైపు మలిచి వారిని చదువుకునే విధంగా చైతన్యం తీసుకు వచ్చారని మత మార్పిడులను అరికట్టడం కోసం ఇలా ఎన్నో అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.ఐతే మహారాజ్ 85 సంవత్సరాలుగా ఆహారం లేకుండా ఫలహారం మీదనే ఉంటూ శివైక్యం చెందారన్నారు.కేంద్ర ప్రభుత్వం వారి సేవలను గుర్తించి భారతరత్న ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సభవత్ గణేష్,పవర్ శ్రీనివాస్ నాయక్,కాశీనాథ్,బన్సీ లాల్,గోపాల్ లు పాల్గొన్నారు.

# శ్రావణ శోభ.. బోనాల సంబురం

## శాస్త్రీయ దృక్పథానికి ఆధ్యాత్మిక మేళవింపు



**ఇనుగుర్తి / నెల్లికుదురు వెలుతురు ఆగస్టు 4:**
శ్రావణమాసం ఆరంభం నుంచి మాఘ మాసం మొదలయ్యే లోపు తెలంగాణ వ్యాప్తంగా ఓవైపు శ్రావణ శోభ మరోవైపు బోనాల పండుగ, ఆధ్యాత్మిక భావనలతో గ్రామాలు పట్టణాలు పులకిస్తాయి. తరతరాలుగా శ్రావణంలో ముత్యాలమ్మ తల్లి భక్తజన కోటితో పూజలందుకుంటుంది.బోనాల పండుగ నిర్వహించుకోవడానికి జిల్లాలోని అన్ని గ్రామాలలో ముహూర్తాలు నిర్ణయించుకుంటున్నారు. గత ఆదివారం జిల్లా కేంద్రం మహబూబాబాద్ లో బోనాల పండుగ జరుపుకోగా బుధవారం నుంచి వివిధ మండలాల్లో షురూ కానున్నాయి.ఈ దిశగా ప్రజలు సమాయత్తమవుతున్నారు.

*బోనాల పండుగ దండిగా చేసేటి!*

*భక్తకోటికి అండ దండ మాతల్లి!!*

*భయభక్తులను చూసి శరణు కోరిన యంత!*

*అభయ మొసగి బ్రోచు కల్పవల్లి!!*

అమ్మలగన్నయమ్మ, ముగ్గురమ్మల మూలపుటమ్మ, మేటి పెద్దమ్మ అయిన ఆ చల్లని తల్లిని మనసారా అర్చించి, నైవేద్యాలు అర్పించే పవిత్రమైన పండుగే బోనాల పండుగ. ఈ పండుగను అన్ని తరగతుల వారు,అన్ని ప్రాంతాలలో జరుపుకుంటారు. ఎక్కడెక్కడ ఏ విధంగా జరుపుకున్నప్పటికీ అందరికీ కావలసింది ఆ చల్లని తల్లి కరుణా కటాక్ష వీక్షణాలా క్కటే .హైదరాబాదులో ఆషాడ మాసంలో బోనాల పండుగ ఘనంగా జరుపుకోవడం విధితమే. శ్రావణమంతా నిండు ముత్తయిదువులతో,పసుపు పారాణిలతో,పట్టు వస్త్రాలతో,నోములతో, పేరంటాలతో ప్రతి ఇల్లు కళకళ లాడుతూ ఉంటుంది.



### శాస్త్రీయ దృక్పథానికి ఆధ్యాత్మిక మేళదింపు..

శ్రావణంలో వర్షాలు ఎక్కువగా పడుతుంటాయి. క్రిమి కీటకాలు ఎక్కువగా పెరుగుతాయి. పూర్వం కలరా, మసూచి,ఆటలమ్మ,రక్త విరోచనాలు,అమ్మ తల్లి,ప్రస్తుతం వైరల్ జ్వరాలు,డెంగ్యూ,మలేరియా, చికిన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు ఇబ్బందులకు గురవుతారు.సంబంధిత క్రిమి కీటకాలను నాశనం చేసి వ్యాధుల్ని అరికట్టడంలో వేప,పసుపు దివ్యమైన ఔషధాలుగా పరిగణిస్తారు. అందుకే బోనాలలో పసుపు అన్నం వండడం, ఇండ్లలోనూ,వాడల్లోనూ,అమ్మవారి దేవాలయాల్లోనూ వేప మండల తోరణాలు కట్టడం లాంటివి ఆచారంగా వస్తున్నాయి. వేప,పసుపు ఇక్కడ యాంటీబయటిక్స్ గా వాడుతాము. గతంలో నిరాక్షరాస్యులు ఎక్కువగా ఉండే రోజుల్లో ఏ శాస్త్రీయ విషయమైనా ఆధ్యాత్మిక దృష్టితో చెబితేనే అందరూ అత్యంత భక్తి శ్రద్ధలతో తూచా తప్పకుండా ఆచరించేవారు. ప్రతి ఊరిలో గ్రామ శివారులో నెలకొల్పిన గ్రామ దేవత సన్నిధిలో ఆ గ్రామ ప్రజలందరూ ఈ బోనాల పండుగని నిర్వహించడం ఇప్పటికీ ఆనవాయితీగా వస్తోంది. అంటే ఊరి పొలిమేరల్లో నే వ్యాధుల్ని వ్యాపింపజేసి, సూక్ష్మజీవుల్ని ఊరిలోకి చొరబడనీయకుండా చేసే ప్రక్రియ బోనాల పండుగ. వేప మండల ఆకులనుంచి చల్లని గాలిని ఆస్వాదించి ఆరోగ్యాన్ని పది కాలాలపాటు కాపాడుకోవడం అందరికీ శ్రేయోదాయకం. భక్తులు అమ్మవారికి సమర్పించే పసుపు కుంకాల రాశుల ప్రభావానికి దీర్ఘ రోగాలు సైతం నయమవడం ఒకటైతే, తిరిగి అవి విజృంభించకుండా అరికట్టడం కూడా జరుగుతుంది. ఈ సమయంలో ఈ సాంప్రదాయం లేని వారు కూడా అమ్మవారి దేవాలయాన్ని దర్శిస్తే ఈ సాంప్రదాయాన్ని ఆచరించిన ఫలితం దక్కుతుందనేది ప్రగాఢ నమ్మకం.(జర్నలిస్ట్ పంజాల వాసుదేవ)

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

**- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.**

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 04**
అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తాం. అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం నాడు రామన్నపేట మండలంలోని బాచ్చుపల, సూరారం, తుర్కపల్లి గ్రామంలో మంజూర్కైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట ఎంపీడీవో ఏ రాములు ఎస్సై డి నాగరాజు,సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి.మాజీ జెడ్పిటిసి పున్న లక్ష్మి జగన్మోహన్. మాజీ సర్పంచులు గంగుల వెంకటరాజిరెడ్డి, పూస బాల



నరసింహ, గుత్తా నరసింహారెడ్డి, బొక్క పురుషోత్తం రెడ్డి. మాజీ ఎంపీటీసీలు ఎండి రెహాన్, వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ద బోయిన వెంకటేశం, నాయకులు గోదాసు పృథ్వీరాజ్, మహమ్మద్ జమీరుద్దీన్, శివ నారాయణ, కొమ్ము శేఖర్,కేశ కిరణ్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని ప్రజలు అసహ్యించుకుంటున్నారు

**- బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రకాష్ రెడ్డి**

**- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెద్ద డ్రామా**

**- ఓటమి భయంతో స్థానిక సంస్థల ఎన్నికల కాలయాపన**

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతే ముఖ్యమంత్రి సీటుకు గండం తప్పదని భయంతో రేవంత్ రెడ్డి**

**- బై ఎలక్షన్ లో జూబ్లీహిల్స్ అసెంబ్లీ బిజెపి కైవసం**

**- తెలంగాణ ప్రజల చూపు బిజెపి వైపు అడుగడుగున నీరాజనాలు**



**దేవరకొండ వెలుతురు న్యూస్ ఆగస్టు 04:**
దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండల కేంద్రంలో ఇంటింటికి బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మండల పార్టీ అధ్యక్షులు సముద్రాలు నగేష్ స్థానిక బూత్ అధ్యక్షులు గజ్జ అభినవ్ ఆధ్వర్యంలో చింతపల్లి పట్టణంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి కార్యదర్శి డాక్టర్ సమ్మిడి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. చింతపల్లి పట్టణంలో గడప గడప తిరుగుతూ దేశంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల అభ్యున్నతికి,దేశ అభివృద్ధి గురించి చేస్తున్న ప్రయత్నాలను,పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది.ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిలబెట్టాలని ఏకైక లక్ష్యంతో బిజెపి పని చేస్తుందని ప్రభుత్వ ఫలాలు చివరి పేదవాడికి అందడమే మా లక్ష్యం అని ఆయన తెలిపారు. ఈ రాష్ట్రంలో ప్రజలు అవినీతి బి ఆర్ఎస్ పార్టీ పరిపాలనను అంతం చేయాలని ఏకైక లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలకు ఆకర్షితులై, అబద్దాలకోరు రేవంత్ రెడ్డి మాటలే తూటాలని నమ్మి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం జరిగిందని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం ప్రజలకు అర్థమై కాంగ్రెస్ చేతిలో మోసపోయామని గ్రహించి చేసిన తప్పును సరిచేసుకొనుటకు సిద్ధంగా ఉన్నారని బిజెపి పార్టీ నాయకులకు ప్రజల ఆదరణ చూస్తే స్పష్టంగా అర్థమవుతుందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గడపగడపకు వెళ్లి ప్రతి కుటుంబంలో సభ్యులను కలుస్తుంటే వారి బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయని ఎన్నో ఆశలతో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోకుండా ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నామని ప్రజలు ఆవేదన చెందుతున్నారని దీనికి ప్రత్యామ్నాయం బిజెపి ఒక్కటే అని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ముఖ్యంగా రైతాంగ వర్గంలో, నిరుద్యోగ యువకులలో, మేధావి వర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిపాలనపై వ్యతిరేకత ఉందని కాంగ్రెస్ పార్టీని ఈ రాష్ట్రంలో ఎవరు కూడా కాపాడలేరని ఆయన జోస్యం చెప్పారు. స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీ ఓటమి తప్పదని పార్టీ ఓడిపోతే తన ముఖ్యమంత్రి సీటుకు ఏసరు వస్తుందని గ్రహించిన రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రంలో అధిక శాతం ఉన్న బీసీలను 42 శాతం రిజర్వేషన్ పేరుతో మోసం చేస్తూ వివిధ రకాల జీ ఓ ల పేరుతో గత రెండు సంవత్సరాల నుండి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా చేయడం విడ్డూరంగా ఉందని ఆయన ధ్వజమెత్తారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీ సమాజం మీద ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న కేంద్రంపై నెపం నెట్టకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి చెప్పిన వృద్ధాప్య పింఛన్ పెంపు ఏమైందని,రైతు భరోసా పెంపు ఎక్కడ వెళ్లిందని, మహాలక్ష్మి పథకం ఎప్పుడు వస్తుందని, ఆడపిల్లలకు స్కూటీలు ఎప్పుడు తయారుచేస్తారు అని, రాష్ట్రంలో గ్యాస్ సబ్సిడీ ఏమైందని, ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థుల స్కాలర్షిప్లు ఎంతవరకు వచ్చాయని, నిరుద్యోగులకు మీరు కల్పిస్తామన్న ఉద్యోగాలు ఎక్కడికి వెళ్లాయని, వీటన్నిటికీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని ఆయన ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర బిజెపి నాయకులు తూటిపల్లి రవి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నముని రాములు, బీసీ మోర్చా రాష్ట్ర నాయకులు దావ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ఏన్నం శేఖర్, గొడుగు శ్రీనివాస్,శివర్ల రమేష్ కుక్కడపు రామకృష్ణ, మాజీ సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్,బీజేవైఎం నాయకులు గోడేటి మధు,వనం శేష కుమార్, కట్ట నరసింహ, క్రాంత్ రెడ్డి మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## హమ్మయ్య..తల్లీ బిడ్డ క్షేమం.!

**'108'సమయస్ఫూర్తి..ఇంటి వద్దనే కాన్పు**





**ఇనుగుర్తి వెలుతురు ఆగస్టు 4:**
స్థానిక 108 సిబ్బంది సమయ స్ఫూర్తితో ఇంటి వద్దనే సుఖప్రసవం జరిగి తల్లీ బిడ్డలు క్షేమంగా ఉన్న సంఘటన మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కోమటిపల్లి కి చెందిన సబిరెడ్డి మాధవికి సోమవారం ఉదయం పురుటి నొప్పులు రావడంతో ఆసుపత్రికి వెళ్లడానికి అంబులెన్స్ కోసం 108 కి కాల్ చేశారు.అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన కోమటిపల్లికి చేరుకున్నారు. మాధవికి పురిటి నొప్పులు ఎక్కువ య్యాయి. దీంతో 108 సిబ్బంది ఇఎంటి వీరన్న,పైలట్ శ్రీనులు సమయస్ఫూర్తితో వ్యవహరించి ఇంటి వద్దనే సుఖ ప్రసవం చేశారు.ఆడ శిశువు జన్మించింది.హమ్మయ్య తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారని అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం వైద్య పరీక్షల కోసం మానుకోట ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లారు.తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు.సరైన సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి హోమ్ డెలివరీ చేసిన 108 ఈఎంటి వీరన్న,పైలెట్ శ్రీనులకు మాధవి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపగా గ్రామస్తులు అభినందించారు.

## రామన్నపేటను నియోజకవర్గ సాధన సమితి కమిటీ ఆధ్వర్యంలో రామన్నపేట పట్టణ కేంద్రంలో సమీక్ష సమావేశం.




**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 04**
పట్టణ కేంద్రంలో సాధన సమితి కమిటీ అధ్యక్షుడు బోడ్డుపల్లి లింగయ్య ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షులు రెబ్బస్ రాములు మాట్లాడుతూ,రామన్నపేట ను నియోజకవర్గం గా ప్రకటించేంత వరకు అందరం కలిసి నిరంతరం పోరాడవలసిన అవసరం ఉంది, అన్నారు.రాబోయే రోజుల్లో సంతకాల సేకరణ కార్యక్రమం, మరియు నియోజకవర్గ సాధన ప్రచార ర్యాలీలు అన్ని జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందించడం ఎమ్మెల్యే ,ఎంపీ లకు మంత్రులకు, ముఖ్యమంత్రి , మరియు డిలిమిటేషన్ కమిటీ ని ప్రధానమంత్రి వరకు వాళ్ళను కలసి వినతి పత్రాలు అందజేస్తామని. ధర్నాలు రాస్తారోకో చెయ్యడానికి కూడా సిద్ధపడుతున్నామని. ఈ న్యాయమైన పోరాటం లో ప్రతి ఒక్కరూ పాల్గొని పోరాడి నియోజకవర్గం సాధించుకుందాం పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర రమేష్, నల్ల నరేందర్ వర్కాల గోపాల్, ఎం.డి ఫజల్, గంగాపురం యాదయ్య ,గడ్డం యాదగిరి, కునూరు కృష్ణ ఎర్ర బిక్షపతి, యదాసు లక్ష్మన్, రామోజు నర్సింహ్మ చారి, పెండెం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న 18 జయంతి ఉత్సవాలు

**- డిసిపికి ఆహ్వానం అందించిన జిల్లా అధ్యక్షుడు కప్పల రవికుమార్ గౌడ్**

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 04**




యాదాద్రి జిల్లా సర్వాయి పాపన్న మొదటి 18 జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని డిసిపి కి ఇన్విటేషన్ ఇవ్వడం జరిగింది. వారు తప్పకుండా హాజరవు తానని, హామీ ఇవ్వడం జరిగింది. డీసీపీని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్. అలియాస్ పరిటాల రవి జిల్లా ప్రధాన కార్యదర్శి పరకాల అంజయ్య గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల మల్లేష్ గౌడ్ భువనగిరి మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ మండల అధ్యక్షులు కట్టెకోల హనుమంత్ గౌడ్ ఆత్మకూర్ మండల ప్రధాన కార్యదర్శి రాగటి యాదగిరి గౌడ్. రామన్నపేట మండల కార్యదర్శి కోనూరు సుధాకర్ గౌడ్ పాల్గొనడం జరిగింది.

## కేతకి కేతకి సంగమేశ్వర స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు

**- మహారాష్ట్ర, కర్ణాటక, తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భారీగా తరలి వచ్చిన భక్తులు...**

**- దర్శనానికి 3 గంటల సమయం...**




**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 04:**
సంగారెడ్డి జిల్లా ఝరాసంగంలోని కేతకి సంగమేశ్వర స్వామి దర్శనానికి భక్తులు భారీగా హాజరయ్యారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు తెల్లవారుజామునే క్యూ లైన్లలో దర్శనానికి బారులు తీరారు. ఉదయం 4:30 నుంచి ప్రారంభమైన ధర్మ దర్శనానికి 3 గంటల సమయం పట్టింది. పార్వతీ సమేత స్వామివారికి మహారుద్రాభిషేకం, పంచామృత అభిషేకం, అలంకరణ, మంగళహారతులు నిర్వహించారు. అమృతగుండంలో పుణ్యస్నానాల అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు నారాయణఖేడ్ ప్రాంతంలో అబ్బెంద గ్రామానికి హంగిర్గా శంకర్ కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ చంద్రశేఖర్, కార్యనిర్వాహణాధికారి శివ రుద్రప్ప, స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

## పంట ఉత్పత్తుల మద్దతు ధర పెంపు

**- జిల్లా మార్కెటింగ్ అధికారి ఎండి.షహబుద్దీన్**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 04**
రైతు సంక్షేమంలో భాగంగా ఖరీఫ్ 2025–26 సీజన్కు గాను పంట ఉత్పత్తులపై కనీస మద్దతు ధరను పెంచడం జరిగిందని జిల్లా మార్కెటింగ్ అధికారి ఎండి.షహబుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. వరి సాధారణ రకానికి 2 వేల 369 రూపాయలు, గ్రేడ్ –ఎ రకానికి 2 వేల 389 రూపాయలు, జొన్నలు హైబ్రిడ్ రకానికి 3 వేల 699 రూపాయలు, మాల్దండి రకానికి 3 వేల 749 రూపాయలు, సజ్జలు 2 వేల 775 రూపాయలు, రాగులు 4 వేల 886 రూపాయలు, మొక్కజొన్న 2 వేల 400 రూపాయలు, కందులు 8 వేల రూపాయలు, పెసర్లు 8 వేల 768 రూపాయలు, మినుములు 7 వేల 800 రూపాయలు, పల్లికాయ 7 వేల 263 రూపాయలు, ప్రొద్దుతిరుగుడు గింజలు 7 వేల 721 రూపాయలు, సోయాబిన్ (ఎల్లో) 5 వేల 328 రూపాయలు, నువ్వులు 9 వేల 846 రూపాయలు, నైజర్ సీడ్ 9 వేల 537 రూపాయలు, పత్తి మధ్యరకం గింజ 7 వేల 710 రూపాయలు, పొడవు రకం గింజ 8 వేల 110 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. రైతులు ఈ విషయాన్ని గమనించి తమ పంట ఉత్పత్తులను ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని కనీస మద్దతు ధర పొందాలని తెలిపారు.

## ఆరోగ్యవంతమైన సమాజానికి తల్లిపాలు దోహదం

**- శిశువు పుట్టిన దగ్గర నుంచి రెండేళ్ల వయస్సు వరకు తల్లిపాలు పట్టించాలి...**

**- తల్లిపాలు బిడ్డ మానసిక, శారీరకంగా ఎదుగులకు ఉపయోగపడతాయి..**

**- ఐసీడీసీ సూపర్వైజర్ సద్గుణ...**




**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 04:**
ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు దోహదపడతాయని ఐసీడీసీ సూపర్వైజర్ సద్గుణ అన్నారు.తల్లి పాల వారోత్సవాల కార్యక్రమంలో సోమవారం మొగుడంపల్లి మండలంలో అంగన్వాడి టీచర్ ఎస్.తుల్జమ్మ ఆధ్యక్షతన అంగన్వాడి సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. శిశువు పుట్టిన దగ్గర నుంచి రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు పట్టించాలన్నారు. తల్లిపాలు బిడ్డ మానసిక, శారీరకంగా ఎదుగులకు ఉపయోగపడతాయన్నారు. చాలా మంది తల్లులు పిల్లలకు తేనె, నీళ్లు వంటివి పడుతుంటారని, అలా చేయడం వల్ల బిడ్డ అనారోగ్యానికి గురవుతారన్నారు. రెండేళ్ల నుంచి బిడ్డకు అనుబంధ పోషకాహారాన్ని అందించాలని సూపర్వైజర్ సద్గుణ పేర్కొన్నారు. అనంతరం అంగన్వాడీ సెంటర్ పరిధిలోని గర్భిణులకు మంగళవారం సీమంతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వరూప,ప్రవీణ, అంగన్వాడి టీచర్ తుల్జమ్మ, ఆశ వర్కర్లు యశోద, ప్రకృత, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కి భారీ షాక్

**- మాజీ జెడ్పిటిసి రాంబాబు, బంగారు రాజు కాంగ్రెస్ పార్టీలో చేరిక**



**వెలుతురు న్యూస్, అచ్చంపేట/ పదర ఆగస్టు 4:**
నాగర్ కర్నూల్ జిల్లా పదర మండల యువ నాయకుడు,మాజీ జెడ్పిటిసి రాంబాబు నాయక్, బిఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రం నరసింహ (బంగారు రాజు ) తో పాటు ఆ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని మాజీ జెడ్పిటిసి రాంబాబు నాయక్ అన్నారు.వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి రాంబాబు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అచ్చంపేట నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మి స్థానిక నాయకుడు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ బాటలో పయనించాలని నిశ్చయించుకుని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం పార్టీ అభివృద్ధికి కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాలనుసారంగా ఈ ప్రాంత అభివృద్ధికై వచ్చే స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వారు కార్యకర్తలకు ప్రజలకు హామీ ఇచ్చారు.

## ప్రతి ఒక్కరు ధర్మం వైపు నడవండి...!

**- దత్తగిరిలో శ్రావణ సందడి...**

**- శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్యశిఖామణి అవధూతగిరి మహారాజ్, సిద్దేశ్వరానందగిరి మహారాజ్...**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 04:**
ప్రతి ఒక్కరూ ధర్మం వైపు నడుస్తూ మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్యశిఖామణి అవధూతగిరి మహారాజ్, సిద్దేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. శ్రావణ మాసం సందర్భంగా ఆశ్రమంలో ఉదయం నాదస్వరం, గణపతి పూజ, గోపూజ, వేద పారాయణం నిర్వహించారు. జ్యోతిర్లింగాలకు నిత్యం రుద్రాభిషేకం, సహస్రబిల్వార్చన, ఇష్టలింగ పూజ, బసవ స్తోత్రం, భజన సంకీర్తన కార్యక్రమాలు నిత్యం కొనసాగుతున్నాయి. తెలుగు రాష్ట్రాల భక్తులతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక భక్తులు హాజరై పూజలు నిర్వహించారు. వేద విద్యార్థులు నిర్వహిస్తున్న వేద పారాయణంతో ఆశ్రమ పరిసరాలు వేద మంత్రాలకు ప్రతిధ్వనిస్తున్నాయి. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతులు భక్తులకు ప్రవచనామృతం అందించారు. శ్రవణం అంటే వినడమని, ప్రతి ఒక్కరూ మహర్షులు, పీఠాధిపతులు చెప్పేది శ్రద్ధగా విని ధర్మం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. కాగా ఆశ్రమ ఉత్తర పీఠాధిపతి సిద్దేశ్వరానందగిరి మహారాజ్



అర్ధచాతుర్మాస దీక్ష కొనసాగుతోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, ఆనందగిరి మాత, నందినీశ్రీగిరి, వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సేవలు ప్రజలు వినియోగించుకోవాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 04**
ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బందిని నియమించి అవసరమైన మందులను అందుబాటులో ఉంచి అందిస్తున్న మెరుగైన వైద్య సేవలు ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. నస్పూర్ మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం, మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలను సందర్శించి వంటశాల, మూత్రశాలలు, తరగతి గదులు, హాజరు పట్టికలు, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించుకోవాలని తెలిపారు. వర్షాకాలం అయినందున వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత ఎంతో అవసరమని, విద్యార్థులు ఆహారం, త్రాగునీరు తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రపరుచుకోవాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాలను తెలుసుకున్నారు. మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు పాఠ్యంశ బోధించి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం




**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 04 :**
నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి.. పెద్ద శంకరంపేట్.. భారతీయ జనతా పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి అన్నారు... సోమవారం పెద్ద శంకరంపేట లో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు.. అన్ని వర్గాల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నారాయణఖేడ్ ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్.. మండల బిజెపి పూర్వ అధ్యక్షుడు కోణం విట్టల్.. సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పత్రి రామకృష్ణ.. బిజేవైఎం అధ్యక్షుడు బొగుడాల కృష్ణ.. ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ. నాయకులు అనిల్ కుమార్ రాజు సురేష్ తదితరులు పాల్గొన్నారు..

### బీజేఎల్పి ఉపనేత, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్న అభిమానులు



**ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 04:**
బీజేఎల్పి ఉపనేత, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ జన్మదిన వేడుకలను సోమవారం ఆ పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు, పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వద్ద సందడి నెలకొంది. ఈ మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్ కేక్ కట్ చేశారు. అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఎమ్మెల్యే పై అభిమానం చాటుకున్నారు. సుమారు 542 కు మందికి పైగా రక్తదానం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ చేస్తున్న కృషి అభినందనీయమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అన్నారు. ప్రజల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడుతున్నారన్నారు. ఇంకా రక్తదాన శిబిరం నడుస్తుంది...

## జహీరాబాద్ లో సిపిఎం నాయకుల బస్తీ బాట ప్రారంభం

**- రహ్మత్ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో నీటి సమస్య తీర్చాలి...**

**- రహ్మత్ నగర్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కు అంగన్వాడీ, బస్తీ దవాఖాన మంజూరు చేయాలి...**

**- ఇళ్ళు నిర్మించుకుని, పట్టాలున్న వారికి ఇంటి నెంబర్ ఇవ్వాలి...**

**- సిపిఎం బస్తీ బాటలో ప్రజల వినతి...**





**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 04:**
క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించదంలో పాలకులు అధికారులు పట్టించుకోవడం లేదని, ప్రజలు సమస్యలతో సతమతమవుతున్న సమస్యల పరిష్కరించడానికి ప్రభుత్వం అధికారులు చొరవ చూపకపోవడం సమస్యల పరిష్కారానికి ముందుకు రాకపోవడం సరైనది కాదని సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు మహిపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం బస్తి బాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని రహమత్ నగర్ కాలనీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిసరాలను పరిశీలించి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం గాలి వదలడం సరైనది కాదని, మురికి కాలువలు రోడ్ల సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రత్యేకించి రహమత్ నగర్ రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో అత్యవసర పరిస్థితుల్లో వెళ్లడానికి కూడా హాస్పిటల్ వెళ్లడానికి కూడా ఇబ్బందికరంగా మారిందని రాత్రి అయితే పెద్ద ఎత్తున ఇబ్బందులు గురవుతున్నారని కొంచెం వర్షం పడ్డ కూడా నడిచే పరిస్థితి లేదనే ఆటోలు కూడా బొల్తపడుతు న్నాయని, రహమత్ నగర్ డబల్ బెడ్ రూమ్ లలో వందలాది మంది కుటుంబాలు జీవిస్తున్నారని అక్కడ బస్తీ దవాఖాన, అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రోడ్లు మురికి కాలువల సమస్య పరిష్కరించాలని ఇల్లు నిర్మించుకొని పట్టా సర్టిఫికెట్లు ఉన్నవారికి ఇంటి నెంబర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సలీముద్దీన్, ముత్తబీర్, బాల్ రాజ్, నరేష్, కిరణ్, భార్గవ్, తేజ, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ రోడ్డు ఆక్రమణకు గురి...!

**- రోడ్డును ఆక్రమించిన వ్యక్తికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి...**

**- కలెక్టరేట్లో ప్రజా వాణిలో ఫిర్యాదు చేసిన ఆనెగుంట కు చెందిన గొల్ల క్రిష్ణ మూర్తి...**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 04:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం ఆనెగుంట పరిధిలో పంచాయతీ రోడ్డుపై పక్కనున్న వ్యక్తి గొల్ల పండరి తండ్రి నాగన్న గ్రామము ఆనెగుంట మండలం జహీరాబాద్ అక్రమంగా నిర్మాణం చేపట్టారు. ఇది పూర్తిగా గ్రామ కంఠము యొక్క రోడ్డు అయినప్పటికీ సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి ఎంపీడీఓ, ఆర్డీవో, డిపివో లకు ఫిర్యాదు చేసినట్టు ఇప్పటివరకు ఆయనపై ఎలాంటి చర్యలు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై ప్రశ్నించగా... పంచాయతీ కార్యదర్శి సమాదానం ఇస్తూ "మీ ఊళ్లో చాలామంది ఇల్లు ఇలానే కట్టారుగా, ఇంకా చాలామంది కడుతున్నారని తెలిపారు. పై విషయంపై మేము ఫిర్యాది చేసిన మాకే నోటీసులు జారీ చేశారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేసాడు. ఇట్టి విషయమై ఎంపీడీఓ ని సంప్రదించగా మీరు మీరు ఏమైనా చేసుకుండి మాకు సంబంధం లేదు అని నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారని తెలిపారు. జేసీబీతో గుంతలు తీయడానికి ప్రయతించిన ప్రతి సారి పని ఆపే ప్రయత్నం చేసినప్పుడు పండరి, ఆయన భార్య మా కుటుంబ సభ్యులను దూషించారని ఆరోపించారు. కార్యదర్శి మాకు ఇల్లు కట్టుకోమన్నారు మీరు ఏం చేస్తారో చేసుకోండి అని నోటికొచ్చినట్లు బూతు మాటలు తిట్టినారని తెలిపారు. మాకు ఇచ్చిన నోటీసుకి నా సమాధానం వ్రాత పూర్వకంగా ఇస్తే తీసుకోలేదు మరుసటి రోజు వారు నన్ను ఒప్పుకోమని ఒత్తిడి చేసినారని తెలిపారు. ఈ రోడ్ మా ఇంటికి వెళ్లే ఏకైక దారి. ఇది మూసేస్తే మేము ఇంటికి వెళ్లలేం ఆటో కార్ వెళ్ళడానికి స్థలం ఉండదు కావునా వెంటనే అక్రమ నిర్మాణాన్ని ఆపించండి పంచాయతీ రోడ్పై కబ్జాచేయడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తిపై చర్య తీసుకుని పంచాయతీ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్ ఎంపీవో తదితరు అధికారులపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఈ విషయాన్ని అత్యవసరంగా పరిశీలించి మాకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంగారెడ్డిలోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజా వాణి లో ఫిర్యాదు చేసినట్లు ఆనెగుంట కు చెందిన గొల్ల క్రిష్ణ మూర్తి తెలిపారు.

# అన్ని రోగాలకు ఆయిలే కారణం

- మునుగోడు నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం మాకు ముఖ్యం
- కల్తీ నూనె, కల్తీ పాలు, కల్తీ పదార్థాలు మునుగోడు లో ఉండొద్దు
- స్వీట్ షాప్ లో వాడుతున్న నూనెను పరిశీలించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు వెలుతురు ఆగస్టు 04:**

మునుగోడు పట్టణంలో పలు షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు గౌరవమును కూడా శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి స్వీట్ షాప్ లోకి వెళ్లి సమోసాల తయారీ స్వీట్ల తయారీకి ఎటువంటి నూనె వాడుతున్నారని నూనె ప్యాకెట్లను పరిశీలించారు.. అవి ఎక్కడ నుండి తీసుకొస్తున్నారు ఎన్నిసార్లు వాడుతున్నారు రీసైకిలింగ్ చేస్తున్నారా విషయాలను అడిగి తెలుసుకున్నారు.. ప్రతి షాపులో కల్తీ పాలు కల్తీ పదార్థాలు కల్తీ నూనెలు విక్రయిస్తున్నారని విషయాలకు సంబంధించి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని స్థానిక అధికారులను ఆదేశించారు... కల్తీ పదార్థాల వల్ల ప్రజలందరూ అనారోగ్యాల పాలవుతున్నారని 90 శాతం రోగాలకు కల్తీనే ప్రధాన కారణమని కల్తీనిని నిర్మూలించాల్సిన అవసరం బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు...



**పూలమ్మితే ఎంత వస్తుంది, చాయ్ వ్యాపారం బాగా నడుస్తుందా అంటూ స్థానికుల జీవనశైలి పరిశీలన**

మునుగోడు పట్టణంలో ని అంబేద్కర్ చౌరస్తాలో మార్నింగ్ వాక్ చేస్తూ కొంతసేపు హడావుడి చేశారు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి రాజస్థాన్ టీ స్టాల్ వద్ద ఆగి స్థానికులతో కలిసి టీ తాగారు.. చాయిలో ఎటువంటి పాలు వాడుతున్నారు టీ పౌడర్ ఎక్కడినుండి తీసుకొస్తున్నారు చాయ్ వ్యాపారం ఎలా నడుస్తుందనే విషయాలపై ఆరా తీశారు.. స్వయంగా కార్యకర్తలకు టీ అందించారు.. పక్కన పూలమ్మే యువతి వద్దకు వెళ్లి ప్రతిరోజు పూలమ్మితే ఎంత వస్తుందని అమ్మ నాన్న ఏం చేస్తారని వాళ్ళ జీవనశైలిని పరిశీలించారు.. ప్రభుత్వం మెస్ చార్జీలను పెంచింది విద్యార్థుల నోటికాడి బువ్వ విషయంలో నిర్లక్ష్యం చేయొద్దు

# శారీరక మానసిక ఎదుగుదలతో భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే గురుతర బాధ్యత హాస్టల్ వార్డెన్స్ పై ఉంది

- ఆహారం నాణ్యత విషయంలో జాగ్రత్తగా ఉండాలి
- విద్యార్థుల ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండండి
- హాస్టల్ వార్డెన్ ల సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు వెలుతురు ఆగస్టు 04:**

ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ వసతి గృహాలలో ఉండే విద్యార్థిని విద్యార్థుల మానసిక శారీరక ఎదుగుదలకు ప్రతి ఒక్క హాస్టల్ వార్డెన్ కంగన బద్ధులై పని చేయాలన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ బీసీ ఎస్టీ వసతి గృహాల వార్డెన్ లతో మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.. వసతి గృహాల భవనాల పరిస్థితి, మౌలిక సదుపాయాల స్థితి, విద్యార్థిని విద్యార్థుల సంఖ్య, విద్యార్థుల ఆహారం, ఆరోగ్యం, విద్యార్థుల మానసిక శారీరక ఎదుగుదలకు సంబంధించిన అంశాలపై చర్చించారు... విద్యార్థుల శారీరక మానసిక ఎదుగుదలకు నాణ్యమైన ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచిన తర్వాత ఆహారం నాణ్యత విషయంలో రాజీ పడొద్దన్నారు.. భవిష్యత్ తరాలను తయారు చేసే గురుతర బాధ్యత వసతిగృహాల వార్డులపై ఉందని ప్రతి అధికారి గుండె మీద చేయి వేసుకుని ఆత్మ విమర్శ చేసుకొని కమిట్మెంట్తో పని చేయాలని సూచించారు. ప్రతి హాస్టల్లో ఎదుర్కొంటున్న సమస్యలను వార్డెన్ ల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రాధాన్యత పనుల వారీగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.. ప్రభుత్వం తరఫున మంజూరు చేయించి చేసే పనులతో పాటు, సత్వరం ఉపయోగంలోకి వచ్చే పనులను చేయిస్తానన్నారు.. మొదటి ప్రాధాన్యత పనుల్లో త్రాగునీరు టాయిలెట్స్, డ్రైనేజీ సిస్టం, దోమలు రాకుండా మెష్ లు సరిగ్గా లేనిచోట వెంటనే కల్పిస్తామన్నారు.. హాస్టల్ విద్యార్థులకు ఎటువంటి సమస్య ఉన్న డైరెక్ట్ గా నాకు గాని నా సిబ్బందికి గాని ఫోన్ చేసి సహాయం తీసుకోమన్నారు... విద్యార్థుల ఆరోగ్య మిషన్లో అప్రమత్తంగా ఉండాలని తరచుగా విద్యార్థులకు హెల్త్ చెకప్ లు చేయించాలని సూచించారు.. ప్రతి విద్యార్థికి సి బి పి(Complete Blood Picture) పరీక్షలు నిర్వహించి ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిశీలించాలన్నారు.. ప్రతి మూడు నెలలకు ఒకసారి విద్యార్థిని విద్యార్థుల బరువును చూడాలని ఎదిగే వయసు కావడం వల్ల సరిపడా నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు... ఈ సమీక్ష సమావేశంలో మునుగోడు మండలంలోని ఎస్సీ, బీసీ బాయ్స్ హాస్టల్స్, బీసీ గర్ల్స్ హాస్టల్, చండూరు మండలంలోని ఎస్సీ బీసీ బాయ్స్ హాస్టల్స్, ఎస్సీ గర్ల్స్ హాస్టల్, నాంపల్లి మండలంలోని ఎస్సీ బాయ్స్ ఎస్ సి గర్ల్స్ హాస్టల్స్, గట్టుప్పల్ మండలంలోని ఎస్టీ బాయ్స్ హాస్టల్, మర్రిగూడ మండలంలోని ఎస్టీ ఎస్సీ బీసీ బాయ్స్ హాస్టల్ల వార్డెన్లు పాల్గొన్నారు..

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో తాత్కాలిక సిబ్బంది నియామకానికి దరఖాస్తులు స్వీకరణ

- ప్రధానోపాధ్యాయులు పట్లూరి లక్ష్మణ్



**మెదక్ తూప్రాన్ వెలుతురు న్యూస్ ఆగస్టు 04:**

ప్రాథమిక పాఠశాల తూప్రాన్ లో ముందస్తు ప్రాథమిక (Pre-Primary) విభాగం ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులు (Pre-Primary Section) ప్రారంభించబడతాయని ఈ తరగతులు నాలుగు సంవత్సరాల పైబడి పిల్లల కోసం స్వాతంత్ర్య దినోత్సవం 15-08-2025 నుండి నిర్వహించబడతాయని ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ తరగతుల నిర్వహణకు తాత్కాలిక ప్రాతిపదికన సిబ్బంది నియామకం జరుగుతుందని అట్టి నియామకానికి సంబంధించి ఉద్యోగ వివరాలు అర్హతలు తెలిపారు. 1. ఇన్స్ట్రక్టర్ (Instructor):అర్హత:ఇంటర్ (10o2) / ఈసీసీఈ (Early Childhood Care and Education) / ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డి.ఎడ్. గౌరవ వేతనం: 8000/- నెలకు ఇవ్వబడుతుందని కాలవ్యవధి 10 నెలలు అనీ అలాగే 2. ఆయా (Aaya):అర్హత: కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని వారికి గౌరవ వేతనం: 6000/- నెలకు ఇవ్వబడుతుందని కాలవ్యవధి 10 నెలలు ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఈనెల 05-08-2025 నుంచి 09-08-2025 వరకు అభ్యర్థులు సంబంధిత అర్హత పత్రాలు ఆధార్ కార్డు, జనన ధృవీకరణ పత్రం మరియు మొబైల్ నంబర్తో పాటు పాఠశాల కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. వివరాల కోసం తూప్రాన్ మండలం పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సంప్రదించాలని అలాగే ఈ నియామకాలు పూర్తిగా తాత్కాలిక పద్ధతి ద్వారా ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారమే అమలులోకి తీసుకొనబడతాయని మీడియా ద్వారా తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కుమార దీపక్





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 04**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించే విధంగా సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు ప్రజలు మున్సిపాలిటీ లోని 2వ వార్డులో గల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా కాకుండా కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి సమీకృత కూరగాయల మార్కెట్లో లక్కీ డ్రా పద్ధతి ద్వారా ఎంపికైన దుకాణ లబ్ధిదారులు తమ దరఖాస్తులో లక్కీ డ్రా ద్వారా ఎంపికైన లబ్దిదారులకు అలాట్మెంట్ లెటర్ ఇచ్చి షాపు లీజు అగ్రిమెంట్ చేయాలని కోరారు. విద్యార్థి జన సమితి ప్రతినిధి బచ్చలి ప్రవీణ్ కుమార్ తన దరఖాస్తులో మందమర్రి మండలం పొన్నారం గ్రామంలోని వసతి గృహాన్ని అందుబాటులోకి తెచ్చి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. హాజీపూర్ మండలం గుడిపేట, ఆర్ & ఆర్ కాలనీవాసులు ఎల్లంపల్లి ప్రాజెక్టులో ముంపుకు గురైన వారికి పునరావాసంలో భాగంగా గ్రామ అభివృద్ధి కొరకు కేటాయించిన భూమిని కొందరు అక్రమంగా ఆక్రమిస్తున్నారని, ప్రజా ప్రయోజనార్థం కేటాయించబడిన భూమిని కాపాడాలని కోరారు. జైపూర్ మండల కేంద్రానికి చెందిన సహెరాబాను తనకు ఇంటి స్థలం ఉందని ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపచేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం సబ్బెపెల్లి గ్రామానికి చెందిన గెడ మారు, తన కుటుంబ సభ్యులు గ్రామ శివారులో గల తమ భూమిలో తాతల నుండి సాగు చేసుకుంటున్నామని, ఇప్పుడు కొందరు తమను భూమిలోకి రానివ్వకుండా అడ్డుకుని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఈ విషయమై విచారించి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు పట్టణం లోని కుమ్మరిబొగుడ ప్రాంతానికి చెందిన సర్వర్ ఉన్నిసాబేగం తనకు రావలసిన వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమిని మండలం సికినం గ్రామానికి చెందిన గాదె పోశక్క తనకు గల భూమి పట్టా పాస్ పుస్తకంలో తక్కువ విస్తీర్ణం నమోదు అయిందని, మిగిలిన భూమి వేరే వారి పేరిట నమోదు అయిందని, ఈ పొరపాటున సవరించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం షెట్పల్లి గ్రామానికి చెందిన చింతల అర్జయ్య గ్రామ శివారులో తనకు గల భూమిలో కొందరు దౌర్జన్యంగా చొరబడి భూమిని దున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండల కేంద్రానికి చెందిన కొరివి కత్తెరసాల తాను మరో ఇద్దరితో కలిసి భూమి కొనుగోలు చేశానని, వారిలో ఒకరు చనిపోవడంతో మొత్తం భూమిని తమకు తెలియకుండా విక్రయించారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉచిత వైద్యం అందించడమే లక్ష్యం

- గ్రామ గ్రామాన సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నాం :
- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి






**వెలుతురు, కల్వకుర్తి ఆగస్టు 04 :**

నియోజకవర్గంలోని ప్రజల కు ప్రాథమిక ఆరోగ్య వైద్య సేవలు అందించడమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేంద ర్ రెడ్డి అన్నారు. సోమవారం వెల్దండ మండల కేంద్రం ఐక్యత ఫౌండే షన్ కార్యాలయంలో సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ లను ఉద్దేశించి కల్వకుర్తి, వెల్దండ, చారకొండ పత్రికా విలేకర సమావేశం నిర్వహిం చారు. ఈ సమా వేశానికి హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ కల్వకుర్తి నియో జకవర్గం ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో గ్రామ గ్రామాన ప్రజల ఆరోగ్యం కొరకు హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ హెల్త్ క్యాంపులో ప్రజల ఆరోగ్యం బీపీ,షుగర్, థైరాయిడ్, కీళ్ల నొప్పులు, కామెర్లు, సిబిసి, లాంటి పరీక్షలు చేసి వ్యాధులను గుర్తించి వాటిని అడ్డుకుని మొదటి దశలోనే వ్యాధిగ్రస్తున పడకుండా సూచనలు, సలహాలు ఇస్తూ ముందుకు వెళ్తామని అందుకుగాను వన్ మేడి హబ్-మొబైల్ సేవల ద్వారా ఐక్యత ఫౌండేషన్ ఉచిత సేవలు అందించను న్నామని వివరించారు. ఈ హెల్త్ క్యాంపు ద్వారా మొబైల్ యూ నిట్(బస్సు) ఆధు నాతన టెక్నాలజీ తో రూపొందించిన వన్ మెడి హబ్ మొబైల్ యూనిట్ ద్వారా ఒక గంట లో 150 పైగా పరీక్షలు నిర్వహించే సామర్థ్యంతో డిజైన్ చేయడం జరి గిందని,ముఖ్యంగా ఆరోగ్యానికి సం బంధించిన పరీక్షలు చాలా ఖర్చుతో కూడుకున్న ప్రక్రియ అని,ఖర్చుకి వెనకడుగు వేస్తూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మారుమూల గ్రామ ప్రజలకు దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమంతో ముందుకు వెళు తున్నామని స్పష్టం చేశారు. ముఖ్యంగా లివర్ కి సంబంధించి బిలిరుబిన్, కిడ్నీలకు సంబంధించి క్రియాటిన్, గుండెకు సంబంధించి కొలెస్ట్రాల్, కాల్షియం, యూరియా, షుగర్ మొదలగు టెస్ట్ లను ఉచి తంగా మారుమూల గ్రామాల ప్రజల కు అందించి, వారికి అవగాహన కల్పించడం ముఖ్య లక్ష్యం అని వారు తెలియజేశారు.

**ఈ నెల 6న మొదటి హెల్త్ క్యాంప్**

కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగ ల్ మండలం మేడిగడ్డ తండాలో ఈ నెల 6వ తేదీన బుధవారం రోజున మొదటి హెల్త్ క్యాంపు ప్రారంభిం చబోతున్నామని మండల ప్రజలు ఈ యొక్క క్యాంపు సద్వినియోగ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో వన్ మెడి హబ్ ఫౌండర్ సంతోష్ కుమార్, వెల్దండ మండల సీనియర్ నాయకులు, ఐక్యత ఫౌం డేషన్ సభ్యులు, తదితరులు హాజ రుకావాలని తెలిపారు.

# జీవవైవిద్యానికి ఆలవాలం చెరువులు

- చెరువులు నిండుగా ఉంటే జీవజాతులు సంతోషంగా ఉంటాయి
- చెరువులను కబ్జా చేస్తే ఊరుకునేది లేదు
- కబ్జాలను పరిశీలించడానికి కంప చెట్లలో ప్రయాణం
- బ్రాహ్మణ వెల్లంల రిజర్వాయర్ నుండి లింకు కాలువల ద్వారా అన్ని చెరువులు నింపే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం
- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి







**మునుగోడు వెలుతురు ఆగస్టు 04:**

మునుగోడు నియోజకవర్గంలో చెరువు లను కబ్జా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చెరువులు నిండుగా ఉంటే జీవజాతులు సంతోషంగా ఉంటాయని జీవజాతులన్నీ ఉన్నచోట జీవై వైవిధ్యం ఉట్టి పడుతుందన్నారు... సోమవారం ఉదయం మునుగోడు పట్టణాన్ని అనుకొని ఉన్న పెద్ద చెరువును మార్నింగ్ వాక్ చేసుకుంటూ పరిశీలించారు.. 395 ఎకరాలు ఉన్న మునుగోడు పెద్ద చెరువు మొత్తం కబ్జాకు గురైందని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగ పెద్ద చెరువును, చెరువు కట్ట ను, అలుగు ను పరిశీలించారు.. తహసిల్దారు, సర్వేయర్ స్థానిక ఎంపీడీవోలతో కలిసి కట్ట మీదే రెవెన్యూ మ్యాప్ ను పరిశీలించారు... రెవిన్యూ రికార్డుల ప్రకారం రెవెన్యూ మ్యాప్ ప్రకారం చేపట్టాల్సిన పనులను అధికారులకు సూచించారు... మొత్తంగా ఎంగేజ్మెంట్ సర్వే నిర్వహించి చెరువు కబ్జాకు గురైతే ఆ కబ్జా చేసిన వారికి నోటీసులు పంపించి చెరువు బార్డర్స్ ఫిట్ చేయాలన్నారు.. చెరువు కట్టను స్ట్రెంతెన్ చేసి వెడల్పు చేయాలన్నారు.. చెరువు లోపలి భాగం వరకు లోతుగా మట్టిని తొలగించి చెరువు నిండుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.. రాబోయే కాలంలో చెరువులను సుందరీకరణ చేస్తామని నల్గొండ రోడ్డు నుండి నార్కెట్పల్లి రోడ్డు వరకు కట్టమీదగా రోడ్డు వెడల్పు పనులు కూడా చేపడుతామని అన్నారు.. చెరువు ల్యాండ్ తో పాటు ఎఫ్టిఎల్ ల్యాండ్ ఎంత ఉంది అనేది కూడా నివేదిక సమర్పించాలని స్థానిక తాసిల్దార్ కి ఆదేశించారు.. ఈ పరిశీలనలో స్థానిక నాయకులతో పాటు మునుగోడు ఇన్చార్జి తహసిల్దార్ నరేష్, మునుగోడు ఇన్చార్జి ఎంపీడీవో విజయభాస్కర్, నీటిపారుదల శాఖ డి ఈ ప్రేమ్ కుమార్, సర్వేయర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు...

# శుద్ధి చేసిన తాగునీటిని ప్రతీ గడపకు అందించాలి

**మునుగోడు నియోజకవర్గానికి 70 ఎమ్ ఎల్ డి అవసరం**

**లింగోటం నుండి 70 ఎమ్ ఎల్ డి తీసుకునేలా ప్రణాళిక**

**ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ పని పట్ల నిబద్ధత ఉన్న అధికారులే ఇక్కడ ఉండండి, టైం పాస్ చేసే అధికారులు ఇక్కడ ఉండొద్దు**

**ఇకనుండి ప్రతినెల తాగునీటి సరఫరా పైన సమీక్ష నిర్వహిస్తా**

**మిషన్ భగీరథ అధికారుల సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**మునుగోడు వెలుతురు ఆగస్టు 04:**

మునుగోడు నియోజకవర్గానికి సరిపడా శుద్ధిచేసిన త్రాగునీరు అందించాలంటే లింగోటం నుండి 70 ఎంఎల్డి నీటిని తీసుకోవాలన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రస్తుతం లింగోటం వద్ద 70%ఎశ్రీఒ% నీరు లభిస్తున్నప్పటికీ దేవరకొండ నియోజకవర్గం కూడా ఇక్కడినుండే తాగునీటి సరఫరా అవుతుంది.. అయితే దేవరకొండ నియోజకవర్గానికి ప్రత్యేకంగా 50 mld నీటిని అందించే విధంగా నీటి శుద్ధి ప్లాంట్లను నిర్మిస్తేనే ఇది సాధ్యమవుతుందన్నారు.. చౌటుప్పల్ మున్సిపాలిటీలో ప్రభుత్వ లెక్కల కంటే అత్యధికంగా జనాభా నివసిస్తున్నారని పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రస్తుతం మిషన్ భగీరథ నీరు సరిపోవడం లేదన్నారు.. చౌటుప్పల్ మున్సిపాలిటీ నారాయణపూర్ మండలాలకు ప్రతిరోజు సరిపడా శుద్ధి చేసిన తాగునీటి అందించాలంటే లింగోటం నుండి 70%ఎశ్రీఒ% నీటిని తీసుకోవాల్సి ఉంటుందన్నారు.. కాంటూరు రేఖల ప్రకారం లింగోటం నుండి అందించడం తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదని అన్నారు.. గ్రామాలలో శుద్ధిచేసిన మిషన్ భగీరథ నీరు అందించాల్సిన బాధ్యత మిషన్ భగీరథ అధికారులపైనే ఉందని.. బోర్ వాటర్, మిషన్ భగీరథ వాటర్ వేర్వేరు పైపులైన్ల ద్వారా అందించాలన్నారు.. గ్రామాలలో నీటి సరఫరా ఎలా ఉంది, మిషన్ భగీరథ నీటికి ప్రత్యేకమైన వాటర్ ట్యాంకులు ఉన్నాయా లేవా, మిషన్ భగీరథ నీరు ప్రతి నివాసానికి పంపిణీ చేసే విధంగా ప్రపోజెన్సు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు... నీరే మనిషికి జీవనాధారం అని శుద్ధి చేయని నీటిని తాగడం వల్ల ప్రజలు 90% రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మనిషి తక్కువ తిని ఎక్కువ నీరు తాగితేనే ఆరోగ్యంగా ఉంటారని ఎక్కువ నీరు తాగాలంటే మిషన్ అధికారులు బాగా పనిచేయాలని చురకలు అంటించారు. ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ పని పట్ల నిబద్ధత ఉన్న అధికారుల ఇక్కడ ఉండాలని టైంపాస్ చేసే అధికారులు ఇక్కడ ఉండొద్దని హెచ్చరించారు... ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన గురుదర బాధ్యతలు మిషన్ భగీరథ అధికారులు ఉన్నారన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు.. మిషన్ భగీరథ నీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని.. మిషన్ భగీరథ నీటి సరఫరా పై ఇప్పటినుండి ప్రతి నెల సమీక్ష నిర్వహిస్తామన్నారు... ఈ సమీక్ష సమావేశంలో అన్ని మండలాల ముఖ్య నాయకులతో పాటు ఈఈ భువనగిరి కరుణాకరన్, ఈఈ లక్ష్మీనారాయణ, ఈ ఈ శాంతి కుమారి, డిఈ లు దీన్ దయాల్, సంపత్ లు, ఏఈలు పాల్గొన్నారు...

## తెల్లాపూర్‌లో శ్రీ నల్ల పోచమ్మ తల్లి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న కాట సుధా



**తెల్లాపూర్ వెలుతురు ఆగస్టు 04:**
తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు ప్రత్యేక అతిథిగా హాజరై, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామానికి శాంతి, సమృద్ధి చేకూరాలని ప్రార్థిస్తూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయి” అని అన్నారు.
50శాతం రిజర్వేషన్ల పరిమిత ఎత్తివేయకుండా అడ్డంకి

## బిజెపి తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్



**యాదాద్రి భువనగిరి,ఆగస్ట్4( వెలుతురు):**
రిజర్వేషన్లపై యాభై శాతం క్యాప్ ను ఎత్తేసేందుకు కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతోందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడిన ఆయన.. బీజేపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపించామని.. కానీ కేంద్రం ప్రభుత్వం అడ్డుపడుతోందని అన్నారు. బీసీల పట్ల బీజేపీ పార్టీ కి ప్రేమ లేదన్నారు మహేష్ కుమార్ గౌడ్. మొదటి నుంచి బీసీ రిజర్వేషన్ల పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాహాటంగానే వ్యతిరేకిస్తూన్నారని అన్నారు. ఎస్ సి, ఎస్ టి, బీసీ మైనార్టీల పట్ల ఎందుకు మీకు వివక్ష..? అని కిషన్ రెడ్డి ని సూటిగా ప్రశ్నిస్తున్నట్లు- చెప్పారు. ముస్లింలను సాకుగా చూపించి బీసీ బిల్లును అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్ లో బీజేపీ ప్రభుత్వం ఉందని.. ఇక్కడ మెలిక పెడుతున్నవళ్లు అక్కడ ఎలా అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని ఆరవతేదీన జంతర్ మంతర్ వద్ద ముఖ్యమంత్రితో సహా అందరూ ధర్నా చేస్తున్నట్లు- తెలిపారు. ఢిల్లీలో చేపట్టనున్న ధర్నా గురించి మాట్లాడిన పీసీసీ చీఫ్.. బీసీ రిజర్వేషన్ల బిల్లు సాధన-కై- పన్నెండు వందల మంది నాయకులు -ట్రైన్ ద్వారా ఢిల్లీ వెళుతున్నట్లు- తెలిపారు. వాకిటి శ్రీవారి , పొన్నం ప్రభాకర్, ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తో కలిసి చర్లపల్లి నుంచి నాయకుల తో ఆలేరు వరకు -ట్రైన్ లోజర్నీ చేసినట్లు- చెప్పారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు యావత్ దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా మారిందన్నారు.

## కాళేశ్వరం అప్పులపై వడ్డీ తగ్గించే అంశం

**- ప్రాజెక్టు పూర్తి చేస్తే పరిశీలిస్తామన్న కేంద్రం**

**- లోక్‌సభలో ఎంపి చామల ప్రశ్నకు సమాధానం**

**న్యూఢిల్లీ,ఆగస్ట్4( వెలుతురు):**
కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే అప్పులపై వడ్డీ తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రుణాల చెల్లింపు, రీ షెడ్యూల్ మార్పు చేస్తే ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతా స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు డౌన్ గ్రేడ్ అవుతుందని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది. తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు లోక్‌సభలో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయి. ప్రాజెక్టు స్పెషల్ పర్పస్ వెహికల్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ రుణాలు ఇచ్చాయి. పీఎఫ్‌సీ, ఆర్‌ఈసీ లాంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు.. వివిధ మార్గాల్లో నిధులను సేకరిస్తాయి. వాటికయ్యే ఖర్చుల ఆధారంగా వడ్డీ రేట్లను నిర్ణయిస్తారు. ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్‌ఈసీ పొడిగించింది. ప్రాజెక్టు పూర్తయిన తర్వాతే రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపును పరిశీలిస్తాం అని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది.కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల రిస్ట్రక్చర్‌కు తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయని కేంద్రమంత్రి పంకజ్ చౌదరి గుర్తుచేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్‌ఈసీ పొడిగించిందని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపు పరిశీలిస్తామని చెప్పుకొచ్చారు.

## బ్యారేజీల నిర్మాణంలో కెసిఆర్‌దే తుది నిర్ణయం

**- కాళేశ్వరం నివేదికపై అధికారుల కమిటీ అధ్యయనం**

**హైదరాబాద్,ఆగస్ట్4( వెలుతురు):**
కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అధికారుల కమిటీ అధ్యయనం చేసింది. దీని సారాంశాన్ని సిద్ధం చేసింది. అందులోని వివరాల ప్రకారం.. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నిర్మాణ నిర్ణయం అప్పటి సీఎం కేసీఆర్‌దేనని నిర్ధారించారు. నిపుణుల కమిటీ- నివేదికను అప్పటి సీఎం కేసీఆర్, నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు పక్కకు పెట్టారు. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేదన్నది సహేతుక కారణం కాదు. బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం జరగలేదు. వ్యాప్కోస్ నివేదిక, డీపీఆర్ కంటే ముందే బ్యారేజీలకు సిద్ధం అయ్యారు. టెండర్లు, ఓ అండ్ ఎం డిజైన్, నాణ్యతలో లోపాలున్నాయి. బ్యారేజీల నిర్మాణానికి పూర్తి బాధ్యత అప్పటి సీఎం కేసీఆర్‌దే. జవాబుదారీతనం, పాలనాపరమైన విధానాలు పాటించలేదు. పాలనా విధానాలు అనుసరించకుండా హరీశ్‌రావు ఆదేశాలు ఇచ్చారు. ఆర్థిక జవాబుదారీ తనాన్ని అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ పాటించలేదు. కాళేశ్వరం బోర్డులో అధికారులు ఉన్నా వారికి సంబంధం లేదని ఈటల చెప్పారు. ప్రణాళిక, నిర్మాణం, ఓ అండ్ ఎం, నీటినిల్వ, ఆర్థిక అంశాలకు అప్పటి సీఎందే బాధ్యని అన్నారు. కాళేశ్వరంలో ఆర్థిక అవకతవకలు, నిబంధనల ఉల్లంఘన జరిగింది. ప్రాజెక్టు అధికారులు, నిర్మాణ సంస్థతో కుమ్మక్కయ్యారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగమైంది. బ్యారేజీలు దెబ్బతినడానికి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణం. నిర్మాణ స్థలం మార్పు, అంచనాల సవరింపులో అవకతవకలు న్నాయి. డిజైన్ల లోపాలు, నాణ్యత తనిఖీలు లేకపోవడంతో నష్టం జరిగింది. ప్రజాధనం దుర్వినియోగానికి బోర్డు సభ్యులు కూడా బాధ్యులు. కాళేశ్వరం బోర్డులోని అధికారులపై క్రిమినల్ బీచ్ ఆఫ్ ట్రస్ట్ కింద చర్యలు తీసుకోవాలి. మేడిగడ్డ నిర్మాణంపై ఎల్ అండ్ టీ సంస్థకు ఎలాంటి సర్టిఫికెట్లు- ఇవ్వొద్దు. బ్యారేజీ ఏడో బ్లాక్‌ను ఆ సంస్థ పునరుద్ధరించాలి. ఇతర ఆనకట్టల్లో లోపాల సవరణ కూడా చేయాల్సిందే. ఈ వ్యయాన్ని ఎల్ అండ్ టీనే భరించాలని ఈ మేరకు నివేదిక సారాంశాన్ని అధికారుల కమిటీ- వెల్లడించింది.

## కార్మికుల హక్కులను పెట్టుబడి దారులకు కట్టబెడుతున్న కేంద్ర ప్రభుత్వం

**- పనిగంటలు పెంచిన కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న రాష్ట్ర ప్రభుత్వం**

**- డిసెంబర్ 7-9 తేదీల్లో మెదక్ పట్టణంలో సీఐటీయూ రాష్ట్ర 5వ మహాసభలు**

**- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య.**

**మెదక్ తూప్రాన్ వెలుతురు న్యూస్ ఆగస్టు 04:**
మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని శివ శివాని ఫంక్షన్ హాల్ లో సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను పురస్కరించుకొని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభల ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో “లేబర్ కోడ్స్- కార్మికుల పై ప్రభావం” అనే అంశం పై సెమినార్ ను సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి అధ్యక్షుతన జరిగింది.ఈ సమావేశం లో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు ప్రముఖులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కొడ్స్ తీసుకువచ్చిందని అన్నారు.2014లో దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత నయా ఉదారవదా ఆర్థిక విధానాలను వేగంగా అమలు చేస్తుందని అన్నారు పెట్టుబడి దారులు, కాంట్రాక్టర్స్ లాభాల కోసం కార్మికులను బానిసలుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు. దేశన్ని పరిపాలిస్తున్న పాలకులు కార్మికుల హక్కులపై దాడి చేస్తూనే ఉన్నారని అన్నారు ఫిక్స్ టార్మ్ ఎంప్లాయిమెంట్ ను చట్ట బద్ధం చేసి ఉద్యోగుల భద్రతకు ముప్పు తెచ్చిందని అన్నారు.కార్మికులు ఐక్యం కాకుండా,సంఘం ఏర్పాటు చేసుకోకుండా,దోపిడీకి వ్యతిరేకంగా పోరాడకుండా యాజమాన్యల దయదక్షిణ్ణయాలపై కార్మికులు ఆధారపడాలని కేంద్ర ప్రభుత్వం కోరుకుంటుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కొడ్స్ వలన 74 శాతం మందికి ఉద్యోగ



భద్రత రద్దు అవుతుందని అన్నారు.కార్మికులు పోరాడి సాధించుకున్న సమ్మె హక్కు లేకుండ చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు.సామాజిక భద్రత కోడ్ అమల్లోకి రావడం వలన కార్మికులు,ఉద్యోగులు అనేక హక్కులను,ప్రయోజనాలను కోల్పోతారనిఅన్నారు. యాజమాన్యాలు, ప్రయివేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయోజనాల కోసం ఈ ఎస్ ఐ సంస్థను నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేస్తున్నారని అన్నారు.బిల్డింగ్ మరియు ఇతర నిర్మాణ రంగ వర్కర్స్ సాంఘిక భద్రత,సెస్లను కార్మికుల నుండి వసూలు చేయాలని చెబుతున్న ప్రభుత్వం అట్టి నిధులను ఎవ్వరికోసం ఖర్చు చేస్తారో ఎందుకు చెప్పడం లేదని అన్నారు.కనీస వేతనాల కోసం మోడీ నియమించిన నిపుణుల కమిటీ ఫ్లోర్ లెవల్ కనీస వేతనం రోజుకు 178 రూపాయలు ఉండాలని,నెలకు 4628 రూపాయల కనీస వేతనంతో ఎలా బ్రతుకుతారని ప్రశ్నించారు.వేతనాల కోడ్ ప్రకారం స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉంటే లేబర్ కొడ్స్ లో లింగ వివక్షత కారణంగా సమాన వేతనాలివ్వకపోవడం,ఒక్కదానినే నేరంగా పరిగనించాలని వేతన లా కొడ్స్ పేర్కొన్నారని అన్నారు.దీని వలన ఒకే సంస్థలో ఒకే పని చేసే వారికీ రకరకాల వేతనాలు ఉంటాయని పేర్కొన్నారు.కార్మికులు వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం,వర్కింగ్ కండిషన్స్ కొడ్స్ వలన అనేక ప్రయోజనాలను కోల్పోతారని అన్నారు.పని గంటలనుండి 8 గంటల నుండి 12 గంటలకు పెంచి కార్మికుల శ్రమను పెట్టుబడి దారులకు కట్టబెట్టేందుకు మోడీ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఇప్పటికే దేశంలో మహిళలకు రక్షణ,భద్రత లేదని,లేబర్ కొడ్స్ వలన నైట్ షిఫ్టలో రాత్రి 9 నుండి ఉదయం 7 వరకు పని చేసేందుకు యాజమాన్యలకు అవకాశం కల్పించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.బ్రిటిష్ సామ్రాజ్య వాదుల దాడులు,దౌర్జన్యలు,దోపిడీకి వ్యతిరేకంగా పోరాడన చరిత్ర కార్మికులకు ఉందని తెలిపార.రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతు రాష్ట్ర ప్రభుత్వం జూలై 5నాడు జీవో విడుదల చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.మెదక్ జిల్లాలో మొదటి సారిగా సీఐటీయూ రాష్ట్ర 5వ మహాసభలు నిర్వహిస్తున్నామని అన్నారు.మహాసభల నిర్వహణలో జిల్లాలోని కార్మిక వర్గం భాగస్వామ్యం కావాలని అన్నారు.మహాసభలకు 33 జిల్లాల నుండి ప్రతినిధులు హాజరు అవుతున్నారని అన్నారు.మహాసభల సందర్భంగా కార్మికులు,ఉద్యోగుల



సమస్యలపై జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా సెమినార్స్ నిర్వహిస్తుమని అన్నారు.మహాసభల నిర్వహణ కోసం జిల్లా ప్రజలు,కార్మికులు,ఉద్యోగులు సహాయ సహకారాలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం వైస్ చైర్మన్ అడివయ్య,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి,జిల్లా సహాయ కార్యదర్శి గౌరయ్య,కావేరి యూనియన్ కార్యదర్శి బాలయ్య,ఇండస్ మెడికర్ యూనియన్ కార్యదర్శి బాలేష్,తిరుపతి,అంగన్వాడీ యూనియన్ నాయకులు ఇందిరా,ఆశా యూనియన్ నాయకులు రేణుక, గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు శ్రీకాంత్, పోచయ్య, RP యూనియన్ నాయకులు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యు.ఎస్.పి.సి రెండవ దశ పోరాటాన్ని విజయవంతం చేద్దాం

**- ఆగస్టు 5 న మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ధర్నాకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరు కావాలి**

**- ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి**

**- యు.ఎస్.పి.సి నాయకులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాజేంద్రప్రసాద్**

**తూప్రాన్, ఆగస్ట్ 04 వెలుతురు ప్రతినిధి :**
యు.ఎస్.పి.సి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మూడు దశల పోరాటంలో భాగంగా 23, 24 తేదీల్లో జిల్లాలోని అన్ని మండలాల్లో తహసిల్దార్ ల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కి సమస్యల తో కూడిన మెమొరాండం ను సమర్పించి మొదటి దశ పోరాట తీవ్రత వలన ముఖ్యమంత్రి గారు స్పందించి పదోన్నతుల ఫైల్ పై సంతకం చేశారు. అదే విధంగా గత సంవత్సర కాలంగా పెండింగ్ లో ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన మూడు నెలల జీ.పి.ఎఫ్ పెండింగ్ బిల్లులను ఈరోజు విడుదల చేయడం జరిగింది. ఈ క్రమంలోనే రెండవ దశ పోరాటానికి సిద్ధమౌదాం. ఆగస్టు 5 న మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహిద్దాం. యు.ఎస్.పి.సి భాగస్వామ్య సంఘాల నాయకులు కార్యకర్తలు



అధిక సంఖ్యలో ఉపాధ్యాయులను తరలించే ప్రయత్నం చెయ్యాలని యు.ఎస్.పి.సి నాయకులు రాష్ట్ర కౌన్సిలర్ రాజేంద్రప్రసాద్, పద్మ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటస్వామి రమేష్ చారి మరియు ఉమ్మడి జిల్లా పూర్వ అధ్యక్షులు సీనియర్ నాయకులు ముత్యాలు గౌడ్ సంయుక్తంగా పిలుపు నిచ్చారు. వారు ఈ రోజు తూప్రాన్ మండల కేంద్రంలో మాట్లాడుతూ ఈ ప్రజా ప్రభుత్వం అని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్నప్పటికీ విద్యా రంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల వివిధ రకాల పెండింగ్ బిల్లులు దాచిపెట్టుకున్న జిపిఎఫ్, టీజీఎల్ఐ సొమ్ము మరియు పెండింగ్ లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలని, ప్రతి సంవత్సరం ఉపాధ్యాయుల బదిలీ & ప్రమోషన్ షెడ్యూల్ క్యాలెండర్ ను విడుదల చేయాలని, పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని, ప్రతి జిల్లాకు నూతన విద్యాధికారి పోస్టులు మంజూరు చేయాలని, కొత్తగా ఏర్పడిన అన్ని మండలాలలో ఎమ్మార్సీ భవనాలను నిర్మించాలని, ఏకీకృత సర్వీస్ నిబంధనలను రూపొందించి డిప్యూటీ డి ఈ వో, ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ అయినటువంటి ఉద్యోగుల ఉపాధ్యాయుల బిల్లులన్నిటిని వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం శాంక్షన్ చేసినటువంటి 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలో గల ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాలను పునః వ్యవస్థీకరించాలని, ఖాళీగా మొత్తం అధ్యాపక పోస్టులను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఆగస్టు ఐదు నాడు మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహించే ధర్నాలో ఉపాధ్యాయులు ఐక్యతను చాటుతూ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కరించబడతాయి. ఈ కార్యక్రమంలో యూఎస్ పీ సీ నాయకులు జిల్లా కౌన్సిలర్లు కిష్టయ్య పరమేశ్వర చారి మండల శాఖ కార్యదర్శులు శ్రీనివాస్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం

**- ఇందిరాభవన్‌గా నామకరణం**

**- ఫోన్ చేసి అభినందించిన సిఎం**

**- జాగృతి కవిత ఎవరో తెలియదు**

**- కవిత బిసి రిజర్వేషన్ల ధర్నా ఓ జోక్**

**- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్య**



**నల్లగొండ,ఆగస్ట్4( వెలుతురు):**
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎవరో తనకు తెలియదు అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కవిత బీసీ ధర్నా జోక్ అని ఎద్దేవా చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంతో కొట్లాడుతాం అని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటం చేస్తా అని కవిత తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. మినిస్టర్ క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. 'క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశాం. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాకపోవడంతో మొదటి ఏడాది నేను బాధపడ్డాను. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుంటే ఆనందంగా ఉంది. కాంగ్రెస్ పార్టీలో అందరూ సమానమే. నల్లగొండ జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్ట్ లను ఏడాదిలో పూర్తి చేస్తాం' అని మంత్రి చెప్పారు. కేబినెట్‌లో జరగబోయే చర్చపై నేను ముందుగా మాట్లాడను. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ నిందితులు జైలుకు వెళ్తారు. నా ఫోన్ ట్యాప్ కాలేదు. ఏపి తలపెట్టిన బనకచర్ల కట్టనివ్వం. కాళేశ్వరం నివేదికపై కేబినెట్‌లో సమగ్రంగా చర్చిస్తాం. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని అందరికీ తెలుసు, ఇప్పటికే కొందరిపై చర్యలు తీసుకున్నాం. కవిత ఎవరో నాకు తెలియదు. కవిత బీసీ ధర్నా జోక్. బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంతో కొట్లాడుతాం. ఆర్డినెన్సును సాధిస్తాం. నారా లోకేష్‌కు రాజకీయ అవగాహన లేదు.



భనకచర్లపై అవసరమైతే కేంద్రంపై కొట్లాడుతాం. బనకచర్ల నిర్మాణాన్ని అడ్డుకుంటాం' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేడు నల్లగొండ జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. మినిస్టర్ క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశారు.

ఆపై యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డికి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదుపాయాలను, భూమి పూజకు సంబంధించిన వివరాలను సీఎంకు మంత్రి వివరించారు. స్కూల్ నిర్మాణ పనులకు భూమి పూజ, క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కందూరు జైవీర్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డికి ఫోన్ చేయగా.. స్పీకర్ ఆన్ చేసి మాట్లాడారు.



మీరు మరలా సీఎం కావాలని ప్రత్యేక పూజలు చేశా అని సీఎంకు మంత్రి తెలిపారు. అందుకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. ఆపై మిగతా ఎమ్మెల్యేలతో సీఎం మాట్లాడారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. నల్గొండలో 22 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రే-టె-డ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను నిర్మిస్తున్నారు. తెలంగాణ విద్యా రంగంలో యంగ్ ఇండియా ఇంటిగ్రే-టె-డ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా విప్లవాత్మక మార్పు ప్రారంభం కానుంది. పేద ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని, తెలంగాణ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ-పడాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు- మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డిజిటల్ లైబ్రరీలు, స్మార్ట్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్‌లు ఇక్కడ ఉంటాయని చెప్పారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే చారిత్రాత్మక కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని మంత్రి పేర్కొన్నారు.

వెలుతురు

cinema

# ఎన్టీఆర్ డ్యాన్స్ అదుర్స్

## వార్-2 ప్రచారంలో హృత్రిక్ రోషన్




ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో రానున్న చిత్రం 'వార్ 2' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా వీరిద్దరూ వరుస పోస్టలతో ఆడియన్స్‌లో జోష్ పెంచారు. ఈ సినిమాలో ఎన్టీఆర్, హృతిక్ పోటాపోటీగా తలపడనున్న విషయం తెలిసిందే. ఇప్పుడు సోషల్ మీడియాలో హ్యాష్‌ట్యాగ్ విషయంలోనూ ఈ ఇద్దరూ పోటీపడ్డారు. మాటల యుద్ధం ప్రారంభించారు. ప్రచారంలో భాగంగా హృతిక్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఎన్టీఆర్ డ్యాన్స్‌పై ప్రశంసలు కురిపించారు. 'నేను ఇప్పటివరకూ వర్క్ చేసిన సహనటుల్లో రిహార్సల్స్ అవసరం లేని ఒకేఒక్క హీరో ఎన్టీఆర్. ఎంత కష్టమైన మూమెంట్ అయినా ఆయన ప్రత్యేకంగా రిహార్సల్స్ చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ప్రతి స్టెప్ ఆయనకి సులభమే. ఈ సినిమా షూటింగ్ సమయంలో తన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను' అని తెలిపారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా 'వార్ 2' రూపొందింది. కియారా అద్వాణీ కథానాయికగా కనిపించనున్నారు. మొదట ఈ సినిమా గురించి పోస్ట్ పెట్టిన హృతిక్. 'వార్ మొదలైంది. ఒక హ్యాష్‌ట్యాగ్ ఈ యుద్ధం గురించి మీకు చెబుతుంది. ఈ ట్యాగ్‌తోనే నేను ప్రత్యేకమైన సమాచారాన్ని పంచుకుంటాను' అని తెలిపారు. దీనిపై స్పందించిన ఎన్టీఆర్.. 'అప్‌డేట్స్, ప్రత్యేక విశేషాలు పంచుకుంటారా..!అనేది ఉపయోగించాలని మనం ముందే మాట్లాడుకున్నాం కదా. ఎందుకంటే అసలు యుద్ధం ప్రారంభమయ్యేది ఈవిధంగానే కాబట్టి ఈ హ్యాష్ ట్యాగ్‌నే వాడాలి' అంటూ రాసుకొచ్చారు. నేను చెప్పేది బాగుందని మీరు అన్నారు అంటే నేను గెలిచేసినట్లే.. హృతిక్ సర్' అంటూ ఎన్టీఆర్ ఓ ఎమోజీని పోస్ట్ చేశారు. వీరి పోస్టలు చూసినవారంతా సినిమా –టైటిల్‌కు తగినట్లుగానే వార్ చేసుకుంటున్నారని కామెంట్స్ చేస్తున్నారు. ఇద్దరు వారియర్స్ చేసుకున్న యుద్ధం మరో 10 రోజుల్లో మీ ముందుకురానుందని ఎన్టీఆర్ తెలిపారు.

# శ్రీవారి సన్నిధిలో కొడుక్కి పేరు


సినీనటుడు కిరణ్ అబ్బవరం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో కిరణ్ అబ్బవరం తన సతీమణి రహస్య గోరక్‌తో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వారికి వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తన కుమారుడు హనుమ జయంతి రోజు జన్మించాడని, అందుకే హను అబ్బవరం అనే పేరు పెట్టినట్లు చెప్పారు.



# కూలీలో సైమన్ పాత్రలో ఒదిగిపోయిన నాగ్

## - ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో రజనీ ప్రశంసలు








'కూలీ' కథ చెప్పగానే అందులో సైమన్ పాత్ర తాను చేయాలన్నంత ఆసక్తి కలిగిందని దాన్ని నాగార్జున లాంటి నటుడు పోషించి అదరగొట్టారని అగ్ర కథానాయకుడు రజనీకాంత్ అన్నారు. ఆయన కీలక పాత్రలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'కూలీ' ఆగస్టు 14న విడుదల కానుంది. ఈసందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన 'ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో రజనీకాంత్ స్పెషల్ వీడియోతో తెలుగు వారిని పలకరించారు. తెలుగు సినీ ప్రేక్షకులకు నా నమస్కారం. నేను ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు. ఈ సంవత్సరంలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో నేను నటించిన 'కూలీ' ఆగస్టు 14న రావడం సంతోషంగా ఉంది. తెలుగులో రాజమౌళి ఎలాగో తమిళంలో లోకేశ్ కనగరాజ్ అలా. ఆయన చేసిన సినిమాలన్నీ హిట్. ఇంకొక గొప్ప విషయం ఏంటంటే, ఇందులో పలువురు స్టార్స్ నటించారు. చాలాఏళ్ల తర్వాత సత్యరాజ్‌తో చేస్తున్నా. ఇక శ్రుతిహాసన్, ఉపేంద్ర, సౌబిన్‌లతో పాటు- ఆమిర్‌ఖాన్ స్పెషల్ అపియరెన్స్ ఉంది. ముఖ్యంగా నాగార్జున ఇందులో విలన్‌గా చేస్తున్నారు. అసలు 'కూలీ' సబ్జెక్ట్ విన్న వింటనే సైమన్ పాత్ర నేనే చేయాలన్న ఆసక్తి కలిగింది. ఆ పాత్ర ఎవరు చేస్తారా? అని ఎదురుచూశా. ఎందుకంటే చాలా స్టైలిష్‌గా ఉంటుంది. ఆర్నెళ్ల పాటు వెతికాం. ఈ పాత్ర గురించి ఒక నటుడితో ఆరుసార్లు సిటింగ్ అయింది. అయినా ఓకే అవలేదు' అని లోకేశ్ నాతో అన్నారు. 'ఎవరు ఆయన' అని నేను అడిగా. నాగార్జున పేరు చెప్పగానే ఆశ్చర్యపోయా. ఆ తర్వాత ఆయన ఒప్పుకొన్నారని తెలిసి సంతోషంగా అనిపించింది. ఎందుకంటే, డబ్బు కోసం సినిమాలు చేసే వ్యక్తి కాదు. ఆయనకు ఆ అవసరం లేదు. మేమిద్దరం 33 ఏళ్ల కిందట ఒక సినిమా చేశాం. అప్పుడు ఎలా ఉన్నారో, ఇప్పుడూ అలాగే ఉన్నారు. నాకు జుట్టు కూడా ఊడిపోయింది. నాగార్జునతో పని చేస్తుండగా 'మీ ఆరోగ్య రహస్యం ఏంటి' అని అడిగాను. 'ఏమీ లేదు సర్.. వ్యాయామం, ఈత, కొద్దిగా డైట్. సాయంత్రం 6 గంటలకు డిన్నర్ అయిపోతుంది. మా తండ్రి నుంచి వచ్చిన జీన్స్ కూడా ఒక కారణం. దాంతో పాటు, నా తండ్రి నాకో సలహా ఇచ్చారు. 'బయట విషయాలు తలలోకి ఎక్కించుకోవద్దని చెప్పారు' అని నాగార్జున నాతో చెప్పారు. 17 రోజుల షెడ్యూల్ కోసం ఇద్దరం థాయ్‌లాండ్ వెళ్లాం. అది నా జీవితంలో మర్చిపోను. సైమన్ పాత్రలో ఆయన నటన చూస్తుంటే, నాకే ఆశ్చర్యమేసింది. బాషా- ఆంటోనీ ఎలాగో.. కూలీ-సైమన్ అలా ఉంటుంది. ఇక ఇందులో అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందరినీ ఆకట్టు-కుంటుందని రజనీకాంత్ అన్నారు.

# టాలివుడ్ కార్మిక సంఘాల సమ్మె


## ఉస్తాద్ భగత్‌సంగ్ షూటింగ్‌కు అంతరాయం

టాలీవుడ్ కార్మిక సంఘాలు సమ్మె సైరన్ మోగించాయి. రోజు వారి వేతనాలు 30శాతం వరకు పెంచమనడంతో అందుకు ఫిలిం ఛాంబర్ ఒప్పుకోకపోవడంతో సోమవారం నుండి ఫిలిం ఫెడరేషన్ సంఘాలు షూటింగ్స్ చేయకుండా బంద్‌కు పిలుపునిచ్చాయి. దాంతో టాలీవుడ్ లో మీడియం చిన్న సినిమాల షూటింగ్స్ ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కానీ బడా నిర్మాణా సంస్థలు మాత్రమే షూటింగ్స్ ను ఆపేది లేదని ఎవరిని లెక్క చేయకుండా షూటింగ్స్ చేస్తున్నాయి. టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థలో ఒక–టైన మైత్రీ మూవీస్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ డైరెక్షన్ లో ఉస్తాద్ భగత్ సింగ్ చేస్తోంది. సీనియర్ నటీనటుల కాంబినేషన్ లో సీన్స్ ఉండడంతో షూటింగ్ ఆపితే ఎక్కువ నష్టం వస్తుందని భావించి షూటింగ్ చేస్తోంది. వేతనాలు పెంపు కొరకు తెలుగు సినిమా కార్మికులు నేటి నుంచి బంద్ కు పిలుపునివ్వడంతో చేసేదేమి లేక ముంబయి నుండి కార్మికులను తెప్పించి మరి షూటింగ్ నిర్వహిస్తోంది మైత్రి సంస్థ. అన్నపూర్ణ స్టూడియో లో ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ జరుగుతోంది. ముంబై నుండి కార్మికులు వచ్చారని తెలుసుకున్న యూనియన్ ప్రతినిధులు పవన్ కళ్యాణ్ షూటింగ్ ను అడ్డుకోవడానికి వెళ్లాయి. దానితో అక్కడ ఇరువురి మధ్య వాదనలు చెలరేగాయి. కార్మికులు ఒక వైపు బంద్ చేస్తుంటే ముంబయి నుండి వర్కర్స్ ను ఎలా తీసుకువస్తారు, మన కార్మికులు కష్టం హీరో పవన్ కళ్యాణ్ గారికి తెలియదా అని పవన్ కళ్యాణ్, మైత్రి సంస్థ పై మండి పడుతున్నాయి సినీ కార్మిక సంఘాలు.




# వంద కోట్ల మార్క్‌ని అవలీలగా దాటేసిన యానిమేటెడ్ మూవీ.. మహావతార్ నరసింహాకి కలెక్షన్ల వర్షం

ఒక సినిమా విజయం సాధించాలంటే భారీ బడ్జెట్, స్టార్ హీరోలు, రొంటిక్ సీన్లు, ఐటెం పాటలు అవసరం లేదని 'మహావతార్ నరసింహ' యానిమేషన్ చిత్రంతో రుజువైంది. స్టార్ కాస్టింగ్ లేని ఈ సినిమా ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంటుంది.. రొటీన్ కమర్షియల్ ఫార్ములాలకు దూరంగా, కథకే ప్రధానంగా నిలిచిన ఈ చిత్రం భారత బాక్సాఫీస్‌ను షేక్ చేస్తోంది. హొంబలే ఫిల్మ్స్ (కేజీఎఫ్, కాంతార, సలార్ ఫేమ్) మరియు క్లీమ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా రూపొందించిన ఈ చిత్రం, జూలై 25న దేశవ్యాప్తంగా పరిమిత థియేటర్లలో విడుదలైంది. ఇప్పటికీ ప్రేక్షకుల నుంచి భారీ ఆదరణ లభిస్తోంది. దేవతల – రాక్షసుల మధ్య మహా సంగ్రామాన్ని ఆధారంగా తీసుకొని, ప్రహ్లాదుని చరిత్ర, హిరణ్యకశిపుడితో విష్ణువు రూపమైన నరసింహుడు పోరాటం వంటి పౌరాణిక అంశాల ఆధారంగా ఈ చిత్రాన్ని దర్శకుడు అశ్విన్ కుమార్ తెరకెక్కించారు. ?15 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం తొలి రోజు ?1.75 కోట్లు మాత్రమే వసూలు చేసింది. కానీ మౌత్ టాక్ బలంగా ఉండటంతో కలెక్షన్లు భారీగా పెరిగాయి. 10 రోజులకు గాను ?105 కోట్లు వసూలు చేసి భారత చరిత్రలో అత్యధికంగా వసూలు చేసిన యానిమేటెడ్ సినిమాగా నిలిచింది. 'మహావతార్ నరసింహ' విజయం ద్వారా మరోపక్క పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమాకు గట్టి ఎదురుదెబ్బ తగిలిందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. హిందూ సంస్థలు, స్వామీజీలు కూడా ఈ చిత్రాన్ని స్వయంగా ప్రమోట్ చేయడమే కాక, ప్రత్యేక ప్రదర్శనలకు హాజరవుతున్నారు. హైదరాబాద్‌లో 200 మంది స్వామీజీలు కలిసి ఓ థియేటర్‌లో ఈ సినిమా ప్రత్యేకంగా వీక్షించడం, ఈ చిత్రం ప్రాచుర్యం ఏ స్థాయిలో ఉందో తెలియజేస్తుంది. ఈ విజయం 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్'పై భారీ అంచనాలను నెలకొల్పుతోంది. రాబోయే రోజుల్లో మరిన్ని పౌరాణిక కథల ఆధారంగా యానిమేషన్ సినిమాలు వెలుగు చూడబోతున్నాయి. రానున్న రోజులలో మరిన్ని భారతీయ యానిమేషన్ సినిమాలకు దారి తీసే మార్గదర్శక చిత్రంగా మహావతార్ నరసింహ నిలవబోతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.




# జటాధర ఫస్ట్ లుక్ అదుర్స్

సుధీర్ బాబు హీరోగా ప్రతిష్టాత్మకంగా రూపొందుతోన్న చిత్రం 'జటాధర'. వెంకట్ కళ్యాణ్ దర్శకత్వంలో తేరకెక్కుతున్న ఈ సినిమా లో సుధీర్ బాబుతోపాటు బాలీవుడ్ హీరోయిన్ సోనాక్షి సిన్హా, శిల్పా శిరోద్కర్, రవి ప్రకాష్, ఇంద్ర కృష్ణ, నవీన్ నేని, శుభలేఖ సుధాకర్, రాజీవ్ కనకాల, ఝాన్సీ నటిస్తున్నారు. జటాధర చిత్రాన్ని ప్రేరణ అరోరా, శివన్ నారంగ్, అరుణ అగర్వాల్ నిర్మిస్తుండగా.. ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్ ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేయగా. ఈ సినిమా నుంచి సాలిడ్ అప్డేట్ ఇచ్చేందుకు చిత్ర యూనిట్ రెడీ అయ్యింది. 'జటాధర' మూవీకి సంబంధించిన టీ–జర్ ను ఆగస్టు 8న విడుదల చేయబోతున్నట్లు– అధికారంకంగా ప్రకటించారు . అలాగే ఓ పవర్ ఫుల్ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. ప్రజంట్ ఈ న్యూస్ వైరల్ అవుతుండడంతో సుధీర్ బాబు అభిమానులు ఫుల్ ఖుష్ అవుతున్నారు.

# తిరుమల భద్రతకు టిటిడి పెద్దపీట

**- ఆధార్ వివరాలు తీసుకోమంటే విమర్శలా**

**- భూమన వ్యాఖ్యలపై మండిపడ్డ భాను ప్రకాశ్**



**తిరుమల, ఆగస్ట్4 ( వెలుతురు):**
టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలపై టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి స్పందించారు. తిరుమలలో ఏదో జరిగిపోతుందని భూమన కరుణాకర్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సోమవారం తిరుమలలో భానుప్రకాష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తిరుమలలో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాల హెచ్చరికలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. మూడంచెల భద్రతలో భాగంగా శ్రీవారి ఆలయం, భక్తులకు టీటీడీ భద్రత కల్పిస్తోందని భానుప్రకాష్ రెడ్డి ఉద్ఘాటించారు. భక్తుల భద్రత కోసమే మఠాలకు నోటీసులు ఇచ్చామని భానుప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. స్వామి వారికి నిత్య కైంకర్యాలు చేస్తున్న మఠాలు, పీఠాధిపతులంటే టీటీడీకి చాలా గౌరవం ఉందని ఉద్ఘాటించారు. మఠాల్లోనూ భక్తుల ఆధార్ వివరాలు తీసుకొని వసతులు కల్పించాలని నోటీసులు ఇచ్చామని గుర్తుచేశారు. తిరుమలలో భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయాలని సూచించామని పేర్కొన్నారు. వివరాలు తీసుకోవాలంటే.. హిందూధర్మం, మఠాలపై దాడి అని భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడతారా.. అని ప్రశ్నించారు. తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చింది వైసీపీయేనని భానుప్రకాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే ఏఐ టెక్నాలజీని వినియోగించి భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించడం సాధ్యం కాదంటూ మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం చేసిన వ్యాఖ్యలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఖండించారు. టెక్నాలజీపై అవగాహన లేకుండా ఎల్వీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించే అంశంపై అధ్యయనం చేసేందుకు గూగుల్, టీసీఎస్ సంస్థలు ముందుకు వచ్చాయని చెప్పుకొచ్చారు. ఈ సంస్థలు టీటీడీకి ఉచితంగా సేవలు అందిస్తున్నాయని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. దాతల సహాయంతో చేస్తున్న పనిని కూడా వృథా అనడాన్ని ఎల్వీ సుబ్రహ్మణ్యం విజ్ఞతికే వదిలేస్తున్నానని హితవు పలికారు. శ్రీవారి దర్శనం కోసం భక్తులు రోజుల తరబడి క్యూ లైనల్లో పడిగాపులు ఉండటం మంచిదా..? అని ప్రశ్నించారు. ప్రపంచం మొత్తం ఏఐ టెక్నాలజీని వినియోగస్తోందని గుర్తు చేశారు. భక్తుల ఇబ్బందులు తొలగించడానికే ఏఐ టెక్నాలజీని వినియోగించాలని టీటీడీ బోర్డు తీర్మానం చేసిందని..ఇందులో ఎలాంటి తప్పు లేదని నాయుడు పేర్కొన్నారు.

# రఘురామపై కానిస్టేబుల్ కేసు

**- ఇక దీనిని కొనసాగించలేనని సుప్రీంకు వివరణ**

**- అఫిడవిట్ సమర్పించాలని ఆదేశిస్తూ విచారణ వాయిదా**



**న్యూఢిల్లీ, ఆగస్ట్4 ( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎంపీ రఘురామ కృష్ణరాజుపై పెట్టిన కేసును ఇక కొనసాగించలేనని సుప్రీంకోర్టుకు ఫిర్యాదుదారు కానిస్టేబుల్ ఫరూక్‌భాష తెలిపారు. 2022 జూన్‌లో రఘురామ, ఆయన కొడుకు భరత్‌పై ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ ఫరూక్‌భాష కేసు పెట్టారు. రఘురామ ఇంటి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పట్టుకున్నారు. స్థానిక గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి రఘురామ, ఆయన భద్రతా సిబ్బంది ఫిర్యాదు చేశారు. డ్యూటీలో ఉన్న తనపై దాడికి పాల్పడ్డారని రఘురామ, ఆయన కొడుకు భరత్, సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై అదే పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ ఫరూక్‌భాష ఫిర్యాదు చేశారు. కానిస్టేబుల్ ఫరూక్‌భాష ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న గచ్చిబౌలి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. గచ్చిబౌలి పోలీసులు తమ ఫిర్యాదును పట్టించుకోకుండా... తమపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని హైకోర్టులో సవాలు చేశారు రఘురామ. హైకోర్టు తిరస్కరించడంతో సుప్రీంకోర్టును రఘురామ ఆశ్రయించారు. రఘురామ పిటిషన్‌పై జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్ ధర్మాసనం విచారణ జరిపింది. ఎంపీగా వై క్యాటగిరిలో సీఆర్‌పీఎఫ్ భద్రత ఉన్న సమయంలో అనేక ఘటనలు జరిగాయని రఘురామ తరపు సీనియర్ న్యాయవాది ఆదినారాయణరావు ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పట్టుకుని పోలీసు స్టేషన్‌లో అప్పజెప్పి... ఫిర్యాదు చేస్తే పోలీసులు తమపైనే ఎదురు కేసు పెట్టారని రఘురామ న్యాయవాది వివరించారు. వరుస ఘటనలకు సంబంధించిన వివరాలు కోర్టుకు అందించాలని రఘురామ న్యాయవాదిని ఆదేశించింది సుప్రీంకోర్టు ధర్మాసనం. అదే సమయంలో ఫిర్యాదు దారు కానిస్టేబుల్ ఫరూక్‌భాష తరపు న్యాయవాది జోక్యం చేసుకున్నారు. ఇకపై ఈ కేసును కొనసాగించేందుకు సిద్దంగా ఆయన లేరని తనకు సమాచారం పంపినట్లు- ఫరూక్‌భాష న్యాయవాది తెలిపారు. అందుకు అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. విచారణను రెండు వారాలు సుప్రీంకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.

# రూ.7.08లక్షల కోట్ల జిఎస్టీ పన్ను ఎగవేత

**- కేంద్రమంత్రి పంకజ్ చౌదరి వెల్లడి**

**న్యూఢిల్లీ,ఆగస్ట్4( వెలుతురు):**
2024-25 ఆర్థిక సంవత్సరం వరకు ఐదు సంవత్సరాల్లో దాదాపు రూ.7.08లక్షల కోట్ల పన్ను ఎగవేతను కేంద్ర జీఎస్టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారు. ఇందులో దాదాపు రూ.1.79లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసాలు ఉన్నాయని కేంద్రం తెలిపింది. ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో వివరాలను వెల్లడించారు. డేటా ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే రూ.2.23 లక్షలకోట్లకుపైగా జీఎస్టీ ఎగవేతను సీజీఎస్‌టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారని, 2025 ఆర్థిక సంవత్సరంలో 30,056 జీఎస్టీ ఎగవేత కేసులను గుర్తించినట్లు- ప్రభుత్వం లోక్‌సభకు తెలిపింది. ఇందులో సగానికిపైగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు సంబంధించినవే ఉన్నాయని పేర్కొంది.

# మల్లు రవి వర్సెస్ జూపల్లి...

## లొల్లి...మామూలుగా లేదుగా

**మహబూబ్ నగర్, ఆగస్ట్4 ( వెలుతురు):**
కాంగ్రెస్ లో ఉన్నంత స్వాతంత్ర్యం మరే పార్టీలో ఉండదు.. వాళ్లు తిట్టుకోవచ్చు.. కొట్టుకోవచ్చు. అధిష్టానంపై బండ బూతులు తిట్టొచ్చు. మళ్లీ సోదాహరణంగా నవ్వుతూ మాట్లాడుకోవచ్చు. అదో సముద్రం అంతే.. తిట్టుకుంటారు.. కొట్టుకుంటారు. కలిసి ఉంటారు. తాజాగా మంత్రి జూపల్లి కృష్ణారావుపై కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి పబ్లిక్ గా ఆగ్రహం వ్యక్తం చేయడం వైరల్ అవుతోంది.తెలంగాణ రాజకీయాల్లో మరోసారి కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత విభేదాలు వెలుగులోకి వచ్చాయి. కొల్లాపూర్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి చేసిన వ్యాఖ్యలు, ఆ పార్టీ మంత్రి జూపల్లి కృష్ణారావుపై ఆయన చేసిన విమర్శలు పెద్ద దుమారాన్ని రేపుతున్నాయి.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బహిరంగ సభలో మల్లు రవి ప్రసంగిస్తున్న సమయంలో "స్పీచ్ తొందరగా ముగించండి" అనే సందేశం ఒక నాయకుడు తెచ్చి ఇవ్వడంతో మల్లు రవి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఆయన,నేను ఇక్కడకి జూపల్లి కృష్ణారావు పెట్టే చికెన్ కూర, చేపల ఫ్రై తినడానికి రాలేదు. నేను ఢిల్లీలో జరిగే కార్యక్రమానికి వెళ్లకుండా ప్రజల కోసం, మంచి చేయాలనే ఉద్దేశంతో ఇక్కడికి వచ్చాను. మీరు నన్ను ఆపమంటారా?" అంటూ గట్టిగా చెప్పారు. "సొల్లు చెప్పడానికి రాలేదు.. ప్రజల కోసం మాట్లాడడానికి వచ్చాను" అని ఆయన వ్యాఖ్యానించారు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలోకి దిగిన జూపల్లి కృష్ణారావు మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. అయితే, పార్టీకి నిబద్ధులైన సీనియర్ నేతలు, పార్టీలో



కొత్తగా వచ్చిన వారికి అవకాశం కూడా లభించకపోతుండటంతో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ సంఘటనను చూసి చాలామంది రాజకీయ విశ్లేషకులు "ఇది కాంగ్రెస్ ప్రత్యేకతే" అని అంటున్నారు.ఈ ఘట్టం వల్ల పార్టీ లోపలున్న అసంతృప్తి బహిరంగం అయిందనే చెప్పాలి. మల్లు రవి స్థాయి నాయకుడు ఇలా బహిరంగంగా ఆగ్రహం వ్యక్తం చేయడం గమనించదగిన విషయం. తదుపరి ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీలో అనేక విభేదాలు బయటపడే అవకాశముంది.మల్లు రవి వ్యాఖ్యలు పార్టీ శ్రేణుల్లో కలకలం రేపుతున్నా, ఇది కాంగ్రెస్ శైలీ రాజకీయాల్లో అటు చూసే ప్రసంగం. తిట్టుకుంటూ, నొచ్చుకుంటూ, అయినా కలిసే ముందుకు సాగే పార్టీగా కాంగ్రెస్ నిరూపించుకుంటుందా? లేక ఇలాంటి సంఘటనలే చీలికలకు దారితీస్తాయా? అన్నది వేచిచూడాల్సిందే.నువ్వు పెట్టే చికెన్ కూర, చేపల ఫ్రై తినడానికి, సొల్లు చెప్పడానికి రాలేదు.. ప్రజలకు మంచి చేస్తామని చెప్పడానికి వస్తే తొందరగా ముగించమంటారా మంత్రి జూపల్లి కృష్ణారావుపై కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి ఆగ్రహం..

# కవిత దీక్ష ఆరంభం

**హైదరాబాద్ ఆగస్ట్4 ( వెలుతురు):**
బీసీలకు రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందాలంటూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కల్వకుంట్ల కవిత నేటి నుంచి నిరాహార దీక్ష ప్రారంభించనున్నారు. ఈ మేరకు పోలీసుల నుంచి అనుమతికి దరఖాస్తు చేసుకున్నారు. ఈరోజు నుంచి 5,6 తేదీల్లో నిరాహార దీక్ష చేస్తానని కవిత ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం తాను ఈ దీక్షను చేపడుతున్నానని కల్వకుంట్ల కవిత తెలిపారు. కవిత నిరాహార దీక్ష ఇందిరాపార్కు వద్ద ఉన్న ధర్నా చౌక్ వద్ద ఈ నిరాహార దీక్షను చేయడానికి కవిత అంతా సిద్ధం చేసుకున్నారు. . కల్వకుంట్ల కవితతో పాటు తెలంగాణ జాగృతికి చెందిన కొందరు నేతలు కూడా ఈ దీక్షకు దిగే అవకాశముంది. వారు మాత్రం రిలే నిరాహార దీక్షలు చేస్తారని, కవిత మాత్రం 72 గంటల పాటు దీక్ష చేస్తారని అంటున్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు కూడా అంబేద్కర్ విగ్రహ సాధన కోసం తాను దీక్ష చేశానని కల్వకుంట్ల కవిత చెబుతున్నారు. అయితే ఈ నిరాహారదీక్ష తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలోనే జరుగుతుండటంతో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు మాత్రం ఈ దీక్షకు దూరంగా ఉండనున్నారు.

కల్వకుంట్ల కవిత దీక్షకు భారీగా తెలంగాణ జాగృతి కార్యకర్తలు హాజరయ్యే అవకాశముంది. అందుకే ఇందిరాపార్కు వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. పోలీసులు అనుమతి ఇవ్వకపోతే తెలంగాణ జాగృతి కార్యాలయంలోనే 72 గంటల పాటు కవిత దీక్షకు దిగే అవకాశముందని కూడా ఆమె సన్నిహితులు చెబుతున్నారు. బీఆర్ఎస్ కంటే వేగంగా తాను అడుగులు వేస్తూ ప్రతి విషయంలో ముందుండేందుకు కల్వకుంట్ల కవిత ప్రయత్నిస్తున్నారు. కల్వకుంట్ల కవిత దీక్షకు పెద్దగా ప్రభుత్వం నుంచి అభ్యంతరాలు ఉండకపోవచ్చు. ఎందుకంటే బీఆర్ఎస్ లో ఎంత కలహాలు పీక్స్ కు చేరుకుంటే అది తమకు మంచిదని కాంగ్రెస్ ప్రభుత్వం సహజంగానే భావిస్తుంది కనుక.

# మరోమారు ఎర్రవల్లిలో చండీయాగం

**- పూజాకార్యక్రమాలు చేపట్టినట్లు సమాచారం**



**గజ్వేల్, ఆగస్ట్4 ( వెలుతురు):**
ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో చండీ యాగం రేపటి నుంచి ప్రారంభం కానుందని ప్రచారం సాగుతోంది. ఈ యాగాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. యాగం కోసం సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారని చెబుతున్నారు. ఈ పూజా కార్యక్రమంలో కేసీఆర్‌తో పాటు- కేటీఆర్, హరీష్ రావు, జగదీశ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ చండీ యాగం మూడు రోజుల పాటు కొనసాగనుంది. మంగళవారం నుంచి అధికారికంగా యాగం ప్రారంభమవుతుందని అంటున్నారు. ఒకవైపు యాగం ఏర్పాట్లు- జరుగుతుండగానే, ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ ముఖ్య నాయకులతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కేటీఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపైనే ప్రధానంగా చర్చలు జరిగినట్లు సమాచారం. యాగంతో పాటు రాజకీయపరమైన కీలక చర్చలు కూడా ఫామ్‌హౌస్‌లో కొనసాగాయిన, ప్రధానంగా కాళేశ్వరంపై అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారని తెలుస్తోంది.

# స్కూటీని ఢీకొన్న లారీ

**- ముగ్గురు విద్యార్థుల దుర్మరణం**

**పార్వతీపురం,ఆగస్ట్4 ( వెలుతురు):**
ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించి, ఓవర్ స్పీడ్, నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాలు వందలాది కుటుంబాల్లో విషాదాన్ని నింపుతున్నాయి. తాజాగా పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ముగ్గురు విద్యార్థులు ప్రయాణిస్తున్న స్కూటీని లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ముగ్గురు గిరిజన విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతులు కొరిసిల గ్రామానికి చెందిన కార్తీక్, ఉదయ్, జగన్ గా గుర్తించారు. మృతుల్లో ఒకే కుంటుంబానికి చెందిన ఇద్దరు అన్న దమ్ములు ఉన్నారు. ఉదయ్ కిరణ్ ఇంటర్ సెకండియర్ చదువుతుండగా, కార్తీక్ పాలిటెక్నిక్, జగన్ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# స్పాంజ్ పార్కుల ఆవశ్యకత..



**వరంగల్, ఆగస్ట్4 ( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వరద నీరు వృథాగా పోకుండా అధికారులు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అధికారులు వరదల నియంత్రణకు స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లోని ముంపు సమస్య అధికంగా ఉండటంతో.. రహదారులు, లోతట్టు ప్రాంతాల్లోని వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రతిపాదనలు పంపినట్లు సీడీఎంఏ టీకే. శ్రీదేవి ఆదేశించారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో.. వరద నీరు వృథాగా పోకుండా అధికారులు కీలక చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అధికారులు వరదల నియంత్రణకు 'స్పాంజ్ పార్కులను' ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ముంపు సమస్య ఎక్కువగా ఉన్నందున, రహదారులు, లోతట్టు ప్రాంతాల్లోని వర్షపు నీటిని భూమిలోకి ఇంకించడానికి ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు సీడీఎంఏ టీకే. శ్రీదేవి ఆదేశాలు జారీ చేశారు.స్పాంజ్ పార్కులు అనే ఆలోచన చెన్నై నగరం నుంచి ప్రేరణ పొందింది. సుమారు 11 ఏళ్ల క్రితం చెన్నై నగరాన్ని వరదలు తీవ్రంగా ముంచెత్తాయి. రహదారులు, కాలనీలు, విమానాశ్రయం పూర్తిగా నీట మునిగి ఐదు, ఆరు రోజుల పాటు జనజీవనం స్తంభించింది. ఈ అనుభవం నుంచి పాఠాలు నేర్చుకొని, వరద ముంపును తగ్గించడానికి చెన్నైలో 57 స్పాంజ్ పార్కులను ప్రతిపాదించగా, ప్రస్తుతం 21 పార్కులు నిర్మాణ దశలో ఉన్నాయి.స్పాంజ్ పార్కులు అనేక ప్రయోజనాలను అందిస్తాయి.. వాటిలో వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా వరదల తీవ్రతను గణనీయంగా తగ్గిస్తాయి. ఈ పార్కులలో నిల్వ ఉన్న నీరు భూమిలోకి ఇంకి, భూగర్భ జలాల మట్టాన్ని పెంచుతుంది, తద్వారా వేసవిలో ఎదురయ్యే నీటి ఎద్దడిని అధిగమించవచ్చు. ఈ పార్కులను పచ్చదనంతో నిండిన ప్రాంతాలుగా అభివృద్ధి చేయవచ్చు.. ఇది నగరంలో పచ్చదనాన్ని పెంచడానికి దోహదపడుతుంది. అంతే కాకుండా.. ఈ పార్కుల నిర్మాణం తక్కువ ఖర్చుతో కూడుకున్నది.. కానీ ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుంది.గ్రేటర్ వరంగల్ పరిధిలో 45 లోతట్టు ప్రాంతాలు.. అలాగే వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో 25 ప్రధాన రహదారులకు తరచుగా వరద ముంపు సమస్య ఉంది. ఇలాంటి ప్రాంతాల్లోనే స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ సంచాలకురాలు ఆదేశించారు. వరంగల్, హనుమకొండలోని కొన్ని కీలక ప్రాంతాలు, ఇక్కడ స్పాంజ్ పార్కులను ఏర్పాటు చేయాలని ఇంజినీర్లు సూచిస్తున్నారు. కాజీపేట ఎన్ఐటీ, హనుమకొండ వడ్డేపల్లి సెంటర్, అదాలత్ సెంటర్, నక్కలగుట్ట, కేయూసీ కూడలి, హనుమకొండ చౌరస్తా, అలంకార్, వరంగల్‌లో ములుగురోడ్, ఎంజీఎం సెంటర్, కాశీబుగ్గ, వరంగల్ అండర్‌బ్రిడ్జి, హంటర్‌రోడ్, పాపయ్యపేట వంటి ప్రాంతాల్లో వీటిని నిర్మించనున్నట్లు తెలుస్తోంది.నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఇప్పటికే స్పాంజ్ పార్కు తరహాలో భారీ ఇంకుడు గుంత నిర్మాణం జరుగుతోంది. ఇది 9/5 అడుగుల పొడవు, 6/4 అడుగుల వెడల్పుతో 228 క్యూబిక్ మీటర్ల లోతు ఉంటుంది. ఇలాగే హసన్‌పర్తి, చింతగట్టు, టేకులగూడెం, తరాలపల్లి విలీన గ్రామాల్లో కూడా ఇలాంటి ప్రాజెక్టులు మొదలయ్యాయి. ఈ నమూనాను అనుసరించి, వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో స్పాంజ్ పార్కుల ఏర్పాటుకు తగిన స్థలాలను గుర్తించాలని కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. ఈ చర్యలతో వర్షాకాలంలో ప్రజలకు వరద కష్టాలు తీరుతాయని అధికారులు ఆశిస్తున్నారు.

# ఇందిరమ్మ జాబితాలో అనర్హులు..

**అదిలాబాద్, ఆగస్ట్4 ( వెలుతురు):**
తెలంగాణ ప్రభుత్వం పేదవారి సొంతింటి కలను సాకారం చేయడానికి ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అందరికీ తెలిసిందే..! తొలి విడతలో ప్రతి నియోజకవర్గం నుంచి 3,500 మందికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించారు. ప్రస్తుతం ఈ ఇళ్లన్నీ నిర్మాణ దశలో ఉన్నాయి. వచ్చే ఆగస్టు 15 నాటికి పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి, ఒకేసారి భారీ స్థాయిలో గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధతలో ఉన్నారు.అయితే తాజాగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ఒక కీలక అప్‌డేట్ వెలుగులోకి వచ్చింది. హౌసింగ్ వెరిఫికేషన్ అధికారులు చేపట్టిన తనిఖీల్లో 1,950 మంది అనర్హులు ఈ పథకం ద్వారా ఇళ్లు పొందినట్లు గుర్తించారు. దీంతో అధికారుల నిర్ణయంపై చర్యలు తీసుకుంటూ, వారి ఇళ్లను రద్దు చేశారు. మరోవైపు శాఖపరమైన చర్యలకు సిద్ధమవుతున్నారు అధికారులు.ప్రభుత్వం అర్హులకే ఇళ్లు అందించాలనే ఉద్దేశంతో పక్కగా చర్యలు తీసుకుంటున్నా.. కొన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యంతో అనర్హులకూ ఈ పథకం కింద ఇళ్లు మంజూరయ్యాయి. వారు అప్‌లోడ్ చేసిన ఫొటోల ఆధారంగా, ముందుగానే బేస్‌మెంట్ వరకు నిర్మాణం చేసిన వారికి కూడా అప్రూవల్స్ లభించాయి. ఈ విషయంపై హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ సీరియస్‌గా తీసుకున్నారు. బేస్‌మెంట్ పూర్తయిన తరువాత తొలి విడతలో రూ. లక్ష చెల్లించే సమయంలో ఈ అనర్హులను గుర్తించినట్లు ఎండీ గౌతమ్ తెలిపారు. వెంటనే వీరికి మంజూరు చేసిన ఇళ్లను రద్దు చేసి, వారి స్థానంలో కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని ఆయన చెప్పారు. అంతేకాక, దీనికి బాధ్యులైన పంచాయతీ సెక్రటరీలను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు.మొదటి విడతలో సొంత భూమి ఉండి, ఇల్లు లేని వారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నామని గౌతమ్ స్పష్టం చేశారు. కానీ తనిఖీల్లో బయటపడిన 1,950 మంది గతంలోనే ఇంటి నిర్మాణం ప్రారంభించి బేస్‌మెంట్ వరకూ నిర్మించారని పేర్కొన్నారు. అధికారుల తనిఖీల ప్రకారం, పథకం కింద దశల వారీగా అనేక స్థాయిల్లో పరిశీలన, అనంతరం కలెక్టర్ ఆమోదం ద్వారా లబ్ధిదారులకు బిల్లులు చెల్లించడం జరుగుతుందని హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ తెలిపారు. అయినప్పటికీ కొన్ని చోట్ల గల అలసత్వం వల్ల అనర్హులకు కూడా ఇళ్లు మంజూరయ్యాయని వివరించారు. ఈ అంశంపై అధికారులు తగిన చర్యలు తీసుకుంటూ, పథకం నిజమైన అర్హుల చేతికి చేరేలా చర్యలు ముమ్మరం చేశారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com